
ఆంధ్రసచిత్ర
దేవకన్యల పాట
25 న.పై


కనులకింపగు సొగసు
HAZELINE SNOW
"'HAZELINE' SNOW"
"'హేజ్‌లైన్' స్నో"

ఆంధ్రసచిత్ర వారపత్రిక

★

Founder
K. Nageswara Rao

స్థాపితము
1908

★

సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

★

సంపుటము 55
సంచిక 9

11-11-59
బుధవారం

వికారి కార్తీక శుద్ధ ఏకాదశి

★

విడిప్రతి వెల 25 న. పై.
సంవత్సర చందా 13-0-0

★

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీధి
మదరాసు-1.

విషయానుక్రమణిక

ముఖచిత్రం:
ఎం. ఎ. వి. వారి
'అలుమగలు' చిత్రంలో
జానకి

ఉత్తరాలు

'ఆడపిల్లల చదువుతో అష్టంతిరుగుతున్న కథ...' శ్రీమతి కమలాశేఖర్ గారు రచనలో సాధ్యమైనంత వరకూ సత్యానికి రంగు వేయడానికి ప్రయత్నించారు. అప్రస్తుత ప్రశంస అధికంగా కావించి అసలు విషయంలోనికి వచ్చి మగ పిల్లలకు మనసిరాని అనవా రంతో బుద్ధిమంతులైనట్లు చిత్రించారు.

శ్రీనివాసరాఘవాయుడు,
(సికిందరాబాద్)

"ఆడపిల్లల చదువుతో" అనువ్యాసము కొంతవరకు బాగానే వున్నది. కాని ఆమె చివరికి చెప్పిన విషయ మేమంటే ఆడపిల్లలు కాలేజీలో చేరుటవలన మగవారి చదువులు పాడైపోతున్నా యని. కాని మొగపిల్లలు పాడైపోవటము ఆ వేరి వారి బుద్ధులమీద ప్రవర్తనమీద ఆధారపడి వుంటుంది.

'లలితామోహన్'

ఆడపిల్లల చదువులపై వ్యాసం ఏమాత్రం బాగుగా లేదు. ఆ వ్యాసమునకు ఆడపిల్లల చదువులు అనే పేరు పెట్టి ముఖ్యముగా మొగ విద్యార్థులను పశువులుగా భావించి ఇష్టంవచ్చినట్లు వ్రాశారు.

ఎస్. ఎస్. (నెల్లూరు).

రచయిత్రి కొన్నింటిని గమనించడం లేదు. కొన్ని కాలేజీల్లో, స్కూళ్ళలో విద్యార్థులకన్నా ఉపాధ్యాయుల ఉపద్రవం ఎక్కువగా ఉంటుంది. కొన్ని శృంగారఘట్టాల్లో ముందుకు వెళ్ళేబదులు అదేపనిగా వ్యాఖ్యానాలు చేస్తారు. ఇదినిజంగా జరిగినవిషయం. ఒకప్రసిద్ధమైనకావ్యంలోని ఒకఘట్టాన్ని ఒకాయన ఒక గంటసేపు విస్తారంగా వివరించారు. అదివిని ఇక విద్యార్థుల గోలసంగతి వివరించనక్కరలేదు. కొన్నిచోట్ల విద్యార్థులు ఊరుకొన్నా, ఉపాధ్యాయులు వారిని రెచ్చగొడుతుంటారు.

ఎస్. అనూరాధ.

మగపిల్లల విద్యాభ్యాస ప్రమాణాలు కుంటుపడడానికి కారణము సహవిద్యాభ్యాసం అనడము సమంజసమే, సత్యమేకూడాను.

అడపా కృష్ణకుమారి,
(సికిందరాబాద్).

'చిత్ర' గారు తమవ్యాసములో పూలతోటనుగూర్చి విపులముగను, చక్కగను వ్రాశారు. వారికి నా అభివందనలు.

ఎస్. సత్యవతి,
వర్ధన్నపేట, వరంగల్ జిల్లా.

(53 వ పేజీ చూడండి)

చీకటి కథలు, వెలుగు చీకట్లు

మనవాళ్ళు కవిత్వానికీ, పైత్యానికీ ఏదో దగ్గరసంబంధం ఉందంటారు. పైత్యానికి మందంటూ ఉందిటకాని, కవిత్వానికి అదీ లేదంటారు. ఇంగ్లీషువాళ్లు మనకంటె ఒక ఆకు ఎక్కువ చదివారు: వాళ్లు కవుల్నీ, పిచ్చివాళ్ళనీ ఒక బ్రేకెట్‌లో పడేసి, పైన గొళ్ళెం పెడతారు.

"ఏమి తిని చెపితివి కపితము?" అని తెనాలి రామకృష్ణుడు ప్రశ్న వేసినప్పటినుంచీ, ఇటువంటి అభిప్రాయాలు వచ్చాయేమో మనవాళ్ళకి కవిత్వాన్ని గురించి. ఈ అభిప్రాయాలు ఎలా వచ్చినా, కథకుల్ని గురించి అటువంటివి ఉదయించనందుకు భగవంతునికి మనం వందన సమర్పణ చేసుకోవచ్చు.

అంటె – కథకుల్ని గురించి ప్రజల్లో ఎప్పుడూ 'పైత్యపు' టభిప్రాయాలు ప్రబలలేదని కాదు. పక్కవాళ్ళింట్లో జరిగినవన్నీ రాసెయ్యకపోతే, కథకులకు కథ ఎక్కడనుంచి వస్తాయనే భావం ప్రజల్లో లేకపోలేదు. ఎదురింటివాడు పత్రికల్లో కథలురాస్తాడూ అని వినగానే–అతడు రాసినకథల్లో 'మనం' ఎక్కడన్నా ఉన్నామేమో చూసుకోడం పరిపాటే!

భద్రాయు డొకసారి ఒక కథ రాస్తూ– 'బందరులో మా ఇంట్లో వంటావిడ రాజమ్మగారి నసుక ఎప్పుడూ దాక్కోడానికి ఇద్దరికి చోటుంటుంది' అని రాస్తే, 'కబర్దార్! నన్ను గురించి కథ రాశావంటే, నిన్ను గురించి నేనో కథ రాస్తా జాగ్రత్త' అని కబురంపింది సికిందరాబాదునుంచి ఒక వంటావిడ. ఆ మహాయిల్లాలు లావుగానూ ఉండదు; ఆవిడ పేరు 'రాజమ్మ' కానూకాదు.

ప్రసిద్ధులైన తెలుగు కథకు లందరికీ ఇటువంటి ఉత్తరాలు ఎప్పుడో అప్పుడు వచ్చుండాలి. ఫలితం? కథకులు చాలమంది పాశ్చాత్యుల కథలు తెచ్చుకుని, తమవి చేసుకున్నారు. ఆ విషయం చెప్పేస్తే, మజా ఏముంది? తెలుగు పేర్లు పెట్టేసి, తెలుగు వాతావరణం సృష్టించడానికి యత్నించేసి, కథలు మావే పొమ్మన్నారు.

మన అదృష్టవశాత్తు ఆ దశ గడిచింది; దురదృష్టవశాత్తు ఇంకోదశ అవతరించింది.

ఈనాటి కథల్లో నాయికా నాయకులు వ్యక్తులు: వ్యక్తిత్వంలేని వ్యక్తులు. రచయితలకు వ్యక్తిత్వం ఉండాలిగదా వారు సృష్టించిన పాత్రల కది అబ్బడానికి? ఏడుపు ఈ పాత్రల కొకఆయుధం; కొంగు! ఆనుకొని నడవడానికి కథ ఉపయోగించుకునే సాధనం.

ఈ కథలన్నిటిలో 'సంఘం' అనే పాత్ర ఉంటుంది. దానికే మరో ముద్దు పేరు 'సమాజం.' ఆ పాత్ర పాదాలు ఇనుప పాదాలు. ఆ ఇనుప పాదాలక్రింద చితికిపోయిన నాయికా నాయకులు ఘొల్లున ఏడ్చి, మనవైపు చూసి జాలిపడమని గోల పెడతారు. వాళ్ళు గోల పెట్టడం మరచిపోతే, రచయిత హఠాత్తుగా ప్రవేశించి, సంఘాన్ని తిట్టి, తన పాత్రలవైపు వేలెట్టి చూపించి, మన కళ్ళల్లో నీళ్ళు నిలుస్తున్నాయా, లేదా, అని తొంగి చూస్తాడు.

సంఘంలో అన్యాయాలు జరగడంలేదని కాదు. ముక్కుకు సూటిగా నడిచేవారికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయనికాదు. పరిస్థితులకు లొంగనని ఛాతీ విరిచి నిలబడి, క్రిందపడినా, 'కందుకమువోలె...మగుడ మీదికి న్నెగయుదుండాయీ!' అని చెప్పగల సుజనులు మన గతయుగంలో లేరా? అని.



"మన ప్రణాళికలు" అనే గ్రంథం రచించి. కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ వారిచె 1958-59 సం॥పు ప్రజారంజక సాహిత్యానికి 500 రూ. బహుమతి పొందిన శ్రీ బులుసు వేంకట సుబ్బారావు. వీరి వ్యాసాలు భారతి, ఆంధ్రపత్రికలలో ప్రచురితమయ్యాయి.

పరాజితుల నేకాని, అపరాజితులను కనలేమా? అని.

ఇరవైయ్యో శతాబ్దంలోని నాల్గవ, దశాబ్దాలలో కుంభవృష్టిగా కథలు, కాలు రాని, కుండపోతగా పాఠక ప్రేక్షకులను ఏడ్పించడానికి యత్ని రచయితల మనస్తత్వచిత్రణం చేయ పరిశోధకులు కావాలి మనకి.

* * *


చీకటి వెలుగులు

ప్లస్సు ఎంత బరువుగా ఉ అంత తొందరగా వదిలేసి; పై ఎంత పెద్దదైతే అంత పెద్ద జ వెలిగించి దానిముందు; సాగి నమస్కరించి భోరున ఏడ్చే ణ్ణాటకకర్తల విషణ్ణాటక చూసి, చూసి, ఏడ్చి ఏడ్చిన యితలకి పాలగుమ్మి రాజుగారి "వెలుగునీ ఆర్కిటిక్ చీకటిని చీల్చిన సూర్యోదయంల పడుతుంది

వంశం బరువును భుజంమీదమోస్తూ, గారి కుర్చీలో ఠీవిగా కూచొని భావాలను నెమరేస్తూంటాడు జమీ సారంగపాణి. అసమర్థతకి అతను కున్న మారుపేరు ఔదార్యం. అతని గ రామున్న ఈలోగా కల్లోకొచ్చిన అతని ఆస్తిని నెమరేస్తూ ఉంటాడు. పాణి చుట్టూ పాత భావాలు బు కలాడుతూంటాయ్. ఆ బూజులో రాడక కొట్టుకుంటూంటారు అతని వి ధిమన్న; అతని డబ్బుతిని పై శాస్త్రి; అతని కూతురు దేవి.

సారంగపాణి వంశంలో పెళ్ళాం పోతే, మళ్ళీ పెళ్ళి చేసుకునే లేదుట. మంచిదే! కాని—ఈ పోకుండా అతన్ని అతని దొడ్లో ఉండే శేషమ్మ కాపాడుతుంది. శే మరి కొడుకుపుడతాడు. తనసంగతి పడకుండా ఉండడంకోసం, శేషమ్మ (అంటే తన) కొడుకునీ గుమ్మందాట కట్టడిచేస్తాడు సారంగపాణి. ఈ వా ణంలో ప్రవేశిస్తాడు వెంకటం. తోటమాలి కాని ఒక తోటమాలి.

వెంకటం వెంకటం కొడుకూ కా



"అపరాజిత" బహుమతి ప్రదానోత్సవంలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి సంజీవరెడ్డి.

రాజధాని కబుర్లు

...కులు ముందే గ్రహిస్తారు.

...రంగపాణిగారి 'ఔదార్యా'నికి వారి ...కి చిన్నం శాస్త్రి. అతడు ఎం. ఏ. క్లాసులో పేసయ్యాడు. అంటే — పె...నశే గదా మన పరిభాషలో? 'ప్లీకి' తెచ్చిన దృక్పథానికి అతడు ...ా భక్తుడు. గుమాస్తా రామన్న మాత్రమే ...దార్యంలో నమ్మకం లేనివాడు అ... సారంగపాణిగారి చెవులకు ఇష ...పొగడ్తలన్నీ ఇస్తూనే, ఆయన చూడ...ా దస్తకతు చేసి కాగితాలమీద ప్రామి...ట్లు రాయించుకుంటూంటాడు.

...ఘం ఎంతగొప్పదైనా, వ్యక్తి అంత ... గొప్ప. వ్యక్తికి విలువనివ్వలేని ..., ఆచారాలు, భావాలు విడనాడవలసి ... వెంకటం ఈ అభిప్రాయాలను శంఖు చెబుతూంటాడు చెవిటివాళ్ల చెవుల్లో. ... ఆస్తిపోతుంది; ఇల్లు వేలమౌతుంది; ...గపాణిలో అణగి మణగి ఉన్న స్వార్థం ...కువచ్చి దాగుడుమూతలాడుతుంది.

...లోపాలు

...మధ్య చూసిన కొద్ది మంచినాటకాల్లో ...జుగారి 'వెలుగు నీడలు' ఒకటి. ...ంలో లోపాలు లేకపోలేదు. (1) ఇతి... ఎంత నిత్యనూతనమో మనకి, పాత్ర...గత కాలంవి. జమీందారీలు రద్దయి ...ఏళ్ళ కాలం గడిచింది. (2) వెంకటం ఎంత ప్రజారంజకంగా ఉందో, మన ...రణం దృష్ట్యా అంత విదేశీయమైనది. ...భావాలు వాదోపవాదాలతో నిండి, ...స్తుం. నాటకం బాగా పొడుగ...ది. (4) కథ రంగస్థలంపైకంటే, వినుక ఎక్కువ నడుస్తుంది. (5) అంతం అసంతృప్తికరంగా ఉంది. వెంకటం చివర్న ప్రవేశించిన తర్వాత, సంభాషణలు లేకుండానే తెరదింపేస్తే, నాటకంలో భావాలను జ్ఞాపకం చేసుకుంటూ ప్రేక్షకులు ఇళ్ళకు పోయేవారేమో? (6) పెద్దలు దాచిపెట్టారన్న విషం సీసా సంఘటనకూడా మన సంప్రదాయాలకు విరుద్ధం.

నవ్యసాహితీ సమితి నాటకోపశాఖ అక్టోబరు 18 వ తేదీన ఈ నాటకం చక్కగా ప్రదర్శించింది. దర్శకత్వం శ్రీ డి. రాజేశ్వరరావుది. తుదిభాగం మినహాయిస్తే, వెంకటంగా అద్భుతంగా నటించారు శ్రీ ఎస్. మురళీకృష్ణ. మొదటినుంచి తుదివరకు చక్కగా, సహజంగా నటించినవారు శ్రీ యం. అప్పారావు (భీమన్న). రామన్న హాస్యప్రధానపాత్ర కాదు. కాని అట్టి పాత్రగా చిత్రించి, ప్రేక్షకుల హృదయాలను తస్కరించినవారు శ్రీ ఎస్. శ్రీనివాసరావు. శాస్త్రి పాత్రధారి శ్రీ పి. సాంబశివరావును మినహాయిస్తే, తదితరులందరూ శ్రీయుతులు కె. వీరరాజు (సారంగపాణి), ఎస్. సుబ్బారావు (అబ్బిగాడు), కుమారి టి. రుక్మిణి తమ తమ పాత్రలకు కొంచెం కొద్ది గొప్పలలో న్యాయం చేకూర్చారు. 'శాస్త్రిపాత్రధారికూడా బాగా నటిస్తే ఎంత బాగుండేది? అనిపించింది ప్రదర్శన.

విశ్వనాథంగారి సంగీతం బావుంది. రంగాలంకరణ ఒకటి రెండు చిన్నలోపాలు మినహాయిస్తే బాగానే ఉంది. స్పాట్ లైట్ స్వైరవిహారం చేయలేదు. ప్రేక్షకులకు విభ్రాంతి కల్పించలేదు. కాని పెద్దలు చెప్పిన వాక్యాలు చెప్పేటప్పుడు ఆ 'దయ్యం కంఠం' అక్కర్లేదు'. దీపాలార్పిన ఆ సినిమాటిక్ ఎఫెక్ట్ అవసరం లేదు.

మొత్తంమీద చీకటిలోంచి వెలుగులోకి చూపుడు వేలు చూపెట్టే నాటకం 'వెలుగు నీడలు.'

"నేనే రచయితనైతే..."

"కమలాలక్ష్మణ్ నృత్యం మద్రాసులో చూస్తుంటే, నేనుకూడా నాట్యం నేర్చుకునుంటే ఎంత బాగుండేది అనిపించింది. ఇప్పుడు నేను కూడా కథలు రాయగలిగితే ఎంత బాగుండేది అనిపిస్తూంది" అన్నారు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి.

పదహారు పత్రికలలో 1958 (ఏప్రిల్) 59 (మార్చి) సంవత్సరంలో ప్రచురించబడిన సుమారు పదిహేనువందల కథలు సమీక్షించి మార్చి 1959 'భారతిలో' ప్రచురితమైన 'అపరాజిత' కథకి రు 116 బహుమానం ఇచ్చింది నవ్యసాహితీసమితి. అక్టోబరు 18 వ తేదీన ఆంధ్రయువతీమండలిలో జరిగిన బహుమతిప్రదానోత్సవ సభకి ముఖ్యమంత్రి అధ్యక్షత వహించారు. బహుమతి మొత్తాన్ని శ్రీమతి దువ్వూరి ప్రసన్నకుమారి స్వీకరించారు. ఈ సందర్భంలోనే పాలగుమ్మి వారి నాటకం ప్రదర్శించబడింది.

ప్రథమంలో సమితి అధ్యక్షులు శ్రీ బోయి భీమన్న అతిథుల్ని, సదస్యుల్ని ఆహ్వానిస్తూ, సమితి కార్యకలాపాలను సమీక్షించి, భవిష్యత్ కార్యక్రమాలను వివరించారు. ఉత్తమకథని నిర్ణయించేందుకు సమారు పదిహేనువందల కథలను చదివి, ఏభై కథలు న్యాయమూర్తులు శ్రీయుతులు త్రిపురనేని గోపీచంద్, కురుగంటి సీతారామయ్య, దేవులపల్లి రామానుజరావుగార్లకు అందజేసిన ప్రాథమిక పరిశీలన సంఘం అధ్యక్షులు శ్రీ తురగా కృష్ణమోహనరావు తరువాత ప్రసంగించారు. ఈ ఉపసంఘంలో శ్రీమతులు దుల్ల శారదాదేవి, తురగా జానకీరాణి, శ్రీయుతులు పోతుకూచి సాంబశివరావు, వేలూరి సహజానంద, అక్కిరాజు జనార్దనరావు, టి. వి. భద్రిరాజు, జి. సురమౌళి, సింగరాజు లింగమూర్తి, వేమరాజు నరసింహారావు, పి. ఎస్. ఆర్. ఆంజనేయశాస్త్రి సభ్యులు.

పదిహేను వందల కథల్లో ఒకేఒక కథను ఎన్నుకొని, అది ఉత్తమోత్తమమైనదని ప్రకటించడానికి సాహసం కావాలి. కథకుల దృక్పథాలెన్నో కథలన్ని రకాలు. పరిశీలనా దృక్పథాలు భిన్నం కావచ్చు. బహుమ

రాని కథలపై నిర్ణయం కాదు ఇది: బహుమతి పొందినకథ ఉత్తమమైనదని సూచన ఇది. ఈ విషయం నిర్వాహకులు గమనించి నట్లే కనపడ్డారు. బహుమానగ్రహీత శ్రీ వాకాటి పాండురంగారావు గమనించి ప్రసంగించారానాడు.

శీర్షాసనం వేసైనా పక్కవాడి పత్రిక చదువుతారు గాని తెలుగువాళ్ళు, పత్రికలు కొని చదివే అలవాటు పూర్తిగా ఇంకా మన వారికి అలవడనందుకు వారు తమ విచారం వెలిబుచ్చారు. తమిళ పత్రికలు వేలకొలది రూపాయలు రచయితలకు బహుమతులు ప్రకటిస్తాయని, అంతంత బహుమతులు ఇచ్చే స్తోమత తెలుగు పత్రికలకు ఇంకా రాలేదని వారు అన్నారు.

తర్వాత—'ఆకాశవాణి' హైదరాబాదు కేంద్రం ఉత్తమ కథకుడు శ్రీ పాండురంగారావుతో ఒక ఇంటర్వ్యూ వార్తావాహినిలో ప్రసారం చేసింది.

'అపరాజిత' కథ

ప్రఖ్యాత ఆంగ్లకవి రాసిన ఒక పద్యాన్ని తను రాసినట్లుగా పంపి, తప్పులు దిద్ది పంపమని ప్రాధేయపడుతూ ఒక సంపాదకుడికి ఒక చిలిపి కుర్రాడు ఒకసారి రాశాట్ట. సంపాదకుడు వెంటనే పద్యంనిండా తప్పుల కుప్పలు నిరూపించి, కష్టపడితే భావిలో బాగుపడే సూచనలున్నాయని దీవిస్తూ జవాబు రాశాట్ట.

అదే కుర్రాడు మరో పద్యాన్ని తాను రాసి, వర్డ్స్‌వర్త్ పద్యం అది అని, ఒక గొల్లవాడికి ఆ మహాకవి అది నేర్పాడని ఉత్తరం రాసి, మరో పత్రికకు పంపించాడట. పేరులో మంత్రానికి ముగ్ధుడై, ఆ పత్రికా సంపాదకుడది ప్రచురించాడు.

ఎంత సమర్థులైనా, సంపాదకులు కూడా మానవమాత్రులే నన్న సంగతి నిజంగా జరిగిన ఈ సంఘటనలు నిరూపిస్తాయ్. కథలను గురించి మన ప్రమాణాలు ఎంత అనిశ్చితంగా ఉన్నాయంటే ఉత్తమోత్తమమని ప్రచురణానంతరం న్యాయనిర్ణేతలు నిర్ణయించిన కథలు, ప్రచురణార్హాలు కావని కొందరు సంపాదకులు నిర్ణయిస్తే మనం బాధపడవచ్చు కాని, ఆశ్చర్యపడకూడదు.

'అపరాజిత'కథ గత మార్చి నెలలో ప్రచురితం కాకముందు, 'భారతి' సంపాదకులు అది ప్రచురణయోగ్యం అని నిర్ణయించక పూర్వం, కథగా అది ప్రచురించతగదని ఎవరైనా తిరస్కరించారని వింటే నేను బాధపడతాను; ఆశ్చర్యపడను. అటువంటి విషయాలు నాకు తెలియవచ్చాయని కాదు. [illegible] ప్రక్రియలనుగురించి సునిశ్చితమైన కోడానికి నిర్విరామంగా కృషి జరగాలని చెప్పడానికే ఇది రాసింది.

ఈ కథను పాఠకులకు వివరించడం అవసరం.

రామనాథం పిల్లలకు పెళ్ళిచేయాలని తలపెట్టినా, దానికి అర్హత సంపాదించుకొనలేకపోయిన నిర్భాగ్యుడు. అతను చచ్చిపోయాడు. అప్పటికి పెద్దకూతురు లక్ష్మి చదువు మానేసి రెండేళ్ళైంది. రెండో కూతురు సరస్వతి చదువు మానిపించకూడదని నిశ్చయించుకు మరీ చచ్చిపోయాడతను. సరస్వతి ఉద్యోగంలో చేరి తల్లిని, అక్కగారిని, చెల్లెల్ని, తమ్ముణ్ణి పోషిస్తూంటుంది. అక్కని ప్రోద్బలంచేసి స్కూల్ ఫైనల్ పరీక్షకు కట్టిస్తుంది. ఆమె పరీక్షలోను, జీవితంలోను కూడా ఫెయిలై, ఆత్మహత్య చేసుకుంటుంది. పెళ్ళికి సుముఖంగా ఉన్న సరస్వతి, మిగిలిన వారిని నట్టేట్లో విడవడం ఇష్టంలేక తనను ప్రేమించిన, తాను ప్రేమించిన శ్రీనివాసరావుకు ఒక లేఖ వ్రాసి, తన జీవితంలో లెటూర్పుసుకుంది. "లేచి వెళ్ళి గాయత్రీ బొబ్బిలమీద చెరొక చేతిని వేసి, వాళ్ళమధ్య పడుకుంది."

కథంతా కొన్ని చిత్రాల ప్రవాహం. రచయిత కథ చెప్పడు: మాటలతో బొమ్మలుగీసి చూపిస్తాడు. పాత్రలను ప్రవేశపెట్టడంలో ఎంతో నేర్పును ప్రదర్శించాడు అతడు. రామనాథం ప్రవేశం గమనించండి: 'ఒక్కసారి మొహాన్ని రుమాలుతో తుడుచుకొని, జేబుల బరువు ఫలితంగా ఊడిపోతూన్న కోటుబొత్తాలను సరిచేసుకుని, తలెత్తి పేరి శాస్త్రులవంక చూశాడు.' ఇది ఉదాహరణ మాత్రమే. లక్ష్మిని, కమలమ్మని, సరస్వతిని, శ్రీనివాసరావుని—చాలా తమాషాగా ప్రవేశపెడతాడు.

అందరూ, కథకులందరూ ముఖ్యం చదవవలసిన కథ, నిశిత విమర్శనా దృష్టి 68–69 లోనే కాదు తెలుగులో వెలువ ఉత్తమ కథల్లో ఒకటి.

ఈ కథలో లోపాలు లేవని కా 'అపరాజిత' అన్న శీర్షిక కథకు తగి కాదు. సరస్వతి అపరాజిత కాదు: త జయాన్ని ఆ పరిస్థితుల్లో అంగీకరించ మాత్రమే. కొంతకాలం తర్వాత తన ప్రాయం మార్చుకోవచ్చునన్న సందేశ పాఠకులను విడవదు. అక్కడక్కడ భా విలక్షణంగా ఉంది. ముఖ్యంగా లక్ష్మిద్వ శ్రీనివాసరావుపై ప్రసరించే ముందు నలో ఉపయోగించిన భావ, కథలో వా మిగిలిన భావలోది గాదు. అక్కడ అవ అవసరమే. కాని ఆ భావ కాదు. ఇటు టివే చిన్న చిన్న లోపాలు అక్కడక్క


శ్రీ కృ. జ. స్థా. (భయపడుతు చెప్పే కథ

"బంగారు నవరసుల్లో వెండి పా అమ్మిన లాబ్‌దండ్ కథ చెప్పనా! టాయ్‌లెట్ పౌడరు అమ్ముతున్నానం నగలు కొజేసిన ప్రభాకరకృష్ణ జోషీ చెప్పనా?" అంది శ్రీ కృ. జ. స్థా. కటాల వెలుపలికివచ్చి. అని, "ఈ ర వేళ్ళలో ఏదో ఒకటె పట్టుకో. ఒక క్కటి ఒక్కొక్క కథ" అంది రహస్యం

"ఏదీ ఒద్దు" అంది కృ. జ. స్థా.

"ఏం?" అనడిగింది శ్రీ కృ. జ. స్థా

"చోటులేదు. మళ్ళీ వారం" అంది జ. స్థా. కుప్తంగా. కథలు, కబుర్లూ వాళ్ళకి చెప్పేవాళ్లు లోకువ.



"వెలుగు నీడలు" నాటకంలో ఒక దృశ్యం :

జావో చైనా - ఛోడో లడక్

న్యూఢిల్లీ లేఖ

శ్రీకృష్ణ

లడఖ్‌పై చైనా జరిపిన దండయాత్రతో భారత వైదేశిక నీతికి గడ్డు సమస్య అడ్డువచ్చింది. గుంభనగా ఉండి విదేశాంగ రాజ్యతంత్రం నడపవల ౦ ప్రధానమంత్రి అతి రాజీధోరణితో సుదీర్ఘ ప్రసంగాలు చేస్తున్నారు. ఈ ౩ రాజీధోరణితో భారత్ తన ఆత్మగౌరవాన్ని చైనాకు అమ్ముకోలేదు. ధాని విదేశాంగవిధానంపట్ల భారతీయ పత్రికలు ముక్తకంఠంగా తమ నిర ౦, అసంతృప్తి. భయాందోళనలు వ్యక్తపరుస్తున్నాయి.

ఖ్ పై చైనా జరిపిన దురంతానికి ఢిల్లీ
ట్టుడికిన ట్టుడికిపోయింది ఈ వార
గ. అక్టోబరు 21 న, కలకత్తాలోను
, మీరట్‌లోని జరిగిన పత్రికావిలేఖ
సమావేశంలో ప్రధానమంత్రి శ్రీ
లా కూడ ఉద్రేకంగా బాధతో
డారు.
టువంటి అత్యవసర పరిస్థితులలో, తీసు
చర్యలేమీ లేకపోగా ప్రధానమంత్రికి
ఆవేశాలెందుకని చాలామంది నన్ను
ంచారు. ఆయన ఉద్రేకంతో దీర్ఘోప
సాలుచేయడం, ఏ చర్యా తీసుకోవడం
టూ పర్యవసానం తేల్చడం వీటివల్ల
జనం ఏమిటి? ఏ దేశం ప్రధాన
తే ఇలా ఉద్రేక ప్రసం
చెయ్యరు. ఆఖరుకు
లో కూడా. శ్రీ నెహ్రూ
చ్చిన చిక్కల్లా ఈ ఉప
గాలే. సైపటాటోపాలే!
మాటలు ఎప్పటికి అయి
పునరుక్తి, అత్యుక్తి, వీటిని
రంతరం సాగుతూనే ఉంటాయి. 1947
నేటివరకు శ్రీ నెహ్రూ విదేశాంగ
గా కూడా ఉన్నారు. ఇంతవరకు
ంగ వ్యవహారాలలోని తంత్రం
కు అలవడకపోవడం విచారకరం!
లకు వారాలక్రితం ఆయన చైనా
చౌ-ఎన్-లైకి ఒక లేఖ పంపారు.
రకు దానికి జవాబు లేదు. మొన్న
కలకత్తాలో తాను వ్రాసిన లేఖలోని
లు అశాక్యంగా వెల్లడించబోయారు
ర వ్యాఖ్యానాలు ఏవో చెప్పారు.
తన లేఖను గురించి చైతం తాను
పడం తొందరపాటు. అక్కడే వైదే
వ్యవహారంలో అశాక్యం కనిపిస్తుంది.
లో మాట్లాడుతూ "టిబెట్ గొడ
ఇది మనదాకా వచ్చింది." అన్నారు.
ఇంతటి అనుభవంకల రాజనీతిజ్ఞులు
మాకు ఆశ్రయం యిచ్చేముందు
శరణార్థులకు రక్షణలిచ్చేముందు ఇది

ముందుగా ఊహించి ఉండలేకపోయారా? ప్రస్తుత చైనా ప్రభుత్వం భారత్‌పై పెత్తనం చెలాయించిన ఆంగ్ల ప్రభుత్వం వంటిదంటూ కూడా శ్రీ నెహ్రూ ఏమేమిటో అన్నారు. 'గ్లింప్సెస్ ఆఫ్ వరల్డ్ హిస్టరీ' అనే తన పుస్తకంలో ఆయన టిబెట్ స్వాతంత్ర్యానికి విజయగీతం పాడినవారు. అయితే ఈ నాటి బాధ్యతలు ఆయనకు సంక్రమించక ముందు వ్రాసిన పుస్తకం కాబట్టి వాటిని గురించి వ్యాఖ్యానం అనవసరం. ఇక ఆయన మీరట్ ఉపన్యాసం!— ఈ ఉపన్యాసం భారతీయ పత్రికలు చాలా తీవ్రంగా నిశితంగా విమర్శించాయి.

ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక ఇలా వ్యాఖ్యానించింది. 'చైనా దురాక్రమణ జరిపినప్పుడల్లా శ్రీ నెహ్రూ దొరలిస్తున్న ఉపన్యాసాలు మరీ వడగళ్ళవానలై పోతున్నాయి. ఈ మాటల జలపాతాలు ఆయనకు మరీ ఎక్కువైపోతున్నాయి. ఈ మాటల కోటలకు భారతీయులు భయాశ్చర్యాల పాలుగావడం, చైనీయులకు సరదా, ధైర్యం కలగడం తప్ప మరో ప్రయోజనం కన్పించడంలేదు. మౌనం అపాయకరమే గాక అవివేకం కూడా నంటారు శ్రీ నెహ్రూ— తత్ఫలితమే ఈ మహోపన్యాసాలు.

కమ్యూనిస్టు చైనా కోరిక లడక్‌ను గుటుక్కున మింగడంతో సరిపోదు. అలాగే నేపాల్, భూటాన్, సిక్కిం, తర్వాత భారత్‌ను సైతం కబళించడం చైనా ఆశయం.

మన దురదృష్టముల్లా మన వైదేశిక నీతి మంత్రాలమధ్య పడి నలిగిపోవడం. మన లక్ష్యాలు సరియైనవే. కాని సాధనా మార్గాలుమాత్రం తప్పు. మనం అవలంబించే పద్ధతులే సరియైనవి కావు."

లడక్‌పై చైనా దురాక్రమణ గూర్చి శ్రీ నెహ్రూ ప్రకటన నీరసంగానూ, అసంపూర్తిగానూ ఉన్నదని "టైమ్స్ ఆఫ్ ఇండియా" పేర్కొన్నది. కాగా చైనా ఏకరువుపెడుతున్న తరతరాల స్నేహచరిత్ర దృష్ట్యా లడక్‌లో పదిహేడుమంది భారత్ పోలీసులను బలిచేసిన కిరాతకచర్య మరుగున పడిపోజాలదనికూడా ఆ పత్రిక హెచ్చరించింది.

"భారత్ రాజీవైఖరిని బలహీనతగా చైనా గుర్తిస్తున్నది. చైనా కిరాతకానికి ఆగ్రహపడకుండా సాంస్కృతిక సంబంధాలు తలుచుకుని సంతోషించడమంటే సాధ్యమా? నలంద, తక్షశిలా విశ్వవిద్యాలయాలంటూ కబుర్లు చెప్పుకోవలసిన సమయమేనా యిది? సమయానికి తగిన రాజకీయ, సైనికచర్యలు తీసుకోవడం జరుగనప్పుడు మనం దేశానికి న్యాయం చేస్తున్నట్లేనా? చైనాకు మనం చూపుతున్న ప్రతిఘటనలేమి లేకపోవడం శోచనీయం" అని కూడా "టైమ్స్ ఆఫ్ ఇండియా" పేర్కొన్నది.

ప్రస్తుత పరిస్థితుల్లో స్నేహ సంబంధాలంటూ అతిరాజీధోరణులు చూపడం ఇప్పటికే దెబ్బతిన్న గౌరవం సంతలో అమ్ముకోవడమేనని హిందుస్థాన్ టైమ్స్ హెచ్చరించింది.

"వీరావేశంతో ప్రకటనలుగాని, శౌర్యప్రదర్శనలుగానిమువ్వ తేగలవని శ్రీ నెహ్రూ హెచ్చరించారు. ఇలాగే చైనా దురంతాలకు దేశాన్ని బలిచేసే పక్షంలో నవభారత నిర్మాణమనీ, ఐకమత్యమనీ ఆయన చదివే చదువుకూడా వ్యర్థం కాక తప్పదని మనం ఆయనను హెచ్చరించాలి." అనికూడా హిందుస్థాన్ టైమ్స్ ప్రకటించింది.

హిందుస్థాన్ స్టాండర్డ్ పత్రిక ఢిల్లీ ఈ విషయమై తీసుకునే ఏటి రాజకీయ చర్యనైనా ధైర్యంగా తీసుకోవలసి వుంటుందని పేర్కొన్నది. రాయబారాలు జరిగేముందు దురాక్రమణ జరిపిన ప్రాంతాలనుంచి చైనీయులు ముందు వైదొలగేటట్లు ప్రభుత్వం చర్య తీసుకోవాలని, ఇవన్నీ సక్రమంగా జరిగిన తర్వాతనే ఇండియా-చైనా సంబంధాల గురించి మాట్లాడుకోవచ్చుననీకూడా ఈ పత్రిక వ్రాసింది.

"ఈ దురాక్రమణ వెనక చాలా గొడవ ఉన్నా ఇదంతా నిర్దిష్టమైన పథకం ప్రకారం జరుగుతున్న కిరాతకం. కాగా

ఈ దురాక్రమణలు స్నేహపూరిత రాయబారాలకు నాందిగా భావించగలమా? ఆగస్టు 18న ఇండియా పంపిన లేఖలో అభ్యంతరాలు చైనాకు చాలా ఉండవచ్చు. దానికి సమాధానం పదిహేడుగురు భారతీయ పోలీసులను హతమార్చడంగాని, సహజసరిహద్దులు మార్చడంగాని కాగలదా? మాటలలో శాంతి, చర్యలలో దురాక్రమణ: ఇదే చైనా రాజనీతి' అని అమృతబజార్ పత్రిక వ్యాఖ్యానించింది,

పయొనీర్ పత్రిక: 'రాయబారాలతో చైనీయులు లడక్ నుంచి కదలరనేది స్పష్టం, బయటికి నెట్టివేయడమే దానికి మార్గం. దీనికి రెండు పద్ధతులున్నాయి. ఒకటి భారత్ మిలిటరీదళాన్ని నిద్రనుంచి మేల్కొల్పడం. రెండవది ఐక్యరాజ్య సమితిని కలుగజేసుకోవమని కోరడం!

లడక్ పై చైనా దురాక్రమణచర్య 1941 లో పెరల్ హార్బర్ పై జపాన్‌దాడిని తలపిస్తున్నదని లీడర్ పేర్కొన్నది.

'హిమాలయంలో హిట్లరిజమ్' అనే శీర్షికతో లీడర్ పత్రిక సంపాదకీయం వ్రాస్తూ 'ఈ దురంతానికి చైనాను నిందించరాదు. దానికి ఆ అలుసు యిచ్చి చెడగొట్టుకున్నది మనమే! మన అతి గాఢీధోరణి దానికి కారణం. ఎట్టి దండయాత్రనైనా ఎదుర్కొనగల సమర్థత మనకున్నది. కాగా హిమాలయ ప్రాంతాలలో చైనా యిలాగే హిట్లరిజం అవలంబించే పక్షంలో - ఆనాడు హిట్లర్‌కు పట్టినగతే చైనా పాలకులకు పట్టడం తథ్యం' అని ఉటంకించింది.

లడక్-టిబెట్‌ల సరిహద్దును గూర్చి శ్రీ నెహ్రూ సెప్టెంబరు 26న చైనాకు పంపినలేఖకు ప్రత్యుత్తరంగా చైనా 17 మంది భారత్ పోలీసులను పొట్టనపెట్టుకున్నదని, ఈ దురాగతంతో ఇక మైత్రి ఈ ఉభయదేశాలమధ్య ఇప్పట్లో చిగురించదనీ ఇండియన్ నేషన్‌పత్రిక వ్రాసింది.

హిందూ పత్రిక చైనా దురాగతం ప్రపంచప్రజల ఆగ్రహావేశాలకు గురికాక తప్పదని వ్రాసింది. ఒకవైపు పంచశీలలో నమ్మకం ప్రకటిస్తూ టిబెట్ స్వపరిపాలనాధికారంపై తనకబంధహస్తాలు జాపడం ఇదివరలోనే ప్రపంచంలో కలవరం పుట్టించిందని కూడా ఈపత్రిక పేర్కొన్నది. లడక్ పై దండయాత్రతో ప్రపంచంలో చైనాపరువుప్రతిష్టలు సర్వనాశనమైనాయని వ్రాసింది. ఒకవైపు ఐక్యరాజ్యసమితిలో స్థానం కోరుతూ చైనా మరోవైపు అంతర్జాతీయ న్యాయసూత్రాలకు విరుద్ధంగా నగ్నదురాక్రమణలు జరపడం, ఇరుగుపొరుగు దేశాల సరిహద్దులు హద్దూపద్దూ లేకుండా అతిక్రమించడం నష్టదాయకమని 'దక్కన్ హెరాల్డ్' ప్రకటించింది.

పత్రికలు ఈవిధంగా వ్రాయడంఅటుంచి మన ప్రధాని వింతపోకడలకు బాధపడవలసి వస్తుంది. తన తాటస్థ్యవిధానాన్ని ఖండించేవారిపై ఆయన విసరుతున్న విసరులూ, విమర్శలూ మితిమీరి పోతున్నాయి. 'గడ్డిపోచకూడా మొలవక సముద్రమట్టానికి 17,000 అడుగుల ఎత్తున ఉండే కొండప్రాంతాలకు వెళ్ళవలసిన పనిలేదని వారికి బాగా తెలుసు. అందుకే కూర్చుని ఊరకే విమర్శలు జరుపుతూ ఉంటారు. అని ఆయన ఒకవిసరు విసిరారు.


న్యూఢిల్లీలో ఈ ప్రకటనపై వ్యాఖ్యానాలు రకరకాలుగా జరుగుతున్నాయి. గడ్డిపోచ మొలవని ఈ కొండప్రాంతాలే కదా లాభసాటిగా యెంచి మరి చైనా ఆక్రమించుకుంటున్నది?

కాగా కాశ్మీర్‌లో మిలిటరీ చర్యలకు ఆయన ఆజ్ఞాపించినప్పుడు ఈ పరిస్థితులు అక్కడ లేవా? ఎత్తు, వాతావరణం, నేల బాగోగులు ఆనాడు కాశ్మీరు విషయంలో ఎందుకు ఆలోచించలేదు? లడఖ్ కొండ ప్రాంతమని ఆయన చెబుతున్న ఈ మాటలలో అంతరార్థమేమిటి? మంచు గడ్డకట్టుకొనిపోయే కాశ్మీరు కదనరంగంలో ఎవరైతే పోరాడారో వారే లడఖ్‌లో నిలిచి పోరాడలేరా?

భారతీయ పత్రికలన్నీ ముక్తకంఠంతో ఘోషిస్తున్నట్లు ప్రధానమంత్రి వైఖరి విషయంలో చాలా లోపభూయిష్ట
ఉన్నది. ఈ దేశం ఆర్జించుకున్న
సంవత్సరాల అనుభవం' గూర్చి శ్రీ నెహ్ర
మాట్లాడారు. అయితే ఆ అనుభవ మేమి
ఎప్పుడూ ఇతరదేశాలు మనదేశాన్ని జయి
కొల్లగొట్టడమేగాని ఇతరదేశాన్ని ఎప్పు
భారత్ జయించలేదు. నిరాయుధ
నిస్సహాయులై శతాబ్దం పూర్వం ఎ
ఉన్నారో భారతీయులు—నేడ
అలాగే ఉన్నారు. వాళ్లకేం పర్వాలే
మనకు నైతికసూత్ర నిర్మాణం, భావ
ఉన్నంతకాలం!

లడక్ దురాగతంపై చైనాతో భారత్
యుద్ధం రాబోదని ప్రధాని శ్రీ నెహ్ర
మీరట్‌లో అన్నారు: ఆ సంగతి చౌ-ఎ
లైకి తెలుసు కనుకనే లడక్ పై దురాక్ర
జరిగిందంటే ఆశ్చర్యమేముంది!

వెనుక ఇటువంటి దురాగతాలకు
కన్న కొన్ని విషయాలలో స్వల్పమైన వా
శ్రీ నెహ్రూ దక్షిణ ఆఫ్రికా, పోర్చు
దేశాలతో దౌత్యసంబంధాలు త్రెంచ
న్నారు. యుద్ధానికి సన్నద్ధం కాకపోయి
చైనాతో దౌత్య బంధాలు ఇండియా తెం
కోవడంలో అభ్యంతరం ఏమిటి?
ఘటనకు ఇంతకుమించి తరుణోపాయం లే



"ససర్ఫ్ డస్ల్పై పాట"లో గెలిచిన డిలర్లకు అక్టోబరు 24వ తేదీన మద్రాసు న్యూ లాండ్స్ ఆవరణలో జరిగిన సభలో బహుమతులు పంచిపెడుతున్న 'హిందూస్థాన్ లీవ కమర్షియల్ మేనేజరు శ్రీ ఎమ్. ఎమ్. మిావన్.



...రుబయట మంచంపైన పరుండి ఆలోచిస్తున్న సీతారామయ్య మస్తిష్కంలో ...క ఆలోచన్ల సుడులు తిరిగిపోతున్నయ్. ఆకస్మికంగా సీతారామయ్య సతీమణి ...తరత్నాన్ని నాలుగు దీవిస్తూ ఎత్తుకొని ... సీతారామయ్య పరున్న మంచంపైన ...వేస్తూ "కాస్త యిల్లు చక్కబెట్టుకుని ...వరకైనా పిల్లల్ని సముదాయించక ...తే ఎట్లా యిదయ్యేదండీ?" అనిగొణిగింది. ...పధ్నాలుగేళ్ళ దీర్ఘ తపస్సు భంగమైపో...న మునీశ్వరుడిలా భార్యవైపు సారిచూసి, ...ర్చి, "ఊఁ కానియ్యి! పెద్దాడు ...డేఁ?" అన్నాడు.

'ఇంకెక్కడికి వంటింట్లో కూర్చుని ఇడ్లీ ...వాలని మారాం చేస్తున్నాడు. కాస్సేపు కాలబలపం తీసుకుని నాలుగక్షరాలు నేర్చుకుందామని లేదుకదా! ఎప్పుడూ తిండిరంధి!"

సీతారామయ్య మాట్లాడక వూరుకున్నాడు...యివన్నీ తను ఆలోచించవలసిన గొప్ప విషయాలు కానట్లు.

"శివం"

"వాడికి లేకపోయినా—కొంచెం వుగ వాళ్ళకయినా వాడ్ని దోవలో పెడదామని వుండొద్దూ! ఆ పక్కింటి అరవాయన చూడండి—యింట్లో వున్న కాస్సేపూ కుర్రాడికి ఎట్లా నూరిపోస్తారో."

"చూదాం గాని, త్వరగా వంటింటి పని కానియ్యి."

"ఇదిగో, యిప్పుడే వచ్చేస్తా" అంటూ లోపలికి వెళ్ళి పెద్దకుర్రాడ్ని కూడా సీతారామయ్యదగ్గిర తోలింది, ఆయన సతీమణి.

చిన్నాడు—తొమ్మిది నెల్ల కుర్రాడు సీతారామయ్య పొట్టమీద పడుకుని, బసీమని నవుల్తూ, గుర్తు వచ్చినప్పుడల్లా తండ్రి చెవులు సాగదీస్తూ ఆడుకుంటున్నాడు. పెద్ద కుర్రాడు—మూడేళ్ళవాడు లోపల్నించి 'వూ! వూ!' అంటూ ఏడుస్తూ వచ్చి మంచం పైన పడ్డాడు.

సీతారామయ్య పెద్దాడిని లాలిస్తూ అడిగేడు "ఒరే బాబూ! కాస్సేపు 'అ ఆ'లు రాసుకోకూడదురా?"

"అ ఆ లు నాకు వచ్చేసేయి నాన్నా!"

"ఇ ఈ లో?"

"కారు కొంటానని కొనిపెట్టలేదుగా... అందుకు రాలేదు."

"అది కాదు బాబూ! 'అ ఆ'లు, 'ఇ ఈ'లు, 'ఉ ఊ'లు యింకా బోలెడు అక్షరాలు నేర్చుకుంటే అప్పుడు కారు కొనుక్కోవాలి... తెలుసా?"

"పెద్దవాడ్ని అవగానే అన్నీ వచ్చేస్తాయి, నాన్నా."

సీతారామయ్య స్తబ్ధులా వుండిపోయేడు. వీడికి యీ మాటలన్నీ ఎవరు నేర్పుతున్నారో?

ప్రక్కింటి అరవాయన అయిదేళ్ళ కుర్రాడికి అస్సాం, మైసూర్లు ఎక్కడున్నాయో, అక్కడ ఏం దొరుకుతున్నాయో చెబుతున్నాడు. 'తన కుర్రాడికి యింకా మూడేళ్ళేగా - అప్పుడే చదువేమిటి?' అని సమాధానం చెప్పుకున్నాడు సీతారామయ్య.

సీతారామయ్య సతీమణి వంటింటి పని ముగించుకుని వచ్చి, పొట్టమీద నిద్రపోతున్న చంటికుర్రాణ్ణి తీసుకుంటూ,

"పెద్దబాబు యిదివరకే నయమండీ! చెప్పినమాట వినేవాడు. ఇప్పుడు వాడి కెంతతోస్తే అంత." అన్నది.

సీతారామయ్య 'అహ!' అని వూరుకున్నాడు.

"మన పెధనాయికి మూడు నెల్లనుంచి 'అ ఆ' లు తప్ప మరొకటి రావడంలేదు. చెప్పినమాట అసలు వింటేనా? పొద్దున్న మీరు ఆఫీసుకి వెళ్ళినదగ్గర్నుంచి యింట్లో ఒకటే గోల. రోడ్డుమీద వెళ్ళేవన్నీ కొనుక్కుని తింటా నంటాడు. కొనుక్కోనియ్యకపోతే శోకన్నాలు. మీ డ్రాయరు మీద పుస్తకాలన్నీ తీసి చించిపారేస్తాడు. బీరువాలోని బట్టలన్నీ కావాలంటాడు. వాడుచేసే అగం అంతా యింతా కాదు. మీకేం మీరు హాయిగా ఆఫీసుకి వెళ్తారు... అన్నిటికీ నే నొక్కర్తెనీ..."

"ఏం చేద్దామంటావు?" సీతారామయ్య అడిగేడు. "ఇంట్లో కూర్చుని అల్లరి చేసే దానికంటె, మనసందు చివర బళ్ళోకి పంపిస్తే, కొంత అల్లరి తగ్గుతుంది ... నాలుగు అక్షరాలూ వస్తాయి."

సీతారామయ్య గుండె గుభేలుమంది.

బహుమతి (రూ. 12/-) పొందిన కార్టూన్.



"చీకటిపడుతోంది వెళ్ళి ఓ మిణుగురుపురుగు తీసుకురండి."

చిత్రం. జె. సత్యనారాయణ, బిలాస్‌పూర్.

మూడేళ్ళుకూడా నిండని పసి కుర్రాడికి అప్పుడే బడా?

సీతారామయ్య మాట్లాడకపోవడం గమనించి, సీతారామయ్య సతీమణి అందుకుంది—

"బడి యిక్కడే నండి - మన సందు చివర! వూళ్ళో వాళ్ళందరి పిల్లలు వెళ్ళడంలే. శుభ్రంగా పొద్దున్నే చద్ది అన్నం తిని వెళ్ళేపంటే పధింటికి వచ్చేస్తాడు. వాడింతసేపూ యింట్లో కూర్చోడంతో ముందు గారాబం ఎక్కువయిపోతూంది. బళ్ళోకి కాడితే నలుగురితో మెసలడం అలవాటయి. పెరుకు తగ్గుతుంది."

అవును. పెద్దాడికి గారాబం మరీ ఎక్కువయిపోతూంది మధ్య. మొక్కయి వంగనిది, మానై వంగుతుందా? అనుకున్నాడు సీతారామయ్య.

"చిన్న వెధవకదా అని వూరుకుంటే మరీ రెచ్చిపోతున్నాడు. చిన్నాణ్ణి ఒక్క క్షణం బతకనివ్వడంలేదు. వాడు ఆడుకునే వన్నీ వీడే లాక్కోవడమే కాకుండా, వాడ్ని పడేసి పొట్ట తొక్కుతున్నాడు."

సీతారామయ్య 'షాక్' తిన్నట్లయి— 'ఏమిటి—పెద్దవాడే?" అన్నాడు.

'ఆ! మీ పెద్దబాబే! కావలిస్తే వాడినే అడగండి!"

సీతారామయ్య కోపంతో "ఏరా! తమ్ముడి పొట్టమీద తొక్కుతున్నావా?" అని ప్రశ్నించాడు.

"లేదు నాన్నా! తమ్ముడూ, నేనూ ఆడుకొంటున్నాం." అన్నాడు పెద్దబాబు అమాయకంగా!

"ఎప్పుడో చిన్నాడ్ని చంపేస్తాడు కూడాను. అంతెంతజనులు చేస్తున్నాడు, వెధవ! లేకపోతే వాళ్ళ మామ్మ దగ్గరకి పంపించేయ్యండి" అన్నది సీతారామయ్య సతీమణి మళ్ళీ.

"రేపు బళ్ళోకి వెడతావురా - బాబూ!"

"ఒ..." అన్నాడు పెద్దబాబు.

"సరే - రేపు పొద్దున్నే - గోపాలాన్నిచ్చి పంపిద్దాం వుండు." అని సీతారామయ్య ఓ నిట్టూర్పు విడిచి, ప్రొద్దున్న చదవని వార్తా పత్రిక చదవసాగేడు.

*　　*　　*

సీతారామయ్య నిద్రలేచేసరికి, పెద్దబాబు శుభ్రంగా స్నానం చేసేసి, చద్దన్నం తినేసి, బట్టలు వేసుకుంటున్నాడు.

సీతారామయ్య దిగులుగా కుర్రాడివైపు చూస్తూ - ఇవ్వేళనుంచీ వీడికి, బాధ్యతలు, అవస్థలూ ప్రారంభం కాబోల్ను అనుకున్నాడు.

తండ్రిని చూసి కుర్రాడు ఉత్సాహంగా, "నాన్నా బడికి వెళ్తున్నా - మరి అణాయియ్యవూ?"

"ఓ! అట్లాగేయిస్తా. తిన్నగా బళ్ళోంచి యింటికి వచ్చెయ్యి తెలుసా? అల్లరి కుర్రాళ్ళ అటుయిటూ రమ్మంటే వెళ్ళకూడదు... ఏం?"

"ఆ... నేను బడికి వెళ్ళి అన్నీ నేర్చేసుకుంటూ...తొందరగా పెద్దవాణ్ణయిపోతా?"

సీతారామయ్య దిగులుగా నవ్వుకున్నాడు

"నిన్ను బడికి ఎవరు తీసుకెళ్తా నన్నార్రా?" అడిగేడు.

"బాబయ్య!"

"ఇదిగో అణా! పలకా బలపం తీసుకో."

"ఓ! ఈ పలక బాగుండలే...రేపు మంచి పలకా, సంచీ తీసుకురా నాన్నా."

"అట్లాగలే బాబూ! ఇవ్వేళకి దీంతో రాసుకో. రేపు కొత్తది కొందాం."

ఇంతలో సీతారామయ్య తమ్ముడు గోపాలావు బట్టలు మార్చుకొనివచ్చి, "ఇక వెళ్దామా బాబూ!" అన్నాడు.

"తొందరగా పదు బాబయ్యా! ఆలీస్యం అయిపోతుంది." అన్నాడు పెద్ద బాబు వుత్సాహంగా.

"అమ్మతోటి, నాన్నతోటి చెప్పేవా మరి?"

"నాన్నా! నేను బళ్ళోకి వెళ్తున్నా." అన్నాడు తలవంచుకుని సిగ్గుపడుతూ పెద్ద బాబు.

సీతారామయ్యకి ఆడకూతుర్ని అత్తారింటికి పంపించేస్తున్నంత దుఃఖం వక్కసారి పెల్లుబికిరాబోయింది. కాని వెంటనే తాను సంబాళించుకుని,

"మేష్టారు చెప్పినట్లు వినేం?"అన్నా

"నన్ను కొట్టద్దని బాబయ్య చె నన్నాడు నాన్నా!" అన్నాడు పెదబ

"సరే. రా. పోదాం" అని గోపా కుర్రాడిని చెయ్యిపుచ్చుకుని బయటకు పించుకుని వెళ్ళేడు. సీతారామయ్య స

"అల్లరిచెయ్యకేం బాబూ!" అంటూ గుమ్మంవరకు కుర్రాడిని సాగనంపి, వచ్చి వంటింటిలోకి వెళ్ళిపోయింది. 9 చిన్నాడు 'న్నా'—'న్నా' అంటూ వెళ్ళినదిక్కే చూస్తూ కేక వేస్తున్నాడు

సతారామయ్య దిగులుగా కుర్చీలో గిలబడ్డాడు. ఇల్లంతా బోసిపోయి పిస్తోంది. "ఈ సందులో నేగా బడి. భయంలేదులే. ఒగంటపోయేక తను చూసివస్తే సరి' అని సరిపుచ్చుకు సీతారామయ్య.

వార్తాపత్రిక తీసి చూడబోతే, లన్నీ అలుక్కుపోయినట్లు కన్పించసా "బళ్ళో కుర్రాళ్ళెవరైనా పలకరిస్తే స్తాడేమో-పనివెధవ!" అనుకున్నాడు.

"కుర్రాళ్ళతో దెబ్బలాటలు అ ఏదైనా గాయాలువీ అయితే ప్రమ అనే ఆలోచన మెరిసేసరికి పత్రిక పడేసి, సీతారామయ్య లేచి గదిలో

★ వెర్రి మనుషులు ★

టు నపెయాడసాగేడు.

"మన కుర్రాడు వొట్టి పిరికివెధవ. ఎవళ్ళకీ పోడు." అనే ఆలోచనతో మనస్సును పెట్టుకుని కూర్చోబోతుండగా, "కొందరు వరకి చిరాకెక్కువ. పిల్లల్ని చితక కొట్టేస్తారు." అని అన్పించగానే, తన తనకే కోపంవచ్చింది.

'మూడేళ్ళుకూడా నిండని పసికందుని ళ్ళకి పంపించాల్సిన తొందర ఏమిటి? యిగా ఆడుకునే వయస్సులో వాడిని ట్లా బాధించడం ఏమిటి?" అనుకున్నాడు.

సీతారామయ్య సతీమణి వంటింట్లోనుంచి లోకి ఒసారిచూసి, "ఇల్లంతా చిన్నబోయినట్లుంది కదండీ!" అంది.

"సీతారామయ్య సతీమణిపై వచ్చే కోపాన్ని అణచిపెట్టుకునే ప్రయత్నంలో ఏమీ మాట్లాడలేకపోయేడు.

'ఒక్క క్షణం దొడ్లో పంపుదగ్గర కడితే వెతుక్కుంటాడు యిల్లంతా! బళ్ళో ఏముంటాడో ఏమో!" సీతారామయ్య సతీమణి అన్నది మళ్ళా.

"ఇంట్లో వుండి వెధవ అల్లరిచేసే కంటే బళ్ళోకివెళ్తే నాలుగక్షరాలైనా వస్తాయేమో తే!" అన్నాడు సీతారామయ్య-భార్య చెప్పిన ఆర్గ్యుమెంట్ అప్పజెబుతూ.

"అది సరేలెండి. పాడు సదూనం ఏదో చిరుతిండి తినే పసివెధవ-ఏం తినకుండా పదింటి వరకూ ఎట్లా వుంటాడండి?" అన్నది.

సీతారామయ్యకి వెంటనే బళ్ళోకి వెళ్ళి కుర్రాడిని యింటికి తీసుకొచ్చేద్దామనిపించింది. ఆ చెప్పే అక్షరాలు ఆడుతూ పాడుతూ నెమ్మదిగా తనే చెప్పవచ్చు.

"ఏమండీ! వాడు ఎందుకైనా బళ్ళో ఏడుస్తున్నాడో ఏమో ఓసారి చూసి రాకూడదండీ!" అంది సీతారామయ్య సతీమణి పాలిపోయిన ముఖంతో.

"వాడు, బళ్ళో ఏడుస్తాడంటావా?" అన్నాడు అమాయకంగా సీతారామయ్య.

"అదేంటండి! వాడికి పుట్టెడు బెరుకు కదా...ఎవరైనా 'వూ' అంటే చాలు ఏడుస్తాడు. ఒసారి చూసి వద్దురూ, మీకు పుణ్యముంటుంది. మూడేళ్ళుకూడా వాటని పసికందుని అట్లా వదిలేసి ఎట్లా వూరుకుంటామండి?" అంది ఆవిడ—రాబోయే దుఃఖాన్ని ఆపుకుంటూ.

విధితలుపునా చటాలున తోసుకుని యింతలో గోపాల్రావు, ఆ వెనకే పెద్దబాబు లోపలికి వచ్చేసేరు. సీతారామయ్య హృదయంమీదనుంచి పెద్దబరువు దిగినట్లయ్యింది.

'ఏరా, వచ్చేసేవే?' అడిగేడు ఆశ్చర్యంతో.

"బడి ముందుకు వెళ్ళేవరకు బాబు బాగానే వున్నాడు. బళ్ళో అడుగు పెడుతూండేసరికి ఆ 'కాంతం' మేష్టారు బెత్తం పుచ్చుకుని ఎవరో కుర్రాడ్ని కొట్టడంకన్పించింది. అది చూసి బాబు వెనకడుగులు వెయ్యసాగేడు. వాడితో బాటునూ నేబయటికివచ్చి,

'ఏరా, బళ్ళోకి వెళ్ళవా?' అంటే,

'వుహు' వెళ్ళను. నేను యింట్లోనే చదువుకుంటా' నన్నాడు. టిక్కమొహం వేసేడు. ఆ కాంతం మేష్టారి బారిన వీడిని వదలడానికి నాకు మనస్కరించలేదు. తీసుకొచ్చేసేను" అని,

"అయినా యిప్పుడేమంత తొందరవచ్చిందన్నయ్యా! ఇంకో సంవత్సరంపోతే వాడంతట వాడే బడికివెళ్ళి తిరిగివచ్చే వయస్సు వస్తుంది. పసివెధవకి యిప్పట్నుంచీ చదుకేమిటి?" అన్నాడు గోపాల్రావు.

సీతారామయ్య సతీమణి, పెద్దబాబుని రెండుచేతుల్లోకి తీసుకుని ఎత్తుకుని ముద్దుల వర్షం కురిపిస్తూ 'మాబాబే! మా బంగారు బాబే! నిన్ను బడికి పంపించేసేనా... నేను యిదయిపోనూ! నీకు బడీవద్దు' ఏమీవద్దు. ఇంట్లోనే రానుకో" అని మళ్ళీ ముద్దులు కురిపించసాగింది.

సీతారామయ్య తన్మయత్వంతో యీ దృశ్యాన్ని కాస్సేపు మాని ఆనందించి, తెలివిరాగానే, ముఖం అదోలాపెట్టి, "వెర్రి మనుషులు" అని గొణుక్కుంటూ ముందు గదిలోకివెళ్ళి, నిశ్చింతగా వార్తాపత్రిక చదవసాగేడు. ★

రహస్యపు ఉత్తరం

'శివరామ'

ప్రక్క వాటాలో వుంటున్న రాఘవరావుతో మాట్లాడి రంగారావు యింట్లోకి వచ్చాడు. ఆదేసమయానికి గోడ గడియారం మధ్యాహ్నం పదకొండు గంటలు కొట్టింది.

భర్త కంచంలో అన్నం వడ్డించుకొని జానకి భోజనానికి కూర్చోబోతూండగా "అబ్బ"—అంటూ రంగారావక్కడికి వచ్చాడు.

జానకి కూరా అన్నం కలుపుకుంటూ, వసారలో గుమ్మంలో అడ్డంగా కూర్చున్న భర్తకేసి "ఏమిటండీ" అన్నట్లుగా చూసింది.

రంగారావు ఆమాత్రానికే! "ఏం లేదే! రాఘవరావుగారు లేరూ! ఆయన వూరికి వెడుతున్నారు... నాలుగయిదురోజులదాకా రారట... ఇంటి యజమానిని కాదూ...... అందుకని..." అని మిగిలిన మాటలు పూర్తి చేయకుండా అతడు ముసి ముసి నవ్వాడు.

"ఆయన యేమన్నారండీ?"

"కొత్తగా పెండ్లిచేసుకొన్న ఆయనకు విశేషాలేముంటాయిలే ... ఏవో ఉద్యోగరీత్యా వచ్చే వుత్తరాలు తప్పితే"—తమాషాగా అన్న భర్తగారి డొంకతిరుగుడు సమాధానం జానకికి నచ్చలేదు. ఆమె అతడివంక చురచుర చూసి, "కొత్తగా పెండ్లవటం యేమిటి? ఉత్తరాలేమిటి?"—అంది సాగతీస్తూ! అప్పుడు రంగారావు అసలు సంగతి చెప్పాడు. తను యింట్లో కాపురంవుంటూ వూళ్ళో యేదో ఆఫీసులో క్యాంపుక్లార్కు వుద్యోగం చేస్తున్న రాఘవరావు తన ఆఫీసరుతో క్యాంపుకు వెళ్ళుతూ, యింటి యజమాని అయిన తనతో—తాను తిరిగి వచ్చేవరకూ తనకువచ్చే పోస్టు పుచ్చుకొని జాగ్రత్త చేయమన్నాట్ట! కొత్తగా ఉద్యోగం సంపాదించుకొన్న రాఘవరావు—కొత్తగానే తనయింట్లో ప్రవేశించాడు. అందులోనూ కొత్తగా పెండ్లయినవాడవటం—వల్ల తన వుత్తరాలు ఆఫీసు చిరునామాకు యివ్వటం యిష్టంలేక కాబోలు యింటి చిరునామాకు యిచ్చాడు. అవి జాగ్రత్తగా తీసివుంచమనే అతగాడు తనతో చెప్పింది. ఆ మాటలనే తాను భార్యతో చిలవలు, పలవలు సృష్టి... చెప్పిందికూడా!

"ఆయన వెళ్ళిపోయారా?"—... అన్నం కలుపుకుంటూ జానకి ప్రశ్నిం...

"ఆ. తాళంవేసి వెళ్ళిపోతూనే ... నన్ను కేక వేసింది:"

"మంచిపని చేశారు! యింతకీ ఆ... మిమ్మల్ని వుత్తరాలు తీసుకొని జాగ్ర... వుంచమన్నారన్నమాట!"

"అవును!"

"మొత్తానికి ఆయనా మీలోకువక... రన్నమాట! మీకు యింతిపాలం వుం... వెనకా ముందూ యెవరూలేరు కనుక, ... వున్న యింట్లో కాలుమీద, కాలువేసు... కూర్చోటమే మీపనని ఆయనకి తె... దన్నమాట!"—జానకి నవ్వింది!

ఆమెమాటలు యదార్థం. రంగా... వెనకా ముందూ యెవరూలేరు: చీకూచి... అంతకంటే లేదు. దాంపత్యజీవితంలో... దంపతులు ప్రవేశించి యిప్పటికి పది... త్సరాలు గడచినా - యింతవరకూ సం... యోగ్యత వాళ్ళకు కలగలేదు. అం... కుత్రతనపు వేషాలకు వాళ్ళింకా స్వస్తి... లేను. జానకి రంగారావు మేనమామకూ... అందువల్ల ఆమె యొక్కువ హక్కు క... లాగ భర్తను ఉడికిస్తూంటుంది.


"ఇంత వుంది కాబట్టి కాలుమీద వేసుకొని అనుభవిస్తున్నాను. అదీ త..." రంగారావు నవ్వాడు.

"అంతే లెండి ... ఇంతకీ రాఘ...

★ రహస్యపు ఉత్తరం ★

...వాళ్ళావిడ్ని యెప్పుడు తీసుకు వస్తా
...న్నరూ?"
...ంగారావు ముసి, ముసి నవ్వాడు:

"వాళ్ళమామగారు తొందరగా - అంటే వెంటనే పంపెంచరనుకుంటాను! పాపం అమాయకుడు ... ఉత్తరాలు వస్తాయ్ ...



జాగ్రత్తగా దాచండి... అని నాలుగుసార్లు చెప్పాడు."

జానకి మజ్జిగాఅన్నంలోకి వచ్చింది: రాఘవరావు మాటలమీద దృష్టి వుంచు కొన్న రంగారావే తిరిగి అన్నాడు: "ఆయన అన్నిసార్లు చెప్పాడు ... ఒక వేళ ఆవిడగారు...యీయన గారికి ప్రేమ లేఖలు వ్రాస్తుందేమో...ఏది ... నేనీకు ఒకప్పుడు వ్రాసినట్లుగా..."

"చిత్రం"–జానకి కోపంగా భర్తకేసి చూసింది.

"మనం ఆ వుత్తరాలు జాగ్రత్తగా దాచాలి."

"అంతేనా...విప్పి చదవాలికూడానా?"– జానకి యీ మాటలు వెక్కిరింపు ధోరణిలో అంది!

అయితే ఆమె మాటలు రంగారావుకు ఎలక్ట్రిక్ షాకు తిన్నంత బాధను కల్పించాయి! ఖర్మం ... ఏమంటే రంగారావుకు యితరుల వుత్తరాలు చదవటం అంటే మహా సరదా! ఈ బుద్ధి పుట్టుకనుంచి వున్నదే! చిన్నతనంలో ఓమారు పరాయివాళ్ళ వుత్తరం చదవటంవల్ల "మా వుత్తరం నువ్వెందుకు చదవవలసి వచ్చింది"–అని వాళ్ళు ఈయనగార్ని చావగొట్టి వదిలేశారుకూడా! చావు తప్పి కన్ను లొట్టపోయినట్లుగా ఆ సంఘటన జరిగినా—యిప్పటికి రంగారావు ఓ వ్యక్తి అయినా ఆ దుర్గుణం యింకా అతడ్ని వదలి బయటకు నిష్క్రమించలేదు. ఇప్పటికీ అతడు యితరుల వుత్తరాల్ని చదవటానికి కుతూహలత చూపుతూంటాడు. అయితే అవకాశమే లభ్యం కావటంలేదు.

రంగారావు చుర, చుర భార్యవైపు చూశాడు:

అప్పటికి జానకి మజ్జిగాఅన్నం పూర్తి చేయటంగూడా జరిగిపోయింది.

"ఏం ఉత్తరాలు విప్పి చదువుకోమన్నారా?"—జానకి తిరిగి వెక్కిరింపుగా అంది!

"చదువుకోమనటమేకాదు" తిరిగి వుత్తరాలకు ప్రత్యుత్తరాలు రాయమన్నాడు కూడా"...రంగారావు ఉక్రోషంతో యీ మాట లన్నాడు.

కంచం, చుట్టుతా వున్న మెతుకుల్ని యేత్తుతూ జానకి ఫక్కుమని నవ్వింది. ఆ నవ్వుతో - ముత్యాలవంటి ఆమె పళ్ళు బయటకు ఒక్కసారి కనిపించాయ్!

"అయితే అలానే కానివ్వండి చిన్నంతనంలో మీకు లెంపకాయలతో సరిపోయింది. ఈసారి...కోర్టులకే వెళ్ళొచ్చు."

"నోరుముయ్యి..."– ఏం చెయాలో తోచని పరిస్థితిలో రంగారావు గర్జించాడు.

జానకి, ఎంగిళ్ళ నెత్తుకుంటూ. "మూసుకుంటానుకానీ...మీ రటువంటి పనిమాత్రం

చేయకండి. అభాసయిపోతాం" – అంది. రంగారావు కోపంతో భార్యను కొట్టడానికి చేయి యెత్తబోయాడు. కానీ బయట యెవరో కేక వేయటంతో, కోపాన్ని దిగ మ్రింగుతూ: "వస్తున్నా" అంటూ అతడు బయటకు నిష్క్రమించాడు.

*　　*　　*

మర్నాడు...మధ్యాహ్నం రెండుగంటల వేళ...జానకి వంటంట్లో – కుంపటిమీద పకోడీలు తయారు చేస్తోంది. రంగారావు, వడవగుమ్మంలో కూర్చుని, మధ్య, మధ్య ఓ వేడిపకోడీ తింటూ...ఆ వాసనను ఆస్వాదిస్తున్నాడు. ఇంతలో బయటనుంచి పోసుమేన్ కేక వేశాడు. రంగారావు బయటకు నడచి, మరి రెండునిముషాల అనంతరం, రెండుఉత్తరాలతో అక్కడికి వచ్చాడు.

"ఎవరివండీ ఆ ఉత్తరాలు?"– జానకి తెలియనట్లుగా అడిగింది.

"మనకు ఉత్తరాలు వ్రాసే మహానుభావు లెవరున్నారు?"– రంగారావు, యథా ధోరణిలో, మంచితనంగా అన్నాడు.

"అందర్నీ ముందుగానే మింగేస్తే... రాసేవాళ్ళెవరుంటారు? పోనీ రోజూ... మీ ఎడ్రసు వ్రాసిన కార్డు పోస్టులో ఒకోటి పడేస్తుండకూడదూ? కనీసం...మీరు వ్రాసుకొన్న ఉత్తరం అయినా మీకు వస్తూంటుంది రోజూ."

"నీ అధిక తెలివితేటలుకు సంతోషిం చాం...కానీ అవతల పకోడీలు మాడి పోతున్నాయ్."

"వాటికీ ఆ వచ్చిన ఉత్తరాలమీదకే దృష్టిపోయింది..." జానకి వాటినితీస్తూ తమాషాగా అంది!

"చిత్తం..." అంటూ రంగారావు ఆ ఉత్తరాలపై చిరునామాలు జాగ్రత్తగా పరిశీలించుతున్నాడు. ఆ రెండూ కవర్లే! ఒకదానిమీద దస్తూరీ ఆడవాళ్ళదిలాగవుంది. మరోదానిమీదది మగవాళ్ళ దస్తూరీయే!

"ఆ రెండూ ఆయనవేనా?"

"ఊఁ..."

"ఆఫీసువా? స్వంతమా?"

"ఆఫీసు విలావుండవ్...స్వంతమే... ఒకటి వల్లూరిపల్లెనుంచీ, మరోటి పిఠాపురం నుంచీ..." ఉత్తరాలమీదవున్న ముద్రలు జాగ్రత్తగా పరిశీలనచేస్తూ అన్నాడు రంగారావు!

"వల్లూరిపల్లి......ఓ......అది వాళ్ళావిడ రాసి వుంటుంది...... రెండోది ...... పిఠాపురం నుంచి వాళ్ళ పెదనాన్నగారు వ్రాసివుంటారు ... ఇంతకీ యెవరు వ్రాస్తే మనకెందుకులెండి"... జానకి తనకు తెలిసిన విషయాలీలా బయట పెట్టింది.

"అంతేలే"...తమాషాగా అన్నరంగా రావు, కవర్లను తనకళ్ళకెదురుగా పెట్టుకొని ఉత్తరంవున్న భాగాన్ని జాగ్రత్తగా పరిశీ స్తున్నాడు.


జానకి పకోడీలు చేయటం పూర్తయింది. బూరెల మూకుడు కుంపటి మీంచి దింపుతూ! "అలా మాస్తున్నా రెందుకండీ" అంది!

"ఏం చూడకూడదా?"

"అవి మన ఉత్తరాలు కానప్పుడు"చూడ టం మనకనవసరం"– జానకి పకోడీల ప దూరంగావుంచి, కుంపట్లో నిప్పులు మీదకు వంచి, నీళ్ళుజల్లింది.

"నాకు చూడాలనివుంది"...రంగా తన వుద్దేశాన్ని బయటపెట్టాడు.

"నామాట వినికూ చేయండి! అది పని...ఇంత వయస్సు వచ్చిన మీరు" జానకి, మిగిలిన మాటలు అనలేక



★ రహస్యపు ఉత్తరం ★

శీసి చూసింది.

అది తప్పేను పనయితే అవవచ్చు...అది చాలా సరదా" - రంగారావు భార్య మాటలు వినిపించుకోకుండా వాటిని యబోయాడు. జానకి ఆఖరి ంగా" మీరా వుత్తరాలు చించితే చంపుకుతిన్నంత ఒట్టే"-అని వుపయో సింది! కాని- ఆమాట లాము అ నేలో అతడు వాటిని చించి పారేశాడు!

ఎంత పని చేశారండీ! ఇంత వయస్సు వా...మీ కుర్రతనపుబుద్ధులు పోలేగు. ధంగాచేస్తే...మ రెవరయినా గుమ్మం ౖ-కా గాండీ?" జానకి బాధగా అం ి.

గారావు ముసి ముసి నవ్వుతూ ఒక గో కాగితాలు తీసాడు. అది వలూరి ంచి వచ్చిన ఉత్తరం. అంతక్రితం ప్రాహించినటుగానే ఆ వుత్తరం ంది రాఘవరావు భార్య ఛాయ. గా దాంపత్యజీవితంలో ప్రవేశించిన -వచ్చిరాని భావలో, వంకర టింకర లతో - ప్రేమను, విరహావేదననూ ్నూ, తాను ఒంటరితనం భరించలేక ్డి కనుక, రెండు రోజులు వుద్యో సెలవుపడేసి రావలసిందంటూ ఆమె ది.

డో వుత్తరం- పిఠాపురం బంధువులు సంబంధించిన విషయాలేవో రు:

ఉ వుత్తరాల్లోనూ రంగారావుకు వుత్తరం బాగా ఆకర్షించింది. గా చకచారి వడిగా వుత్తరం చదివే గాడు, ఆ కవరుమీద చిరునామా జాగ్రత్తగా చూశాడు: చిరు గాడా ఛాయవ్రాసింది! "నీకంటె ..భర్తమీద ప్రేమ వొలకబోస్తూ, ఎలా వ్రాసిందో చూడు..." రంగా జానకిముఖం, ముడుచుకు న్నా, న్ని బిగ్గరగా రెండుమార్లు చదివి, నవ్వుతూ, ముద్దు ముద్దు "ఓహో" ు.

త మూర్ఖంగా మీరు యిక్కడు ారని నే అనుకోలేదు"— జానకి అంది.

రావు యింకో ఆమె మాటలు కోలేదు "ఓ...ఈపిఠాపురంఉత్తరం ంది! రాఘవరావుకు పిఠాపురం దగ్గర పొలం వుందన్న మాట!" ఎక్కువ కావాన్న వేయిరూపాయలు

బాకీ వున్నాడన్న మాట!"-అన్నాడు.

"ఏమండి ఇప్పుడీవుత్తరాలు చించారు గదా...రాఘవరావుగారి కేలా సమాధాన పరుస్తారు?"—జానకి దూరం ఆలోచించకుండా బాధగా అడిగింది:

"ఎలా అయితే ఆలాగే."

"ఈలాగే యిస్తారా? ఇటువంటి పని చేసినందుకేగా-మీచిన్నతనంలో మిమ్మల్ని చితకకొట్టింది"

"అది...చిన్నతనం"—రంగారావు తమాషాగా నవ్వాడు.

"మరీ పెద్దతనంలో మీరేం చేస్తారు?"

"చూద్దువుగాని"—రంగారావు లేచి నిల్చుని ఓ పెట్టె దగ్గరకువెళ్ళి, దాన్ని తెరిచాడు; అందులోంచి యెప్పుడో కొని వుంచిన రెండుపోస్టేజి కవర్లు తీశాడు. కవర్లలో ఆ వుత్తరాలు వుంచాడు. వంకర టింకరగా రాఘవరావు చిరునామా వాటి మీద వ్రాశాడు. రెండుకవర్లు బాలుకతడితో అంటించాడు!

"ఇప్పుడీ కవర్లనేం చేస్తారూ?"— జానకి అర్థంకాని ధోరణిలో అడిగింది!

"ఇప్పుడు నేరుగావెళ్ళి పోసుబాక్సులో వాటిని పడేస్తాను. అవి తిరిగి రేపు మనకి వస్తాయి. వాటి నాయన కిచ్చేస్తాను. మరి అనుమానించటానికి అవకాశం వుండదుకదా!" రంగారావు యీలా తన తెలివి ప్రదర్శించడంతో జానకి ముఖం వికసించింది. పెద్దగా వుత్తరాలు చిరునామాలు పరిశీలించితే కానీ యీ రహస్యం బయటపడదు!

"బాగుందండీ! మీ బుర్ర మాత్రం తక్కువదా?...అయిందేదో అయింది కానీ మనకీ పోస్టుఖర్చు రెండుడూ? మరిటువంటి పని మాత్రం చేయకండి...పుణ్యమా యిరి" అంటూ జానకి పకోడీలు అప్పుడు నోట్లో పెట్టుకుంటూ!

"ఏం భయంలేదు...వాకిడో సరదా"-

రేపు చిరునామా వ్రాసి పీరా మారిస్తే సరి అన్నాడు రంగారావు నిర్లక్ష్యంగాభవిష్యత్తు గురించి తలబోస్తూ. అవిధంగానే అతడు నిర్లక్ష్యంగా ప్రవర్తించాడు.

* * *

నాలుగురోజులు గడిచాయి.

ఆ సాయంకాలం రంగారావు, రాఘవరావుతో పిచ్చాపాటి మాట్లాడుతున్నాడు. ఆ మధ్యాహ్నమే కేంపునుంచి తిరిగి వచ్చిన రాఘవరావుకు వచ్చిన వుత్తరాలు రంగారా విచ్చేశాడు.

"వుత్తరాలన్నీ చూసుకొన్నారాండీ?" యోగక్షేమాలమధ్య రంగారా వడిగాడు:

"చూసుకొన్నానండి"—రాఘవరా వెందుకో మునీ, మునివవ్వాడు.

"మీకు తరుచుగా కేంపులు తగులుతూంటాయండి?"

"అవునండి."

"మీ అత్తారివూరు యేమిటన్నారు?"— తెలిసి వున్నా తమాషాగా అడిగాడు రంగారావు. ఈ ప్రశ్నలడగటం అతడికి పూర్తిగా అనవసరం. కాని నోటిదురద, తనకు తెలిసిన. తెలుసుకొన్న విషయాలన్నీ కోతతో అడిగిస్తూంది.

"వల్లూరిపల్లి"...రాఘవరావు సమాధానం యిచ్చాడు.

"మీ యింటిపేరు...రామేశ్వరంకదూ."

"అవునండి."

"మీకు పిఠాపురంలో బంధువు లున్నట్లున్నారు?"

"అవునండి"—రాఘవరావెందుకో, రంగారావు వయిపు తీక్షణంగా చూశాడు!

"మీ ఆడవాళ్ళను ఎప్పుడు తీసుకు వస్తారూ?"

—రాఘవరావు సిగ్గుపడుతూ "అప్పుడే"— అన్నాడు.

"అయితే ఇంకా అంతా కొత్త అన్న మాట!...వల్లూరిపల్లి యెప్పుడు వెడతారూ?"

"వెళ్ళాలనుకుంటున్నా...కాని వీ లెక్కడండీ?"—రాఘవరావు యేమిటో యోచిస్తూ

సమాధానం యిచ్చాడు.

రంగారావు తిరిగి యేదో అడిగాడు... రాఘవరావు యేవో సమాధానాలు యిచ్చాడు...అలా కొంతకాలం గడిచింది.

*　　*　　*

మరి నాలుగు రోజులు అనంతరం...

రాఘవరావు యింటికి తాళం వేసి, కేంపుకు వెడుతూ, యింటి యజమాని రంగారావును పిలచాడు

రంగారావు వచ్చాడు.

"నే క్యాంపుకు వెడుతున్నాను సార్! నాలుగయిదు రోజులదాకా రాను."

"మంచిది సార్."

"మీతో ఓ ముఖ్య విషయం చెబుతున్నాను. మీ కిటువంటి శ్రమ కల్పించుతున్నందుకు దయతో నన్ను క్షమించాలి"...రాఘవరావు నవ్వాడు.

"శ్రమ కేమిటండీ? అసలు యేమిటి?"

"నాకో ముఖ్యరహస్యపు టుత్తరం రావాలి! దాన్ని రెండు మూడు రోజుల్లో నే ఎక్స్పెక్ట్ చేస్తున్నా...తీరా క్యాంపు వచ్చింది...నాలుగు రోజులదాకా తిరిగి రావటానికి వీలుండదు."

"అలా మీ అత్తారివూరు వెడతారా?"... రంగారావు గొప్పగా అడిగాడు.

"ఏమో చెప్పలేను కానిండి; మీరీ హెల్ప్ చేసిపెట్టాలి! మీరు తండ్రి తరువాత తండ్రి అంతటివారు. వచ్చేది ముఖ్యమైన రహస్యపు వుత్తరం. దయవుంచి—మీరు దాన్ని తీసుకొని జాగ్రత్తగా వుంచండి."

—ఆ మాటలు రంగారావుకు చిరునవ్వు తెప్పించాయి. "ఇంత స్వల్ప విషయానికి మీరింతగా చెప్పాలా? తప్పకుండా తీసుకుంటా...మీ రొకటీ...నే నొకటీనా"—అన్నాడతను.

రాఘవరావు ముసిముసి నవ్వుతూ: "మరచిపోకండిసుమా"—అంటూ బయటకు వెళ్ళిపోయాడు. రంగారావు మహదానందంతో తన వాటాలోకి నడిచాడు.

ఇప్పటికే పొడుగయిన యీ కథను మరి పొడిగించటం సబబు కాదనుకుంటాను...

రాఘవరావు వెళ్ళిన మూడోదినాన అతడి పేరున ఒక్కొగా ఒక్క కవరు వచ్చింది. మరి టపా లేదు. రహస్యపు వుత్తరంకోసం—ఆదుర్దాలో యెదురుచూస్తున్న రంగారావు, ధర్మపత్ని జానకి సమక్షంలో ఆ వుత్తరాన్ని యథాధోరణిలో (అమెవద్దంటున్నా) చించి, అందులో వున్న రెండు ఉత్తరాలూ తనలో తాను చదువుకొని నిర్ఘాంతపోయాడు. మొదటి ఉత్తరంలో రాఘవరావు భార్య ఛాయ క్షేమ సమాచారాలు మాత్రమే వ్రాస్తూ దానితో భర్త తనకు వ్రాసిన ఉత్తరాన్ని—ఆయన కోరిక ప్రకారం త్రిప్పి పంపింది. ఛాయ త్రిప్పి పంపిన వుత్తరంలో రాఘవరా విలా వ్రాశాడు: "మన యింటి యజమానికి వచ్చిన వుత్తరాల్ని (అవి ఎవరివయినా సరే) చించి చదవడమనే పెద్దరోగం వుంది. ఒకళ్ళ వుత్తరాలు మరొకళ్లు చదవకూడదనే సంగతి ఆయన వయస్సు వచ్చినా గుర్తించనందుకు విచారం! అమాయకుడు—కొత్త కవర్లలోకి వుత్తరాలు మార్చినంత మాత్రాన బయట పడకుండా పోతాడా? అన్ని వుత్తరాలమీద చిరునామా దస్తూరీ ఒకేవిధంగా వున్నప్పుడు—సిరా మారిస్తే మాత్రం దొరికిపోడూ?

మన విషయంలో ముందుగానే దొరికిపోయాడు. ఈ రోగం తగ్గటానికి మంచి యింజక్షను డోసు ఇవ్వాలి. అది నోటి మాటలవల పని చేయదు. పైగా ఇటువంటి స్వల్పవిషయాన్ని గురించి ముఖాముఖా మాట్లాడుకొని, మొహమాటం చెడగొట్టు వడం నా కిష్టంలేదు. అది మంచిది కూ కాదు. అందువల్ల ఆయన దార్లోపడేద నువ్వు నాకు వ్రాసే వుత్తరాల్లో 'వ్రా విషయాలు వ్రాయటంమానాలి. ఎవరో తూంటే విన్నాను. మన ఇంటి యజమా లాగే, ఒకాయన ఏదో వుత్తరం వ్రాసు టూంటే, వెనకాలనుంచి ఓ వ్యక్తి చూ సాగించాట్ట. అది కనిపెట్టిన ఉత్తరం వ్ర వ్యక్తి, అవతల వ్యక్తికి గుణపాఠం నేర్ప కోసం......ఉత్తరంలో అసలు సంగతి వ్రాయటం మాని..."నా వెనకాల నిల్చు నే వ్రాస్తున్న విషయాలు చూస్తున్న దరి దొక డున్నాడు. అందువల్ల మరి విశేష వ్రాయటం మాని ముగిస్తున్నాను." వ్రాశాట్ట! అలాగే మన..."

—వుత్తరాలు చదువుకొన్న రంగారా ముఖం కందగడ్డయింది. ఆ రహస్యపు రం సంగతి అతడేం చేసినదీ మన కవస కానీ అప్పటినుంచీ రంగారావులో ఉత్తరాలు చూసే రోగం నశించిందని తీరా

తెలుగు వెలుగులు-9



...ద్రమండలం, భూమండలం జట్లుగా క్రికెట్ పోటీ జరిగితే, భూమండలం జట్టులో శ్రీ సి. కె. నాయుడు ఉండాలని ...క్రితం ఒక ఇంగ్లీషు వ్యాఖ్యాత ...డు.

క్రికెట్ భాషలో "సి. కె." అంటే "క్రికెట్ కింగ్" (క్రికెట్‌కు రాజు) అనే ప్రఖ్యాతివచ్చింది. భారతక్రికెట్ చరిత్రలో రెండు దశాబ్దాలు (1916-1936) నాయుడు యుగంగా ప్రసిద్ధికెక్కాయి.

ఆ కాలంలోనే భారత క్రికెట్‌కు ఒక ప్రత్యేకత, ఒక ఠీవి, ఒక అపూర్వశక్తి అమరినవి. నాయుడుగారు వచ్చేవరకూ బాటింగ్ మనదేశంలోను విదేశాలలోను కూడా కొంత నిస్సారంగా ఉండేది. ఏదో ఒక విధంగా ఎక్కువ పరుగులు చేసి రికార్డులను సృష్టించడమే అప్పటి ఆటగాండ్ర లక్ష్యంగా ఉంటూ వచ్చింది. బ్యాటింగ్‌లో గొప్ప తెగువ కనిపించేది కాదు. నాయుడు గారికి రికార్డులంటేనే అయిష్టం. అందుకనే ఒకసారి అన్నారు "కావాలంటే 800 పరుగులు చేస్తాను. కాని ఎందుకు? 'పిచ్' బౌలర్‌కు అనుకూలంగా లేక బౌలర్ బావురుమంటుంటే అతనిపైనా బ్రహ్మాస్త్రం! బ్యాట్స్‌మన్‌కు బౌలర్‌కు సమానావకాశాలు ఉంటేనే బ్యాట్ ధాటి చూపాలి" అని చెప్పినట్లు నాయుడుగారు బ్యాట్ చేసేపద్ధతేఒక గొప్ప రికార్డు.

భారతక్రికెట్ రీతి అంటే ఇదిఅని నిర్వచించి నిరూపించిన మొట్టమొదటి భారతీయులు కొఠారి కనకయ్య నాయుడు. సాహసము వేడి నాయుడు గారికి ఉగ్గుపాలతో వచ్చింది. "కనిపించకుండా వచ్చే బంతిని కనిపించని విధంగా కొట్టి వేయడమే" లక్ష్యంగా ఏడవ ఏటనే క్రికెట్ ప్రారంభించారు. సి. కె. ఒక్కరే 'సిక్సర్'లను మంచినీళ్ళ ప్రాయంగా కొట్ట గలిగింది. వారికి ఏ పోటీలో నైనా బ్యాటింగ్‌లో బోణీ 'సిక్సర్'. ఫాస్ట్ బౌలర్లలో ప్రపంచంలో కెల్ల అద్వితీయుడైన మహమద్ నిస్సార్ సయితం సి. కె. ధాటికి ఆగలేకపోయారు. మారిస్ టాటె, జార్జిగియరీవంటి బ్రిటిష్ బౌలర్లను సి. కె. ఎదుర్కొని 100 నిమిషాలలో 153 పరుగులు చేశారు. ఇందులో 11 'సిక్సర్'లు; 13 'ఫోర్'లు (బౌండరీలు). బర్మింగ్‌హామ్‌లో ఆడుతున్నప్పుడు బంతిని బలంకొద్దీ కొట్టితే, అది పోయి ఆటస్థలం అవతలఉన్న నదిలో పడింది.

బౌలింగ్‌లో, ఫీల్డింగ్‌లో, నాయకత్వంలోకూడా సి. కె. ఉద్దండులైనందువల్లనే ప్రపంచపు గొప్ప "ఆల్ రౌండర్"లలో ప్రముఖులుగా పరిగణన పొందారు.

నాగపూర్‌లో "నాయుడు క్రికెట్ జింఖానా"ను వేల ఖర్చుపై నిర్వహించారు. "తెలుగు యంగ్ క్రికెటర్స్" అనేటీము నెలకొల్పి (1918 ప్రాంతాల) పురుషోత్తం దాస్ షీల్డు పోటీలలో పాల్గొనేవారు.

నాయుడుగారు రైఫిల్ షూటింగ్, వేట, హాకీ, ఫుట్‌బాల్, పోలో, టెన్నిస్, టేబుల్ టెన్నిస్, బిలియర్డ్స్, స్నూకర్, మల్లవిద్యలలోకూడా ఉద్దండులు.

ఈతరం ఆటగాండ్రు నాయుడును చూసి నేర్చుకోవలసిన విషయాలెన్నో ఉన్నాయనడంలో సందేహం లేదు. ★



అమెరికన్ నాట్యబృందనాయకుడు రాడ్ అలెగ్జాండర్

"డాన్స్ జూబిలీ" అనే అమెరికన్ నాట్యబృందం త్వరలో భారతదేశానికి వచ్చి వివిధనగరాలలో, గత 60 సంవత్సరాలలో అమెరికాలో ప్రజారంజకంగా వెలుగొందిన నాట్యరీతులను ప్రదర్శిస్తున్నది.

ఈ "డాన్స్ జూబిలీ" బృందం ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ అంతర్జాతీయ సాంస్కృతిక సమర్పణల కార్యక్రమం క్రింద 19 వారాలపాటు 12 ఆసియాదేశాలలో ఇట్లా నృత్యప్రదర్శనాలు ఇవ్వటానికి బయలుదేరింది. అమెరికన్ నేషనల్ థియేటర్ అకాడమీ దీనిని నిర్వహిస్తున్నది.

"డాన్స్ జూబిలీ" బృందంలో 16 గురు నర్తకులు, సంగీత విద్వాంసులు ఉన్నారు.

టెలివిజన్ డాన్సర్‌గా అమెరికాలో ప్రఖ్యాతిగాంచిన రాడ్ అలెగ్జాండర్ "డాన్స్ జూబిలీ"కి నాయకుడు.

నవంబరు 10 మొదలు 12 వ తేదీవరకు మద్రాసులో అమెరికన్ మహిళల క్లబ్బు ఆధ్వర్యాన అన్నామలై మందిరంలో జరిగే ప్రదర్శనలకు వచ్చే సొమ్మును మద్రాసు అనాథ బాలల నిధికి విరాళంగా ఇస్తారు.

మద్రాసు రావడానికి పూర్వం బెంగుళూరులో నవంబరు 5, 6 తేదిలలో వారు ప్రదర్శనలు ఇస్తారు. హైదరాబాదులో నవంబరు 16, 17 తేదీలలో రెండు ప్రదర్శనలు ఇస్తారు.

ఇటీవల అమెరికా నృత్యచరిత్రను ఈ డాన్స్ జూబిలీలో నాట్యం, సంగీతాలలో తిలకించవచ్చును. ప్రముఖ నాట్యకారులు వెర్నన్ కాజిల్, ఫ్రెడ్ ఆస్టెయిర్, జాక్ డొనహ్యూ మొదలైన వారి కొన్ని నాట్యాలను రాడ్ అలెగ్జాండర్ ప్రదర్శించినవి; అమెరికన్ సంగీత రీతులను ఇరవయ్యో శతాబ్దారంభంలోని కేక్ వాక్ మొదలుకొని ఈనాడు జరిగే జాజ్ వరకూగల వివిధ రీతులనుకూడ ప్రదర్శిస్తారు.

రాడ్ అలెగ్జాండర్ ప్రముఖ అమెరికన్ నర్తకులలో ఒకడు. ప్రాచ్యనృత్యకళపట్ల కూడా ఆయనకు అనురక్తివున్నది. ఈ పర్యటనలో అనేకమంది భారతీయ నర్తకుల ప్రదర్శనలు తిలకించి, నాట్యకళాకోవిదులతో సంప్రతింపులు జరపగలమని వీరు ఆశిస్తున్నారు.

ఈ బృందం పర్యటన ఫలితంగా ఆసియా ప్రజలు అమెరిక జనరంజక నృత్యాలు చూసే అవకాశం సుగమసంగీతం, జానపద గేయాలాపన వినే అవకాశం లభిస్తున్నది.

అమెరికన్ నాట్యబృందంలోని ప్రముఖ నర్తకి
కార్మెన్ గుటియర్స్.







నాలంగుండా

కొ. తిరుమలరావు

["ఈయనే రంగారావుగారు. మనఅప్పారావు అన్నగారు" అని వెంకటేశ్వరరావు పరిచయం చేశాడు. ఆయన చిరునవ్వునవ్వి వూరుకున్నాడు. ముప్ఫైఅయిదు, నలభై సంవత్సరా లుండవచ్చు. కణతల దగ్గర జుట్టు కొంచెం నెరిసి వుంది. "ఇతడే తిరుమలరావు."

"మీకు జ్ఞాపకం లేదుకాని మీయింటికి వచ్చినప్పుడు ఒకటి రెండుసార్లు చూశాను" అని నేనన్నాను.

"అలాగా! మీ పేరు విన్నాను లెండి" అని రంగారావుగారు మళ్ళీ చిరునవ్వునవ్వారు. కొన్ని క్షణాలు ఎవరూ మాట్లాడలేదు. అప్పటికే చీకటి పడుతూ వుంది. మేము ముగ్గురం హుస్సేన్‌సాగర్ దగ్గర నుంచునివున్నాము. నేనూ, వెంకటేశ్వరరావూ, అప్పారావూ కలిసి చదువుకున్నాము. అప్పారావు తండ్రిది చిన్న జమీందారీ అయినా ఆస్తి బాగా ఉండేది. ఆయనపోయిన తర్వాత అప్పారావు మద్రాసులో ఒక ఫ్యాక్టరీ ఏదో పెట్టాడు. రంగారావుపదేహేను, పదహారేళ్ల మునుపు రాజకీయాలలో పడిపోయాడు. దీనిలో కొంచెం విశేషం లేకపోలేదు. వాళ్ల తండ్రి జస్టిస్ పార్టీలో చిన్న నాయకులలో ఒకడు. రంగారావు క్రమంగా జాతీయవాదిగా మారి జైలుకు వెళ్ళడం ఆయనకి కష్టం కలిగించినదని విన్నాను. ప్రస్తుతంనగా రంగారావు ఎన్నికలలో గెలిచి శాసనసభ్యుడుగా ఉంటున్నాడు.

సంభాషణ మళ్ళీ ఏ విధంగా మొదలు పెట్టాలో తెలియలేదు. కొంచెం ఆలోచించగా రంగరావు చిన్నవయసులోనుంచి "షికారీ" అని జ్ఞాపకం వచ్చింది.

"ఇంకా వేటకి వెడుతూ ఉంటారా?" అని అడిగాను. వెంకటేశ్వరరావు కూడా

"మీ దగ్గర తుపాకులు చాలా వుండేవిగా. ఏమైనయి?"

అని అడిగాడు.

"ఇప్పుడటువంటి వేమీ లేవండీ! కొన్ని గవర్నమెంటువారు తీసుకున్నారు. తక్కినవి అమ్మేశాం—" రంగారావు ఏదో ఆలోచిస్తున్న వాడిలాగ చెప్పాడు.

"కాని ఇంకా నా దగ్గర ఒకటి మాత్రం ఉంది-" అన్నాడు పరధ్యాన్నంగా. అని, మళ్ళీ కోలుకొని ఇంకేదో చెప్ప బోయాడు కాని నాకెందుకో అలా వదిలిపెట్ట బుద్ధి కాలేదు.

"ఏం చేసున్నారు తుపాకితో? ఊరికే ఇంట్లో పెట్టుకుంటున్నారా?".

రంగారావు వెంటనే జవాబు చెప్పలేదు. తర్వాత, "నేను తుపాకి, అని చెప్పలేదు. తుపాకిలకు సంబంధించిన టెలిస్కోప్ ఒకటి ఉంది. అసలీవిషయం నేను సాధారణంగా చెప్పను. అడిగారు కాబట్టి చెప్తున్నాను. ఇంకెక్కడైనా పోయి కూర్చుందాం రండి." అని ఒక సిమెంటు కుర్చీవైపు నడిచాడు.]

* * *

రంగారావు వాళ్ళకు తెలిసిన ఒకాయన కలకత్తాలో ఉండేవాడట. ప్రతి సంవత్సరం కాకపోయినా అప్పుడప్పుడూ వారింట్లో వారెవరైనా కలకత్తాకువెళ్ళి ఆయనతో ఉంటూ ఉండేవారు. ఆయన కూడా వాళ్ళతండ్రిలాగే బ్రిటిష్ ప్రభుత్వం వైపు మొగ్గేవాడు. ఆ సంవత్సరం "పూజ" ఉత్సవాల సమయంలో కలకత్తకు వెళదామని రంగారావు నిశ్చయించుకున్నాడు. అతని తండ్రిమాత్రం ఇష్టపడలేదు. అసలే యుద్ధ కాలం. అందులో ఆగస్టులో పెద్ద 'అల్లర్లు' జరిగాయి, ఎందుకన్నాడు కాని ఎలాగో ఒప్పించి రంగారావు వెళ్ళాడు. అప్పారావు మాలాగే పదేళ్ళలోపు వాడుకాబట్టి వెనుక ఉండిపోయాడు. రంగారావుకప్పుడు ఇరవై సంవత్సరాలు కూడా లేవు. చిన్నప్పటి నుంచి వేట, టెన్నిస్ ఇవన్నీ అంటే చాలా ఉత్సాహంగా ఉండేవాడు......

'హౌరా' స్టేషన్‌లో తను స్నేహితుడి తాలూకు మనిషి ఎదురయ్యాడు. ఊరంతా చాలా కల్లోలంగా ఉందని చెప్పాడు. ఈ 'అల్లర్ల' విషయమై ఒక పెద్ద అధికారిని నియమించినట్లూ, అతనప్పుడింకా కలకత్తాలోనే ఉన్నట్లూ అనుకుంటున్నారని చెప్పాడు. రంగారావుకీ విషయాలన్నీ విసుగు పుట్టించాయి. రాజకీయాలంటే తనకేమాత్రం ఆసక్తి ఉండేదికాదు. అన్నిటికీ 'ఊ' కొడుతూ కావలిసిన చోట్ల ఆశ్చర్యం ప్రదర్శించాడు. అప్పటికింకా పండుగ ఉత్సవాలు మొదలు పెట్టలేదు. యుద్ధకాలమయినప్పటికీ సన్నాహాలు జరుగుతూనే ఉన్నాయి.

మొదటి రెండురోజులూ రంగారావు తనున్న ఇంటాయనతో తిరుగవలసి వచ్చింది. మూడో రోజున ఆయన తొందరపనిమీద ఎక్కడికో వెళ్లాడు. రంగారావుకు బాగా తెలిసిన ఇద్దరు ముగ్గురిలో ఒకతనికి జ్వరంగా ఉంది. రెండవ మనిషి అసలు ఊళ్ళోనే లేడని తెలిసింది. అందుచేత రోజాంతనే ఊరంతా తిరుగుతూ ఉండేవాడు.

ఒకరోజు మధ్యాహ్నం 'స్టాంపులు' కావలసివచ్చి పోస్టాఫీసుకు వెళ్ళాడు. లోపలవరుసలో నుంచున్నాడు. ప్రక్కన ఒక మనిషి సరిగ్గా వ్రాయని కలంతో తంటాలుపడుతున్నాడు. చివరికి విసుగుతో దాన్ని విదిలిస్తే సిరా రంగారావుతోబాటు ఇద్దరు ముగ్గురిపైన చిందింది. అది ఎర్ర రంగు సిరా. సరిగ్గా రంగారావు కాలర్ పైన పడింది. కలం విదిలించినతను అందరినీ క్షమాపణ వేడుకొని వెళ్ళిపోయాడు. రంగారావు పోస్టాఫీసు బయటికి వచ్చేసరికి రెండు గంటలయింది. ఏం చెయ్యాలో తోచక విక్టోరియా మెమోరియల్ హాల్ వైపు వెళ్దామనుకున్నాడు.

మూడు కొడ్తోందనగా రంగారావు ఒక చెట్టుక్రిందనుంచుని ఎక్కడికి వెళదామా అని ఆలోచిస్తున్నాడు. పోస్టాఫీస్‌లోని సంఘటన జ్ఞాపకంవచ్చి కాలర్ వైపు చూసుకున్నాడు. ఎర్ర మరక దమ్మిడీకన్నా కొంచెం చిన్నదిగా ఉంది.

"మీ దగ్గర నిప్పుపెట్టె ఉందా?" ఎవరో హిందీలో అడగటంవిని తలఎత్తి చూశాడు. పొట్టిగా, ఎర్రగా నోట్లో చుట్ట పెట్టుకుని ఉన్నాడు. తనవైపు చేయి చాపుతున్నాడు.

"లేదు" అన్నాడు రంగారావు అతను నోట్లోనుంచి చుట్టతీసి రంగారావు చేతిలో ఒక చిన్న కాగితం ముక్క, నీలం గుండీ పెట్టి, "నాలుగ్గంటలకల్లా అక్కడికి వెళ్ళు. ఈ గుండీ కాలర్ కున్న చిల్లులో పెట్టుకో!" అనేసి చకచక నడిచి వెళ్ళిపోయాడు. రంగారావు పిలుద్దామనుకుంటూ ఉంటే దగ్గిర ఉన్న కారెక్కి వెళ్లిపోయాడు.

చేతిలో కాగితం ఏమిటోనని చూచాడు రంగారావు. కలకత్తా ఉత్తర భాగంలో ఎడ్రస్ ఒకటి వ్రాసి ఉంది. దానిక్రింద మూడు 'X' మార్కులున్నాయి. మొదట అవతల పారేద్దామనుకున్నా అక్కడికి వెళ్ళి చూద్దామనిపించింది.

అది ఒక పాతమేడ. రెండో అంతస్తులో ఉంది తను వచ్చిన నంబరు గది. మేడ క్రిందిభాగంలో కొన్ని అంగళ్ళున్నాయి. పైన ఒక హోటలు, దాని పైన అద్దెకివ్వబడే గదులు. తలుపు వేసి ఉంది. తిరిగి వెళ్ళిపోదామా అనుకున్నాడు రంగారావు. అసలిదంతా ఏమిటోకూడా తనకు తెలియదు. అనవసరంగా జోక్యం చేసుకోవడం దేనికని ఒకవైపు అనిపిస్తూ ఉంది. కాని తెలుసుకోవాలని మరొకవైపు ఉబలాటం. జేబులోనుంచి నీలంగుండీ తీసి పెట్టుకున్నాడు. తలుపు తట్టాడు. లోపల ఎవరో కదిలినట్లు శబ్దమయింది. కొంతసేపటి తర్వాత తలుపు తెరుచుకుంది. లోపలనుంచి చేపలవాసన వచ్చింది. తలుపుతీసిన మనిషి తనవైపు ప్రశ్నార్థకంగా చూశాడు. వయస్సు ముప్పై నలభై మధ్య ఉండవచ్చు. సన్నగా బలహీనంగా ఉన్నాడు. రంగారావు ఏమి చెప్పాలో తెలియక తన చేతిలోని కాగితం ముక్క అతనికిచ్చాడు. దాన్ని చూసి తర్వాత తన కాలర్‌లోని నీలంగుండీని పరీక్షగా చూశాడు.

"లోపలికి రా," అన్నాడతను బెంగాలీలో.

రంగారావు లోపల అడుగు పెట్టడంతోటే తలుపు మూసివేశాడు. చేపలవాసన ఇంకా ఎక్కువగా ఉంది. ఒకమూల పక్కచుట్ట, చిన్న పెట్టె కూజా; మధ్యన చాప, దాని ముందు పళ్లెంలో భోజనం-తింటూఉండగా తను వచ్చిఉంటాననుకున్నాడు రంగారావు.

"సర్కార్ ఏం చెప్పాడు?"అని రంగారావు నడిగాడు మళ్ళీ బెంగాలీలో. రంగారావుకీ భాష బాగావచ్చు, తరచుగా కలకత్తాకు వస్తూఉండటంచేత.

"ఏమీ చెప్పలేదు, ఇక్కడికి రమ్మని తప్ప."

"ఊ!" అని తను భోజనం ముగించేందుకు కూర్చున్నాడు. రంగారావు కూడా ఒక మూల కూర్చున్నాడు.

తింటూ. "అక్కడ గది వారం రోజులు బుక్ చేశాను అతికష్టంపైన. అయిదుగంటలకి వాడు బయటికివస్తాడు. అప్పుడే అంతా అయిపోవాలి." అన్నాడు.

ఈ 'అంతా' ఏమిటో రంగారావు కర్థం కాలేదు. కొంచెం కలవర పెట్టింది కూడా.

★ నీలంగుండే ★

నిజం చెప్పేసి తప్పించుకు పోదా మను కున్నాడు.
కున్నాడు కాని ధైర్యం చాలలేదు. అసలు మీ పేరేమిటి ?" అని కొంత సేపయిన
వంగతి తెలిసిన తర్వాత చూద్దాంలే అను తర్వాత అడిగాడు.

"పేర్లడగడం మంచిదికాదు. నీ పేరు చెపజగలేదు. కాని కావలిస్తే 'చక్రవర్తి' అను." అది నిజంగా అతనిపేరు కాదని రంగారావు గ్రహించాడు. తనపేరేమని చెప్పాలో తెలియక ఊరుకున్నాడు.

చక్రవర్తి భోజనం ముగించి లేచి చెయ్యి



కడుక్కున్నాడు. ఎంగిలి వస్తువుల్ని బయట పారవేసి తిరిగివచ్చాడు.

"ఇక పోదాం, రా!" అని చొక్కా వేసుకున్నాడు. రంగారావు కూడా లేచి నుంచున్నాడు. చక్రవర్తి చిన్న సంచీ నొకదానిని పట్టుకుని వచ్చాడు. ఇద్దరూ బస్ స్టాండ్‌కు వెళ్లి నుంచున్నారు.

మిలిటరీ బారక్స్ దగ్గర దిగారు. చక్రవర్తి కొంచెం సందులవెంబడి తిప్పి ఒక పాత 'లాడ్జి'లోనికి వెళ్లాడు. పైన చిన్న గది తలుపు చక్రవర్తి తీసినతర్వాత రంగారావు లోపలికి వెళ్లాడు. చక్రవర్తి తలుపుకి గడియ వేసి ఒక మూలనున్న పక్కచుట్ట విప్పడం మొదలు పెట్టాడు. ఆ గదిలో ఈ పక్కచుట్ట తప్ప ఇంకే సామాన్లూ లేవు. రెండూ కిటికీలూ మూసిఉన్నాయి. రెండిటికీ తెరలు వేసి ఉన్నాయి. చక్రవర్తి పక్కచుట్టలోనుంచి ఒక పెద్ద తుపాకి తీశాడు. ఆ తుపాకికి చిన్న టెలిస్కోపు తగిలించిఉంది. రంగారావు దానిని చూసి గాభరాపడ్డాడు. 'అంతా' అంటే ఏమిటో కొంచెం ఊహించుకో గలిగాడు. తుపాకిని చక్రవర్తి చేతులోంచి తీసుకుని పరీక్షించి చూశాడు.

చక్రవర్తి తనవైపు దీక్షగా చూస్తున్నాడని తెలుసుకుని గొంతుక సవరించుకొని, "సర్కార్ నాతో ఏమీ చెప్పలేదు. అతను నాకు సరిగ్గా తెలియదుకూడా. అసలు నేని ఊరువాడిని కానని మీకు తెలుసు ననుకుంటా! వివరాలు చెప్తే..." అని మాటలు మింగాడు. చక్రవర్తి ఈ మాటలవల్ల బాగా కలతచెందినట్లు రంగారావు గ్రహించాడు.

"ఆశ్చర్యంగానే ఉంది సర్కార్ నీతో చెప్పకపోవడం — ఇక్కడివాడివి కాదని మాత్రం నాతో చెప్పాడు...అసలు నిన్ను పంపింది సర్కారేనా?" చక్రవర్తి చివరి వాక్యాన్ని తీక్షణంగా అడిగాడు. రంగారావు తనకి కాగితాన్నిచ్చిన మనిషి ఎట్లా ఉన్నాడో చెప్పాడు. చక్రవర్తి అసంతృప్తిగా తల ఆడించి ఆలోచనలో పడిపోయాడు. రంగారావు ఒక కిటికీ తలుపులు తెరిచి బయటికి చూశాడు. ఈలాడ్జి వెనుకభాగం కాబోలు చిన్న దొడ్డి, దానిచుట్టూ ఉన్న గోడ, అవతల కొంచెం బయలు ప్రదేశం కనపించాయి. గోడమీద గాజు పెంకులు పొదివి ఉన్నాయి. బయలు ఎగుడు దిగుడుగా ఉంది. పొదలు తప్ప వేరే చెట్లేమీ లేవు. దానికి అవతల కొన్ని ఇళ్లూ ఒక వైపున పెద్ద 'జింక్ షెడ్‌ల' వరస. ఈ 'షెడ్‌'లకు ఎదురుగా, రంగారావు ఎడమ చేతివైపు ఒక పార్కు ఉంది. షెడ్లు ఏవో 'గొడౌన్'లయిఉంటాయనుకున్నాడు. క్రింద దొడ్లో ఎవరూ లేరు. చెత్త బాగా పోగయి ఉంది.

తలుపు కొట్టిన చప్పుడు విని రంగారావు వెనక్కు తిరిగాడు. చక్రవర్తి ఒక చెయ్యి ఎత్తి రెండవ చేతితో తన సంచీలోనుంచి రివాల్వర్ ఒకటితీసి నిశ్శబ్దంగా నుంచున్నాడు. మళ్లీ తలుపుమీద నాలుగుసార్లు వరసగా ఎవరో తట్టారు. అది ఏదో సంజ్ఞ వంటిదని రంగారావు గ్రహించాడు. చక్రవర్తి తుపాకి దింపి తలుపు కొంచెం తెరిచాడు. రంగారావు తుపాకిని సిద్ధంగా పట్టుకున్నాడు, ఎందుకో సరిగ్గా తెలియకుండానే. చక్రవర్తి రివాల్వర్ సంచీలో మళ్ళీ పెట్టివేశాడు.

ఇద్దరు లోపలికి వచ్చారు. ఒకతనికి సుమారు ఏభై ఏళ్లుండవచ్చు. జుట్టు బాగా నెరిసిపోయి ఉంది. మందమైన కళ్లద్దాలలో నుంచి కళ్లు చిన్నవిగా కనబడుతున్నాయి. రెండవ మనిషి బాగా చిన్నవాడు. రంగారావు వయసువాడే.

తలుపు మూయగానే ఆ మధ్యవయస్కుడైన మనిషి చక్రవర్తి వైపు తిరిగి, "ఇతనెవరు?" అన్నాడు. చక్రవర్తి అదిరిపోయి, "సర్కార్ పంపిన మనిషి—" అంటూనే సంచీలోకి చెయ్యి పెట్టబోయాడు. రంగారావు తన తుపాకీతో అతని చేతిమీద కొట్టి వెనక్కి జరిగిపోయాడు. చక్రవర్తి సంచిని వదిలివేసి బాధతో తన చేతిని పట్టుకుని మూలుగుతున్నాడు.

"ఎవరూ కదలకండి!" రంగారావు భయపడుతూనే అన్నాడు. వారు ముగ్గురూ ఏమీ చేయలేక నుంచుని వుండిపోయారు.

"మేము ముగ్గురం ఉన్నాం! ఒకరు కాకపోయినా మరొకరయినా నిన్ను..." అని అందరిలో చిన్నవాడు ముందరికి కొంచెం జరిగాడు. రంగారావు సరిగ్గా ఆలోచించే స్థితిలో లేడు. అయినా కళ్లజోడున్నతని వైపు తుపాకి చూపించి "ముందు మీ స్నేహితుణ్ని కాల్చివేయవలసి వస్తుంది" అన్నాడు. వెంటనే అతను తగ్గిపోయాడు. పూర్తిగా ఒకనిముషం అందరూ మౌనం వహించారు. తర్వాత ఆ మధ్యవయస్కుడు గొంతు సవరించుకొని "మీరెవరూ?" అని అడిగాడు.

"ముందు మీరెవరో చెప్పండి." రంగారావు సమాధాన మిచ్చాడు. మరొక సందర్భములో అయితే ఈ సంభాషణ డ్రామాల్లో నవ్వుపుట్టించి ఉండేది. ఇప్పుడతనికేమాత్రం నవ్వురాలేదు. చక్రవర్తి, "నిజంగా నీకు తెలియదా?" అని అడిగాడు. రంగారావు అడ్డంగా తలఆడించాడు. చక్రవర్తి, అనుగ్రవాడు కొంచెం ఆశ్చర్య పడినట్లనిపించింది.

"ఈయనపేరు సాహో, ఇతనిపేరు శర్మ (వర్మ అని ఉచ్చరించాడు)..." చక్రవర్తి నెమ్మదిగా చెప్పాడు. రంగారావుకు మొదట జ్ఞాపకంరాలేదు కాని తర్వాత ఆశ్చర్యపడ్డాడు. సాహో ఒక పెద్ద విప్లవనాయకుడు. అప్పుడు జరుగుతున్న అల్లర్లలో అతని ప్రభా

★ నీలంగుండీ ★

వం చాలా ఉందని విన్నాడు. తనకి తెలియకుండానే, "నాకేమీ తెలియవుగాని అవసరమయితే ఈ తుపాకితో ఉపయోగపడగలను..." అని పణిగాడు. తుపాకి కొంచెం దించాడు కూడా. శర్మ వెంటనే ఆ తుపాకిని లాక్కున్నాడు. చక్రవర్తి తన రివాల్వర్ ను రంగారావు వైపు చూపించాడు.



"ఏం చేద్దాం? ఇతనెవరో కూడా మనకు తెలియదు. నీలంగుండీ కాలర్ మీద ఎర్ర చుక్క చూసి సర్కార్ చెప్పిన మనిషనుకున్నాను — అతను ఈ ఊరివాడు కూడా కాదని విన్నాను!" చక్రవర్తి బాధగా అన్నాడు. "పొరపాటయిపోయింది! పొరపాటయిపోయింది!" అని పణిగాడు.

శర్మ "నేనువెళ్ళి కనుక్కురానా?" అడిగాడు.

"ఎవర్ని? ఎక్కడికి వెళ్ళి?" సాహా ఎదురు ప్రశ్న వేశాడు. "సర్కార్ నాలుగ్గంటలకల్లా ఊరు వదిలి వెళ్ళిపోయి ఉంటాడు......"

"మరి అతని మనిషేమైనట్లు?" చక్రవర్తి దిగులుగా అడిగాడు. ఎవరూ జవాబివ్వలేదు. సాహా తన గడియారంవైపు చూసి, "నాలుగుంపావయింది..." అని పరధ్యాన్నంగా రంగారావువైపు చూశాడు. అతని కళ్ళజోడు మెరుపువల్ల రంగారావు అతని కళ్ళను చూడలేకపోయాడు. "ఇంతకీ మీరెవరో చెప్పలేదు?" రంగారావు తన విషయమంతా విపులంగా చెప్పాడు.

"అయితే ఈ తుపాకిని ఉపయోగించగలవా?" రంగారావు తను 'షికారీ' అని ఒప్పుకున్నాడు.

సాహా మూసి ఉన్న కిటికీని తెరిచి రంగారావును పిలిచాడు. వీధి అవతల ఒక పెద్ద గేటు దగ్గర ఇద్దరు పోలీసువారు నుంచుని ఉన్నారు తుపాకులతో.

"ఆ ఇంట్లోంచి సుమారు అయిదు గంటలికి ఒక టూరర్ కారు వస్తుంది. దాని వెనక సీటులో ఒక యూరోపియన్ ఉంటాడు. అతన్ని ఈ తుపాకితో..." అని వదిలేశాడు. రంగారావుకి వార్త ఏ విధమయిన ఆశ్చర్యాన్ని కలిగించలేదు. తనని చేయమని కోరేది హత్య అని కూడా అతని కెందుకో అనిపించలేదు.

"ఆ కారు గేటుదగ్గిర ఆగకపోతే కొంచెం కష్టం—కొంచెం సేపాగినా చాలు నా గురి తప్పదనే ధైర్యం ఉంది. కారులో ఉండేది ఎవరనికూడా తను అడగలేదని రంగారావు ఒక్క క్షణం అనుకుని ఆశ్చర్యపడ్డా వెంటనే అది మర్చిపోయి సాహాను ఇంకా కారు వివరాల నడగబోయాడు.

చక్రవర్తి, "ఏమిటీ వాడిని నమ్ముతారా? అసలైన బ్రిటిష్ బానిస!" అని మెల్లిగా అరిచాడు.

"ఇప్పుడు వేరే చేయగలిగినదేముంది? ఇతనుకూడా సిద్ధంగానే ఉన్నాడు కదా. రేపు మళ్ళీ వాడు ఇంగ్లాండ్ కి వెళ్ళిపోతున్నాడు." సాహా నెమ్మదిగానే అన్నాడు చక్రవర్తి ఏదో గొణిగాడు. శర్మ ఇంత

సేపూ మాట్లాడలేదు. కొంచెం ఆవేశంగా "ఇన్నిరోజులుకష్టపడ్డాం! ఎన్నో సార్లు మనం తప్పిపోయినాము! ఈ అవకాశం మళ్ళీ మనకెప్పుడు దొరుకుతుంది? ఎన్నిరోజులు దీనికోసం కాచుకుని కూర్చున్నాం! మన కళ్ళ ఎదురుగా వాడు చావాలి!"

"ఎంత చెడ్డవాడైనా చంపడం అంత తేలికగా చూడవలసిన పని కాదు. అంత ఆవేశం కూడదు శర్మా!" సాహో మందలించాడు. శర్మ ఏదో అనబోతూ ఉంటే, రంగారావు "నేను ఈ ఊరికి రాగానే విన్నాను, ఎవరో పెద్ద అధికారి వచ్చాడని. వాడేనా వీడు?" అడిగాడు.

"విప్లవాన్ని అణగతొక్కడానికివచ్చింది వీడే. చాలామందిని పట్టుకున్నాడు". సాహో ఇంకా నెమ్మదిగా నే జవాబిచ్చినా అతను కూడా ఉద్రిక్తుడైనా డనిపించింది రంగారావుకి. సాహోమళ్ళీ చెప్తున్నాడు. "వాడు రోజూ అయిదు గంటలకి పక్క నేవున్న క్లబ్బుకి వెళ్తాడు. మరీ దగ్గరకనుక సిబ్బంది ఏమీ ఉండరు. అదీకాక వాడు ఇక్కడ ఉంటున్నాడని ఇంతకుముందే తెలిసింది."

"రేపు పోదామనుకుంటున్నాడు, పాపం! ఈ వేళే వెళ్ళిపోతున్నాడు!" శర్మ నవ్వుతూ అన్నాడు.

"ఇందాకే చెప్పానుశర్మా! ఇందులో తమాషా ఏమీ లేదు!" సాహో మళ్ళీ అతన్ని మందలించాడు.

"కిటికీలోనుంచి తుపాకి కనిపిస్తుందేమో?" రంగారావు సాహోని అడిగాడు. వీధి వెడల్పు దే అయి, గేటు అక్కడనుంచి వందగజాల దూరంఉన్నా ఈ అనుమానం కలిగింది.

"తలుపులు దగ్గిరగావేసి కాల్చు. తుపాకీ బయటికి బాగా తెలియకూడదు."

చక్రవర్తి తొందరగా అన్నాడు, "ఇక మీరు పోవడం మంచిది. నేనూ, శర్మా, ఇతనూ ఉంటాం చాలు. గొడవ జరిగితే మీరిక్కడ ఉండకూడదు!"

సాహోకూడా "సరే"నని ఒప్పుకున్నాడు.

"అంతా అయినతర్వాత ఇతన్నేం చేద్దాం?" చక్రవర్తి అడిగాడు.

"ఎలాగూ అతని సహాయం తీసుకుంటున్నాం కదా? మనంమామూలుగా కలుసుకునేచోటికి తీసుకురండి. దీనిలో వేరే ఆలోచించే విషయమేమీ లేదు"అని సాహో రంగారావు వైపు తిరిగాడు. "మీమీద ఆధారపడుతున్నాము." రంగారావు సమాధానమివ్వలేకపోయాడు. సాహోతక్కిన వారిద్దరితో చెప్పి వెళ్ళిపోయాడు.

రంగారావు కిటికీదగ్గరకెళ్ళి వెలిసోక్కపులోనుంచి గేటుదగ్గర ఉంచున్న సిపాయిలను పరీక్షించాడు. వారేదో మాటాడుకుంటున్నారు. గంట చూశాడు. నాలుగూ నలభైఅయిదు కావస్తున్నది.

★ నీలంగుండి ★

మిక్కడనుంచిపారిపోవాలంటే ఎలా?"
చక్రవర్తి నడిగాడు. అతను తనవైపు
శ్రద్ధగా చూసి, "వెనకవైపు తలుపొకటి
ఉ. అక్కడనుంచి గోడదూకి పారిపోవా
లనుందేమో," అన్నాడు.
మరి ఈ పెదతుపాకీ—"
ఇక్కడ వదిలేసి పోదాం, ఈ రూపు
రు బుక్ చేశాలో ఎవరికీ తెలియదు,"
| చెప్పాడు. చక్రవర్తి తన సంచీలో
చి కాగితం పొట్లంఒకటి తీసి విప్పాడు.
దులో మీసాలు, గడ్డాలు,ఒకకళ్ళజోడు,
న్న తంచలూ, బొక్కలూ ఉన్నాయి.
టో పీ కూ డా ఉం ది. చక్రవర్తి
న్ని మళ్ళీ సంచీలో పెట్టేసి
నరివేషాలూ మార్చివేశాడు. చిన్నగడ్డం
టి రంగారావుకి తగిలించాడు. తను
సాలు పెట్టుకున్నాడు. శర్మకి పెద్దకళ్ళ
డు ఒకటి తగిలించాడు. శర్మ ఈవేషాలను
ంచి వరిహాసం చెయ్యబోయాడు కాని
వైపు కోపంగా చూసేప్పటికి ఆగిపో
డు. రంగారావుకు నవ్వురాలేదు కాని
కలలో ఉన్నట్లనిపించింది. "ఈ వేషా
ఎందు" కని చక్రవర్తిని అడిగాడు.
"ఒకవేళ మనం వెళ్ళేటప్పుడు గలభా
తే పనికొస్తాయి..."
శర్మ అతనిమాటకి అడ్డంవచ్చాడు. "గేటు
కారు కొన్ని సెకండ్లుమాత్రమే ఆగు
ది. ఏమాత్రంఆలస్యం పనికిరాదు!గురితప్ప
దని ధైర్యంవుందా? తలని కొట్టావా? గుండె
లోనా?" అని అడిగాడు. చక్రవర్తికి
మాటలు చిరాకు తెంచడం రంగారావు గమ
నించాడు. మళ్ళీ కోప్పడతా
డేమోనని, "తలకి ప్రయత్నిస్తాలే!
అయినా మాట్లాడుతూ కూర్చుంటే లాభం
లేదు,"అంటూ కిటికీ దగ్గరగా వెళ్ళాడు.
లోపల ఈ వాదన అతనికి కొంచెం ఏవగింపు
కలిగించిందికాని ఆ భావాన్ని అణచి
వేశాడు. తుపాకి ఎత్తి టెలిస్కోప్‌లో
నుంచి చూస్తూ నుంచున్నాడు. గేటుదగ్గర
కాపలా ఉన్నవారిలో ఒకడు 'ఎటెన్షన్'
లో నుంచోవడంచూసి లోపలనుంచి కారు
వస్తోందని గ్రహించాడు. తనపక్కన చిన్న
కదలిక జరిగినట్లనిపించి తల తిప్పి చూశాడు.
శర్మ ఒక రివాల్వర్ తీసి తనవైపు చూపి
స్తున్నాడు.

"చివరికి పిచ్చివేషాలేమైనా వేద్దామను
కుంటున్నావేమో జాగ్రత్త! గురి తప్పిం
దంటే వెంటనే కాల్చేస్తాను," అన్నాడు.

రంగారావు కేమనాలో తెలియలేదు.

"శర్మా! నువ్వే పిచ్చివేషాలు వేస్తు
న్నావు! ప్రమాదవశాత్తు గురి తప్పితే ఏం
చేస్తావు?" అన్నాడు చక్రవర్తి.
శర్మవెనక్కి తిరిగి "నీకు తెలీదు ఊరుకో!"
అని రివాల్వర్ ఇటూ అటూ ఆడించాడు.

రంగారావుకి శర్మ ధోరణి కొంచెం అర్థ
మయింది. ఇదంతా అతన్ని కంగారుపెట్టింది.



"టికెట్ తీసుకుని చిల్లరమాత్రం ఉంచేయండి!"

చిత్రం: కె. భగవాన్, బందరు.

ధైర్యం తెచ్చుకోటానికే ఇలా ప్రవర్తిస్తు
న్నాడు. "ఈ విధంగా గొడవపెడితే అసలు
పని జరగదు. అదిగో కారుకూడా వచ్చేసింది"
అని తుపాకిని ఎత్తిపట్టుకుని టెలిస్కోప్
లోనుంచి జాగ్రత్తగా చూడటం మొదలు
పెట్టాడు. శర్మా, చక్రవర్తీకూడాపక్కనే
నుంచున్నారు.

కారు ఒకక్షణం గేటుదగ్గర ఆగింది. అది
చాలా పాతది. టాపు తీసివేసి వుంది. ముందు
సీట్లో డ్రైవరుతో సహా ఇద్దరు కూర్చుని
వున్నారు. వెనుక దాంట్లో ఒక తెల్లజాతి
మనిషి ఉన్నాడు. గేటువద్దవారి 'సెల్యూ
ట్'కి తనచేతిని ఒకసారి ఎత్తాడు. కారు
రోడ్డుమీదికి వెళ్తోందికాబట్టి కొంచెంతగింది.
రంగారావుకన్నీ స్పష్టంగా కన్పిస్తున్నాయి.
టెలిస్కోపులో. సరిగ్గా తలకి గురి
పెట్టాడు. కారు కదిలిపోబోతోంది. కాని
రంగారావు తుపాకి పేల్చలేకపోతున్నాడు.
ఈ విధంగా తనెవ్వరినీ కాల్చలేడని అతని
కప్పుడు స్పష్టంగా తెలిసిపోయింది. ఇది
చేతగాని తనమేమోననిపించింది కాని
ఎందుకో సంతోషంకూడా వేసింది. కారు
కొంచెం ముందరికి జరిగింది.

"ఊ! చూస్తావేం, కాల్చు!" అని శర్మ
రివాల్వర్‌తో అతన్ని పొడిచాడు. రంగా
రావు ఉలిక్కిపడటంతో అతని చేతిలోని
తుపాకి పేలిపోయింది. కారు ముందు
టైరుకు దానికి గుండు తగలటం రంగారావు
చూశాడు. తుపాకి శబ్దంతో ఆ గది ప్రతిధ్వ
నించిపోయింది. రంగారావు శర్మవైపు
తిరిగాడు. శర్మ తన రివాల్వర్‌ని కిందపడ
వేసి గోడకి ఆనుకుని మొహం తుడుచుకుం
టున్నాడు. ఇందాకటి ఆవేశం తగ్గిపోయి
ఇప్పుడు భయపడుతున్నాడని
రంగారావు కర్థమయింది.

బయటనుంచి పోలీసు ఈలలూ, కేకలూ
వినిపించాయి. "పోదాం, రండి!" చక్రవర్తి
శర్మ జబ్బపట్టుకుని లాగాడు. రంగారావు
కిటికీ తలుపులసందులోనుంచి తొంగి
చూశాడు. క్రింద పోలీసులు తమ 'బిల్డింగ్'
వైపు చూస్తున్నారు. ఆ యూరోపియన్
కారు వెనకాల దాకున్నట్లున్నాడు, కన
పించలేదు. తలుపులు మూసివేసి తుపాకిని
మూలపడేశాడు. దాని టెలిస్కోపు ఊడి
దొర్లివచ్చేసింది. అనుకోకుండా దాన్ని దీసి
జేబులో వేసుకున్నాడు.

చక్రవర్తి, శర్మ తలుపుదగ్గిర నుంచుని
ఉన్నారు. చక్రవర్తి తలుపుతీసి ఇటూఅటూ
చూసి రమ్మని సంజ్ఞచేశాడు. ముగ్గురూ అతని
వెంట,వారువచ్చినదికాకుండా మరోకవైపు
మెట్లను దిగిపోయారు. అప్పటికి గదులు
చాలా ముట్టుకు తాళాలు వేసి
ఉన్నాయి. చక్రవర్తి ఒక తలుపు

(45 వ పేజి చూడండి)

కళ్యాణి - కామితార్థ ప్రదాయినీ!

కొండముది శ్రీరామచంద్రమూర్తి

పాండు వర్ణ సంశోభితాలైన ముగ్ధ మేఘాలు ప్రసవ వేదనతో ప్రకృతిని కరుణాప్లావితం చేస్తున్న ఓ శ్రావణ శుక్రవారం నాటి సాయంత్రం - నలుగురు పేరంటాళ్ళూ నవ్వుకుంటూ తోసుకుంటూ, గాజుల గలగలలతో పసుపు కుంకుమలతో వేయించిన శనగలతో ఆయింటినుంచి యీ యింటికి అడుగు వేసే సమయాన——

శ్రీమన్నారాయణ ఒంటరిగా ఇంటి ముందువున్న అరుగుమీద కాళ్ళు ముడుచుకు కూచుని, ఆందోళనతో అవమానంతో బాధతో తనమీద తనకే అసహ్యంతో, ఇంటిలోపలకు ఓకసారీ బయట కరిగి పోతున్న నీడలవేపు ఒకసారీ, పిచ్చిగా, అనాలోచితంగా చూస్తూ వెల వెల బోతున్నాడు.

లోపలనుంచి హృదయవిదారకమైన ఆర్తనాదం వుండీ, వుండి "ఎట్లా తల్లీ! ఇప్పుడే ధైర్యంగా వుండాలి. అన్నింటికీ ఆ శ్రీమన్నారాయణుడే వున్నాడు. ఏం భయం లేదు. డాక్టరుకు కబురు పంపించమంటావా?" అంటున్న వణికిపోతున్న ఒక ముసలిగొంతుక, ధైర్యం చెబుతున్నట్టుగా.

"ఊ...హూ...వద్దు" అంత బలహీనమైన మూలుగులోనూ స్పష్టంగా అసమ్మతి. శ్రీమన్నారాయణ కళ్ళు తుడుచుకున్నాడు పైమీద కండువాతో. అట్లా బుజంమీది కండువాను చేతిలోకి తీసుకోడంలో చినిగిన చొక్కా బయటపడింది. చిరిగిన చొక్కాను చూసి, సానుభూతిని చూపిస్తున్నట్లున్న ఖాళీజేబు. తనలో తను మందంగా నవ్వుకుని కండువాను మళ్ళీ బుజంమీదకు వేసుకున్నాడు. మన్మథరగతి గొంతం మళ్ళీ ప్రాణం పోసుకుంది.

లోపలినుంచి బాధతో కూడిన మూలుగు మరిమరీ ఎక్కువౌతోంది. ఎదురింటి వారి రేడియోలో సుఖమూ, దుఃఖమూ కలిపిన ఏదోభావ తెలియని సంగీతం. నీడలు క్రమేపి పొడుగు సాగుతున్నాయి. ఎదురింటి ఎర్రగన్నేరు చెట్టు నిద్ర కుపక్రమిస్తోంది. దూరంగా అనంతమైన శూన్యంలోంచి మాయాభరితమైన ప్రకృతిలోకి వస్తున్నదో తెల్లని పావురం.

"అబ్బాయ్! అమ్మాయ్ మరీ కష్టపడుతోందిరా. డాక్టరు అవసరం వుంటుందేమో." నారాయణ యాంత్రికంగా తలూపాడు. అరుగుమీదనుండి క్రిందికి దిగి, రెండడుగులు ముందుకు వేశాడు. మళ్ళీ ఆగిపోయాడు. అతనిని చూచి అతనికే నవ్వు వచ్చింది. జాలికలిగింది. "ఎందుకు వెళ్తున్నట్లు నేను? ఏం సాధించగలననీ? ఆ డాక్టరుకు ఇవ్వవలసిన ఫీజు సంగతి తరువాత ఆలోచించుకోవచ్చు. ముందు ఆయనను యింటికి తీసుకురావడానికయినా దగ్గర చిల్లరడబ్బులు లేవే."

తన వ్యర్థత్వం తాను తెలుసుకున్న అతను అప్పటికే ఆసందు చివరికి వచ్చేశాడు. ఎదురుగా శివాలయం. మహాదేవునికి అప్పుడే అలంకారం పూర్తిచేసినట్లుంది. ఒకానొక మహాత్కార్యార్థం నియోగింపబడినవానిలా కన్పిస్తున్నాడు. శ్రీమన్నారాయణ అనుకోకుండానే ఆలయంలోకి వెళ్ళాడు. ధ్వజ స్తంభం మీద ప్రణవస్వరాల్లా కదులుతున్న చిరుగంటలు... ప్రాకారాంతర్భాగంలో శుచిగా వోమూల కూచుని ఎవరో పఠిస్తున్న శివకవచం... శివునిపాదాల నలుముకుంటూ పరిసరాలను పవిత్రం చేస్తున్న నందివర్ధనం పూలవాసనలు ఆ ప్రక్కనే, మహాలింగానికి వెనుక ప్రక్క శివసాన్నిధ్యంలో అజయ్యుడై జీవిస్తోన్న మార్కండేయుడు......శ్రీమన్నారాయణ ఒక్కక్షణంసేపు ప్రకృతాన్ని మార్చిపోయాడు. ఎదలో ఏదో కదిలినట్లయింది. మల్లెపువ్వు ప్రఫుల్లమైనట్లు, ఒకానొక శుభతార విచ్చుకున్నట్లు, ఒక నూత్న శిశువు జననమందినట్లు మనసులో కొన్ని అస్పష్ట భావాలు విభూతిధారణ మొనర్చుకుని, నంది పాదాలవద్ద కూర్చుని ఒకింత, ఇంటివేపు మరలబోయాడు.

"ఏం నాయనా కులాసాగా వున్నావా?"

సైకిలుమీద ముందుపెట్టి, మొగాన విభూతిరేఖలు, మధ్యన గంధాక్షతలు, కట్టుకున్నవి ఖద్దరు బట్టలు, గుండ్రని, నవ్వుతోన్న, శుభ్రపదమైన మొహం, బట్టతల ఆజానుబాహు విగ్రహం.

శ్రీమన్నారాయణకు కొంచెం ఆశ్చర్యం వేసింది. ఆయనను ఎప్పుడూ తను చూసిన జ్ఞాపకం లేదు. "ఏమోమరి! తన యీ మూడు పదుల జీవితంలోనూ ఎందరెందరితోనో తను సహవాసం చేయవలసి వచ్చింది. ఎందరినో తను ఆశ్రయించవలసి వచ్చింది. ఈ కతికోటి జీవన ఘర్షణల్లోనూ, వీళ్ళతో తనకెప్పుడు పరిచయముయిందో." అభివందనం "కులాసాగానే వున్నాం. మీ...రు..." అని మాటమధ్యలోనే తేల్చేశాడు.

ఆయన నిర్మలంగా నవ్వాడు. దూర[illegible] ఎక్కడో వో మబ్బుతునక జారిపోతూ[illegible] ఉన్నాడు. "అవును. నీకు నేను తెలీదు. [illegible] తెలుస్తుంది! - మీ నాయనగారు [illegible] నాటికి ఇంకా నీకు ఉపనయనము[illegible] జరగలేదు. బహూ దొడ్డమనిషి. [illegible] కున్నపుడల్లా చేయెత్తి నమస్కారం చే[illegible] లనిపిస్తుంది. మీ యింట్లో భోజనం, [illegible] వారాలు చేసుకుని చదువుకున్నాను. నాయనగారు పుడ్డలిచ్చి, అడవ[illegible] ద రూపాయో, అర్ధో చేతులో పెడుత[illegible] వారు."

"అలాచేయబట్టే నాకీనాడు ఇంత [illegible]


ఘటికుడు

ఒకాయన పూలకొట్టు వా[illegible] యిలా అడిగారు.

'నేను మా ఆవిడకు క[illegible] మనస్సు చల్లబడే పూలగు[illegible] అందించాలనుకున్నా[illegible] ఇందులో ఏరకం పనికొస్తాయి'

'ముందు మీ యిద్దరి[illegible] వచ్చిన తగాదా యేమి[illegible] చెబితే, మనస్సు యెంత [illegible] క్కిందో ఊహించుకుని, మంట చల్లార్చేందుకు [illegible] పూలేవో ఆలోచించి, తరువా[illegible] ఎలా వాడాలో చెప్పి [illegible] ఇస్తాను' అన్నాడు పూలం[illegible] వాడు.

కళ్ళజోడు సరిచేసుకు[illegible] 'ఎవడ్రా నువ్వు' అనే వైఖ[illegible] చూసి ఆయన గ్రక్కున [illegible] చక్కాపోయాడు.



పట్టింది," అనుకున్నాడు మనసులో శ్రీమన్నారాయణ. మళ్ళీ తనలోని బలహీనతకు అతనిమీద అతనికే కోపమొచ్చింది. "ఛా! ఛా! ఇదేమిటీ ఇలా అనుకుంటున్నాను వారి జీవితం ధన్యం చేసుకుని వారు వెళ్ళిపోయారు. వారి జీవితము, ఆధన్యత్వము, ఆపవిత్రత, ఆ అదృష్టము, తనకు రమ్మన్నా రావు."

దేవాలయం ఎదుర్కుగా నిలబడి వారిద్దరూ మాట్లాడుకుంటున్నారు. ఇంకా శివమూర్తి దృగ్గోచరమౌతూనేవున్నది. ఆ శివమూర్తిలో తన పితృపాదుల స్వరూపం గోచరించింది నారాయణకు. మనసులోనే తనను మన్నించమని వేడుకున్నాడు.

"క్షమించండి. మీ పేరూ..."

"పేరులో ఏముంది నాయనా. శంకరం అని నలుగురూ పిలుస్తుంటారు.

"అయ్యా! శంకరంగారూ. నన్ను మీరు క్షమించాలి. ఇంట్లో మా ఆడవాళ్ళు నొప్పులుపడుతున్నారు..."

"అయ్యయ్యో! ఇక్కడ నుంచున్నావేం నాయనా. పద పద నేనూ వస్తున్నాను పద. మీ నాయనగారి చలువవల్ల నేను నేర్చుకున్న ఈ వైద్యం, నిల్చిన కొమ్మకే ఉపయోగకరమైతే, అంతకన్నా కోరదగిన అదృష్టం మరొకటి లేదు."

శంకరంగారు కృతజ్ఞతను ప్రకటించుకొన్న వారు ప్రకటించుకుంటూనేవున్నారు. అప్పటికి సూర్యుడు, చెఱువు ప్రక్కన తప్పుకోడంలో, నీరెండలో మెరిసిపోతున్న ప్రకృతి తలస్నానం చేసిన పుణ్యపురుషునిలా గోచరిస్తోంది. ఉన్నట్టుండి వెలిగిన మ్యునిసిపాలిటీవారి ఆరిపోని దీపాలు "ధర్మమూ ఇల్లానే జ్వలిస్తుంది" అన్నట్లు వెలుగుతున్నాయి. మందమందంగా వీస్తోన్న చలిగాలికి గున్నామ్మలమీద అల్లుకున్న కాగితపూలు అడపాదడపా క్రిందకురాల్తూ "అదృష్టమూ ఇంతే" అని చెప్పక చెపుతున్నాయి.

ఎక్కడో శుక్రవారం నోము పేరంటం పాట... మెల్లగా పైకి పొంగుతోన్న జాబిల్లి నవ్వు మొహం... శ్రీమన్నారాయణలో స్పష్టాతిస్పష్టంగా సందేహావలయం. "ఆ పొరుగింటి ముసలమ్మ తను డాక్టరు దగ్గరకు వెళ్ళాననీ, ఇంకా రావడంలేదనీ, పొట్టి జాకుమనిషి అనీ విసుక్కుంటుంటుంది గామోసు! పిచ్చిది. ఇంతకూ లక్ష్మికి సుఖప్రసవమయిందా? ఏమో, ఆ ఆదిశంకరుడే వున్నాడు...తన కుటుంబం, తన నాన్నగారి కాలంలో అనుభవించిన వైభవాన్ని

మాత్రమే ఎరిగివున్న శంకరంగారు, ఈనాటి తన బీదరికాన్నీ, హైన్యాన్నీ చూచి, అన్యథా భావించరు కదా!"

ఇంటిముంగిటవరకూ వచ్చి, అక్కడ నెలకొన్న ప్రశాంతతను చూచి, ఆశ్చర్యంతో శ్రీమన్నారాయణ తనను తాను మర్చిపోయాడు. సుస్వరయుతమైన, సుమధురమైన సంగీతం వినిపించి, వినిపించి, అనాదియైన శూన్యత్వంలో అలముకున్న ప్రశాంతిలాంటి ప్రశాంతి యది.

వీళ్ళను చూడగానే లోపలవున్న ఆ ముసలమ్మ ఖల్లు ఖల్లుమని నవ్వుకుంటూ బయటికి వచ్చింది. "అదృష్టవంతుడివి బాబూ. అంతా సవ్యంగా జరిగింది. ఆ రామయ్య తండ్రి మనపాలిట వున్నాడు. బంగారు బొమ్మ. చిదిమి దీపం పెట్టుకోవచ్చు. ఆడపిల్ల అంటే లక్ష్మీప్రదం నాయనా."

ఆమె మాటలు అతనికి వినిపించడం మానివేశాయి. తనవెంట ఒక అతిథి వున్నాడన్న సంగతే మర్చిపోయాడు. సర్వప్రపంచమూ పరమేశ్వరీరూపమైన ఒక బాలికగా అతనికి కనిపించసాగింది. "లక్ష్మీ!" అంటూ ఒక వెర్రి ఆనందంలో, ఒక పిచ్చి తన్మయత్వంతో లోపలకు పరుగెత్తాడు.

లోకకళ్యాణార్థం తపస్సు చేసి చేసి, లబ్ధఫల అయి, ప్రసన్నయైన దేవతాస్వరూపంలా మంచానికి ఒక ప్రక్కగా లక్ష్మి. ఆమె గుండెల్లోకి చొచ్చుకుని, ఆమె మాతృత్వాన్ని పిలుస్తూ వెచ్చగా, తియ్యగా, కాంతిగా, అద్దాల్లో వో బిడ్డ. ఆ బిడ్డ నవ్వుతోంది. అంతలోనే ఏడుపు. ఆ బిడ్డ కదులుతోంది. అంతలోనే నిశ్చలత. "లక్ష్మీ!" అంటూ అతను ప్రేమగా, అభిమానంగా పిలిచాడు. ఆ అలసిన కనురెప్పలు, మత్తుగా విచ్చుకొన్నవి. ఇంతలోనే, "నారాయణగారూ" అంటూ బయటినుంచి ఎవరో పిలిచారు. సాగుతూ, సాగుతూ వున్న సత్కావ్యపఠనం హఠాత్తుగా ఆగిపోయినట్లయి, అతను బయటికి రావలసివచ్చింది.

బయట అతని స్నేహితుడు బ్రహ్మావధాని. "క్షమించాలోయ్! నిన్న సాయంకాలం నువ్వడిగితే ఇయ్యలేకపోయాను. ఇప్పుడే కుబేరుడు తెచ్చి యిచ్చాడు. ఇదిగో పాతిక."

శ్రీమన్నారాయణకు అంతా ఓ కలగా వుంది. కలలో కల ఈ ప్రపంచం సమస్తమూ. తను నిన్న సాయంకాలం వెళ్ళి యాచించనివాడు లేడు. ఆ మిత్రులనుకొన్నవారు నిస్సహాయతను ప్రకటించారు. ఈ హఠాత్సంఘటన... "వద్దోయ్," అని చెప్పాలనుకొన్నాడు. మళ్ళీ బ్రహ్మావధానే "వస్తానోయ్. పనుంది," అంటూ జవాబుకైనా ఆశించకుండా, ఆ పాతిక రూపాయలూ, అతని చేతిలో పెట్టి, గుప్పిట మూసి వెళ్ళిపోయాడు.

శ్రీమన్నారాయణకు అంతా అగమ్యమై ఆ పుట్టిన బిడ్డవేపు చూస్తున్నాడు. అన్నీ తెలిసిన దేవుళ్లాంటి ఏమీ తెలియని ఆ పసికందు కళ్ళుమూసుకుని నవ్వుతోంది. అప్రయత్నంగానే అతను డబ్బును జేబులో పెట్టుకున్నాడు.

ఎక్కడో వో కోకిలమ్మ కుహూ కుహూ మంటున్నది... జోలపాట ఒకటి జోకొడుతున్నది... ప్రకృతి యావత్తూ ఊయెల లూగుతోన్న ఊయెలవంటి ఆ జాబిల్లి వెల్లువలో పసిపాపయై కన్నుమలపకనే పాలకోస మేడుస్తున్నది.

శ్రీమన్నారాయణకు వున్నట్టుండి శంకరంగారు జ్ఞాపకానికి వచ్చారు. "అయ్యయ్యో! ఎంతటి మూర్ఖుణ్నయ్యాను!" అని బహుకించబడ్డాడు. "వారిని అక్కడే నిలబెట్టాను" అనుకొని వాకిట్లోకి వచ్చాడు. ఆ ముసలమ్మ ఎదురై "వెళ్ళిపోయారు నాయనా, వారు ఎంత వుండమన్నా వుండకుండా. మరోసారి వస్తారట ఇదిగో ఈ నాలుగు మాత్రలూ మాత్రం వేయమన్నారు అమ్మాయికి. ఇంక పథ్యమేమీ అక్కరలేదట. పిల్లకు కళ్యాణి అని పేరు పెట్టమన్నారు," అన్నది.

అక్కడికీ ఆ మాటలమీద నమ్మకం చాలక అతను వీధి చివరదాకా వెళ్లాడు. పైనుంచి పడుతోన్న మారేడు చెట్టునీడ, దేవతాసర్పంలా ముందుకు ప్రాకుతోంది. గోదావరి మీదనుంచి వస్తోన్న చల్లని గాలి, జీవుడు మాయామోహితుడై ఆటలాడుకున్నట్టుగా, అటు యిటు తిరుగుతోంది. ప్రక్కనే ఈశ్వరాలయంముందు పాలవాళ్లు గోక్షీరం పితుకుతున్న చప్పుళ్ళు...

అతను ఇంటికి తిరిగివచ్చాడు. వరండాలో వో మూలగా, సమస్త వస్తు సంభారమూ పెట్టబడివుంది. "ఇదేమిటి?" అన్నాడు లోపలినుంచి వస్తున్న ముసలమ్మను ఉద్దేశించి, ఇంకా ఆశ్చర్యంలోనుంచి పూర్తిగా తేరుకోకుండానే.

"నిన్న సాహుకారుతో నువు చెప్పావుట కదూ, ఇంట్లో బియ్యం నిండుకున్నాయనీ, ఉప్పు పప్పూ అన్నీ పంపించమనీ."

"అవును. నేను వెళ్లేసరికే చీకటిపడింది. నన్ను చూచేసరికే మొహంచాట్చుకున్నాడు. నేను ఫలానా, ఫలానా కావాలనే సరికి జవాబే చెప్పలేదు. కొంచెంసేపు వూరుకుని "రేపొద్దున్న చూద్దాంలెండి. అన్నాడు కంటుగా."

"ఇదిగో! ఇప్పుడు స్వయానా తనే పట్టుకొచ్చాడు. నువు లేకపోవడంచూసి ఎంతగానో నొచ్చుకున్నాడు."

శ్రీమన్నారాయణకు అనిర్వచనీయమైనది అర్థమైనట్లనిపించింది. "లక్ష్మీ!" అన్నాడు ఆ పురిటిమంచం దగ్గరకు చేరి. లక్ష్మికళ్ళలో వెలుగు, సంతృప్తి, ఏదో గర్వం. "అమ్మాయిని చూశారా?" అన్నది ఆ పసిబుడ్డను దగ్గరకు పొదువుకుంటూ. "ఎవర్ని? కళ్యాణినా? మనం దానిని చూడడమేమిటి? అదే మనని చూడాలికాని" లక్ష్మికి మాటలు అర్థంకాలేదు. భర్త యేదో పరాచికమాడుతున్నాడనుకుని, పేలవంగా నవ్వి వూరుకొంది. ★


లంకెబిందెలు
బొమ్మల కథ - 2
వెళ్ళకు రాజూ! - నీకు తెలీదు - వాడు పెద్ద మాంత్రికుడు
ఓం-హ్రాం హ్రీం - చెప్పూ - మీ ముత్తాత తాత అపుడేం చేశాడు!
చెప్పండి బాబూ - ఎక్కడో చెప్పండి - మీకు పూజచేస్తాం గొర్రె పోతుని బలేస్తాం -
ఆగండి! స్టాపిట్
నువ్విక్కడినుంచి పారిపో అమ్మాయి - త్వరగా -
ఇంతలో రాజునించున్న చోట పిడుగు పడింది పెద్దవాన మొదలెట్టింది -
ఆ వెలుగుకి - దూరంగా వున్న రెడ్డి కళ్ళు చీకట్లు కమ్మాయి అతను తేరుకుని చూసేటప్పటికి - ఎదురుగుండా ఎవ్వరూ లేరు!

అన్వేషణ

పోతుకూచి సాంబశివరావు

(గతవారం తరువాయి)

"మిత్రమా...పూర్వం రాక్షసులు, దేవతలు కలిసి సముద్రమథనం చేసినప్పుడు అమృతమనే వస్తువు పుట్టింది...విన్నావా ఆకథ...ఆ అమృతమే యిది...!" గ్లాసులో మిగిలినది ఒకగుక్కలో త్రాగేశాడు చక్రవర్తి.

చక్రవర్తి హాస్యం శివరాంకు మత్తులో గిలిగింతలు పెట్టి, పకపక నవ్వుతూనవ్వాడు.

"ఫరవాలేదు ... మన ధోరణిలోకి వచ్చాడు!"

"ఎందుకు రాడు...మహాత్ములై నావస్తారు!" రాజారావు మాటకు చక్రవర్తి తాళంవేశాడు.

తాంబులాలు వేసుకుని, మార్కోపోలో సిగరెట్లు త్రాగుతూ పబ్లిక్ గార్డెన్సులో పిచ్చాపాటి కబుర్లతో గంటసేపు గడిపారు ముగ్గురూ.

శివరాంకు నిషా తగ్గినట్లయ్యింది కొద్దిగా. సెలవు తీసుకుంటానంటూ లేచాడు.

"వెళ్ళిపోతావా...నన్ను విడిచి...ప్రియతమా...రేపువచ్చెయ్యి మా యింటికి!" జాలి ముఖంతో నవ్వాడు చక్రవర్తి.

గృహోన్ముఖుడైయాడు శివరాం. ఆ మత్తు ద్రావకంలో పరుగిడే ఆలోచనలు, గిలిగింతలుపెట్టే శరీరంలోని వెచ్చదనం, సడలిపోయే నరాల బిగింపు, నొప్పులు, ఒక విధంగా శారీరకంగా హాయి అనిపించింది శివరాంకు.

ఇల్లు చేరేటప్పటికి రాత్రి పదిగంటలయింది. నిద్రపోతున్న బ్రహ్మయ్యగారు తలుపుచప్పుడికి మెళుకువచ్చి లేచి తలుపు తీసిమళ్ళీ పడుకున్నారు. కొంగు పరుచుకుని, విద్యుద్దీపాల కాంతిలో మగత నిద్రలో పడుం వాల్చిన సుభద్రమ్మ లేచి కొడుకుకు భోజనం ఏర్పాట్లు చేసింది. రుచికరమైన తల్లి భోజనంలో, శరీర అలసట తగ్గినత్తులో నిర్విచారంగా హాయిగా సుషుప్తిమలో మునిగిపోయాడు శివరాం.

రాజా ప్రొద్దున విశపంక్తిని కూర్చున్నదుప్పు తప్ప, ఆఫీసు దినాలలో శివరాంకు ఏమీ తీరిక దొరకటంలేదు బ్రహ్మయ్యగారితో మాట్లాడ్డానికి. నగరం వచ్చాక ఒక ఆదివారం వీలు చేసుకుని తాతయ్యను, తల్లిని టాక్సీమీద త్రిప్పి, నగరము నగరంలోని ముఖ్యమైన అందమైన ప్రదేశాలు చూపించాడు శివరాం. రాత్రి శివరాం ఇంటికి వచ్చేటప్పటికి బ్రహ్మయ్యగారు నిద్రలో మునిగి ఉంటారు. మళ్ళీ ఏ సెలవు దినం నాడో విరామంగా యిద్దరూ మాట్లాడు కోవడం జరిగేది.

నాటకాలల్లో, క్లబ్బుల్లో, గ్రంథాలయాల్లో సభల్లో కాలం గడిపే శివరాంకు కార్యక్రమాలు పెరిగి తీరిక కూడా తగ్గిపోయింది. ఇంటిలో ఒక క్షణమైనా ఉండని శివరాంమీద బ్రహ్మయ్యగారికి కొంత విసుగు కూడా కలిగింది. ఇంట్లోకి సరకులు తేవడం దాసీదానికి నియోగించాడు శివరాం. తన తీరిక గడపడం కష్టంగా ఉందని బ్రహ్మయ్యగారే స్వయంగా యింటి పనులన్నీ చూసుకోసాగారు.

పేరిశాస్త్రి బ్రహ్మయ్యగారి పరిచయం చేసుకున్నాడు. మిగిలిన ఒక్క మనుమడి పెళ్ళి త్వరగా చేయించి బూరెముక్క పెట్టించమని వేధిస్తూ నిత్యమూ సంబంధాల జాబితా వల్లించేవాడు పేరిశాస్త్రి. బ్రహ్మయ్యగారు సగం విని, సగం వినక, నచ్చినవి శివరాంకు చెప్పి, సుభద్రమ్మతో సంప్రదించి, బలవంతంగా ఒక్కొక్కసారి శివరాంకు ఏదో సంబంధము చూసినా, శివరాం చివరకు నచ్చలేదనే పెళ్ళి కొడుకు "వీటో" ఉపయోగించి సమస్యను ప్రక్కకు నెట్టేసేవాడు. ఎన్ని సంబంధాలు వస్తున్నా తిరగ్గొట్టే కొడుకు ప్రవర్తన సుభద్రమ్మకు నచ్చలేదు. అసహనంగా సంచలించింది. ఏదో సంబంధం నిశ్చయించమని బతిమలాడింది.

శివరాంకు యింటికి వస్తే పెళ్ళిగొడవ, పేరిశాస్త్రి దర్శనము తప్పక పోవడంతో నాటక కార్యక్రమాలు పెంచుకున్నాడు మరికొంత. పరమహంస నాటకాల్లో ప్రముఖ పాత్ర వహిస్తూ తోడ్పడుతున్న శివరాంను తన నాటక సంస్థలో చేరమని కోరినట్లయితే అతనికి ఒక ఆధారం తగ్గి పరపతిపోయినప్పుడు రాణినికూడా క్రమంగా తన సంస్థలోకి బెట్టుమీద చివరికి తీసుకోవచ్చునని యుక్తిపన్నాడు కృష్ణమూర్తి. అతను అడగగానే ఒప్పుకున్నాడు శివరాం అతని సంస్థలో పని చేస్తానని. సరళసంగీత సభలతో జిల్లాలుకూడా పర్యటిస్తూ బాగా ధనార్జన చేస్తున్న పరమహంస చాలాకాలం నగరంలో ఉండడని శివరాం ఊహించాడు. కృష్ణమూర్తి ఆహ్వానం తనకు సమయోచితమైందని సంతోషించాడు.

నవయువకమండలి నాటకాల్లో, గంధర్వ నాటక సంస్థ "వికారం" ప్రదర్శనలో, పరమహంసతో జంటనటుడి పోజుల్లో రంగస్థలంమీద ఉభయనగరాల్లో తరుచు కనిపిస్తున్న శివరాం నటకుడిగా బాగా పేరు పొందాడు. అతని నటనా కౌశలం చూసిన నగరప్రముఖులు ప్రశంసించారు. తాము నడిపే ఇతర సాంస్కృతిక ఉత్సవాలలో శివరాం సహాయం అపేక్షిస్తే స్వయంగా తానొక నాటకబృందం కొందరి క్రొత్త స్నేహితులను కూడగట్టుకుని తయారుచేసి, ప్రదర్శనలిచ్చేవాడు శివరాం. తీరిక దొరికినప్పుడు చిత్రలేఖనంతో కాలం గడిపేవాడు. తెచ్చిన జీతంలో సగంపైగా వీధిలోని కార్యక్రమాలకు, బొమ్మలకు ఖర్చుచేసే శివరాం ప్రవర్తన బ్రహ్మయ్యగారికి నచ్చలేదు. ఉద్యోగ సంపాదన తర్వాత ఎప్పటికైనా నాల్గురాళ్ళు పోగుచేసుకుని, ఒక గృహస్థుడై మనిమనుమలకని, కుటుంబంతో కలకలలాడవలసిన శివరాం ప్రయోజనంలేని ప్రజాకార్యక్రమాలపేర జీవితమంతా నిరుపయోగం చేసుకుంటున్నాడు

కారు డ్రైవ్ చేస్తూ ప్రియుడు ప్రేయసితో: 'క్షణక్షణానికీ ని అందం నాకు మత్తెక్కిస్తోంది. నా హృదయం బరువెక్కిపోతోంది. ఇది దేనికి గుర్తో తెలుసునా?'

ప్రేయసి: 'ఆహా! ఉన్నట్టుండి బోల్తా కొట్టడానికీ-సున్నంలోకి ఎముక లేకుండా పోవడానికీని.'

అన్వేషణ

అని చిరాకు పడ్డాడు బ్రహ్మయ్యగారు.

కృష్ణమూర్తి రిక్షాలో కనిపించేదు బషీర్ భాగ్ చౌరాస్తాలో శివరాం సాయంత్రం ఆఫీసునుంచి మెల్లిగా నడిచివస్తూంటే. ఏవో నాటక విషయాలు సంభాషణలో దొర్లాయి.

"రాణినికూడ మన నాటకాల్లో వేషం వెయ్యమనండీ!" అన్నాడు శివరాం యథాలాపంగా.

"రాణీ ... ఎవరు ... పరమహంసతో నాటకాలు వేస్తుంది.....ఆపిల్లా......చాలు చాలు!"

ముఖం చిట్లించాడు కృష్ణమూర్తి.

'ఏం? అలా అన్నావు?" నవ్వాడు శివరాం.

'ఆ అమ్మాయి విశ్వాసఘాతకురాలోయ్! అసలు యీ నగరంలో పేరూ ఊరూ లేని పరిస్థితుల్లో నటన నేర్పి ఒక నటీమణిని చేసి, పేరు ప్రఖ్యాతులు కలగజేస్తే ఆ విశ్వాసం మరిచిపోయి, మన నాటక సంస్థను వదిలి ఎవడో ...దూరంనుంచి వస్తే, డబ్బుబాగా యిస్తున్నాడని వాడితో నాటకాలు వేయడమా?" కృష్ణమూర్తి క్రుద్ధుడై పళ్ళు పటపట కొరికాడు.

కృష్ణమూర్తితో యింక ఆ విషయం కదపకూడదనుకుని మానేశాడు శివరాం. నాటకసంస్థ ఆదాయ వ్యయపట్టిక చర్చించడానికి సర్వసభ్య సమావేశం వచ్చే ఆదివారం తనఇంట్లో జరుగుతుందని భావికార్యక్రమాలు కొన్ని నిర్ణయించుకోవాలి కనుక, తప్పక సమావేశానికి రావలసిందని కోరాడు కృష్ణమూర్తి సెలవు తీసుకుంటూ.

శివరాంకు రాణిగురించి విన్న సంగతులు క్రొత్తగా తోచాయి. ఇంతవరకు పరమహంసదగ్గర రాణి డబ్బుపుచ్చుకుంటున్నట్లు శివరాంకు తెలియదు. నాటకాల పరదాలో నాటకరంగం ప్రవేశించిన దనుకున్నాడు. కృష్ణమూర్తికి రాణికి పరిచయమున్నట్లైనా ఒకరోజూ రాణి తనకు చెప్పనేలేదు. ఎంత సన్నిహితంగా కనిపించినా రాణిలో తాను ఎరగని సంగతులు ఎన్నో ఉన్నాయనుకున్నాడు శివరాం.

సుల్తాన్ బజారులో బట్టల షాపులో పంట్లాం గుడ్డకొని, దర్జీవాని షాపులోకి నడిచాడు ఒకసాయంత్రం. షాపు ముందు భాగంలో వార్నీసు పూసిన నున్నని గుండ్రని పెద్దమేజాబల్ల, చుట్టూ అద్దాలు, క్రొత్తసూటుల్లో తొడుక్కుని షోగ్గా నడుస్తున్న యువకుల ఫోటోలు, రకరకాల గౌనుల్లో నీటుగా నడుస్తున్న అమ్మాయిల

బొమ్మలు దుకాణం గోడకు తగిలించి ఉన్నాయి. రాణి కుర్చీలోంచి గబుక్కున లేచింది శివరాంను చూసి నమస్కరిస్తూ.

'ఇలా వచ్చారేమిటి?' చనువుగా పది మందిలోను ప్రశ్నించింది.

ఆమెతో మాటాడడానికి కొంచెం మొదట జంకినా, మర్యాదకు సమాధాన మిచ్చాడు. తినపంట్లాం కుట్టించుకోడానికి వచ్చానని.

'వినండీ! మీతో ఒకముఖ్య విషయం చెప్పాలి!' రాణి మెల్లిగా శివరాంతో చెవిలో నసిగింది.

"మళ్ళీ వేలాకోళమా?" శివరాం పూర్వపు సంగతి జ్ఞప్తికి దెచ్చాడు.

"ఒట్టు!" బలవంతంగా శివరాం చెయ్యి లాక్కొని శివరాం చెయ్యి పట్టుకుంది రాణి.

వారి చనువు సంభాషణ వింటూ దర్జీ వాడు కత్తిరించే బట్టలు అట్లాగేవుంచి, కళ్ళ జోడులోంచి సునిశితంగా సొగసుగా చూశాడు రణివైపు.

తయారయిందని రవిక తెచ్చియిచ్చాడు రెండవ గదిలో మిషను కుడుతున్న మనిషి. తినపంట్లాంకొలతలు దర్జీవాడికిచ్చాడు. మర్యాదకు, హోదాకు, రాణి రవికబిల్లు శివరాం చెల్లించాడు. శివరాం ప్రవర్తన చూసిన దర్జీవాడు యువక ప్రేమికులను కుంటూ కులుకుతూ నవ్వుకున్నాడు లోలోపల.

రాణీ, శివరాం, ఇరానీ హోటల్లోని చెక్కల గదిలోకి నడిచారు. తలుపు మూయబడింది. శివరాం బిస్కట్లు కాఫీ తెమ్మని ఆర్డరిచ్చాడు.

"పరమహంస అదృశ్యుడయ్యాడండీ!"

కళ్ళు పెద్దవిచేసి, ఒగరుస్తూ, అమాయకంగా, భయంగా, మాటలు జార్చింది రాణి.

"ఎక్కడికి...ఎప్పుడు?" శివరాం ఆశ్చర్యంతో బల్లగుద్దాడు.

"ఏమో...ఒకరోజు సాయంత్రం బయటి జిల్లాలలో ఏవో ప్రదర్శనాలున్నాయి... ఒకవారంరోజుల్లో మళ్ళీ వస్తానంటూ...... హోటలు గదికి తాళంవేసి వెళ్ళాడుట... మూడు వారాలు గడిచినా తిరిగిరాలేదు... ఆ హోటలువాడు అతని రాకపోకలు తెలుసునా అని మాయింటికి వచ్చాడు...నాకు భయంవేసింది ... హోటలుకు మూడువందల రూపాయలు చెల్లించాలిట......ఆ పాటలు పాడే అమ్మాయి, సరళను, లేవదీసుకు పోయాడని పుకారు......ఏమిటో అంతా చికాకుగా ఉందండి ... ఆయనతో తిరిగిన స్నేహితులం మనమని అప్పులవాళ్ళు, పోలీసులు మనవెంట బడరుగదా?...రాణికి చెమటలు పోశాయి. కంగారుగా గబగబా మంచినీళ్ళు త్రాగింది.

'మరేం ఫరవాలేదు ... ఏమన్నా జరిగితే నాకు చెప్పు ... నేను చూసుకుంటా తక్కిన సంగతి!" మగధీరుడిలా ఆ సమయంలో అభయం యివ్వడం తనధర్మం అనుకున్నాడు శివరాం.

'నిష్క్రమణ' అనే క్రొత్త నాటకం రిహార్సల్సు వేయించాలని నిశ్చయించి, నటకులనంతా సమావేశ పరిచాడు కృష్ణమూర్తి. శివరాం వేళకు సమావేశానికి హాజరయ్యాడు. రాణి ఎదురుగావచ్చి లేచి వినయంగా నమస్కరించింది. కృష్ణమూర్తి రాణిపై కోపముగా చూశాడు. రాణి అక్కడికి ఎలా వచ్చిందో శివరాంకు అర్థంకాలేదు. బహుశా పాతస్నేహం మళ్ళీ బలపరుచుకుని ఉంటవచ్చు వారిద్దరూ అనుకున్నాడు శివరాం.

పరమహంస నగరంనుంచి నిష్క్రమించడంలో కృష్ణమూర్తి నాటకరంగ కార్యక్రమాలకు చాలావరకు పెద్ద అటంక మొకటి తప్పిపోయింది. నాటకాల అభిరుచిగల ప్రేక్షకజనంలో సగంపైగా క్రొత్తగా వచ్చిన పరమహంస ప్రదర్శనలకు ఎగబ్రాకడమువల్ల కృష్ణమూర్తి వేసిన నాటకాలకు రాబడి తగ్గిపోయింది. మళ్ళీ మంచిరోజులు వచ్చాయని సంతోషించాడు కృష్ణమూర్తి.

"నిష్క్రమణ"కు పాత్రధారులు ఎన్నుకోబడ్డారు. హుస్సేను అలీ, జగదీశ్వర్ ఆచారి, శ్రీనివాసు, రామారావు, వనజా రాణి, శివరాం................

అమోఘమైన నటకులతో అద్భుతమైన నాటకం—కృష్ణమూర్తి దర్శకత్వం...కరపత్రాలు అచ్చుపడి నగరంలో వెదజల్లబడ్డాయి. 'నిష్క్రమణ' నాటకం పుష్కలమైన ప్రచారం పొందింది.

రిహార్సల్సులో నటకులంతా యధాలాపం అల్లరి మానలేదు. తనకు తెలిసినా తెలియక పోయినా దర్శకుడిగా తన విలువైన సలహాలు అందజేయాలని కృష్ణమూర్తి తాపత్రయపడ్డాడు. వినీవినపట్లు నటకులంతా తమకు తోచిన విధంగా నటించసాగారు.

'రాణీ! యీ సన్నివేశంలో నువ్వొక పాటపాడాలి!" దర్శకుడు తనకు తట్టిన మెఱపులాంటి యుక్తి తెలియపరిచాడు.

'నాకు పాటలు బాగా రావండి!'

'వచ్చినట్లుగానే పాడు...వినాలి!" దర్శకుడి పూర్తిహోదా పుంజుకుని తీవ్ర వదనం దాల్చాడు కృష్ణమూర్తి.

వనజ, రాణి, కాస్సేపు స్త్రీ సహజమైన సిగ్గు బిడియాలతో గుసగుసలాడుకున్నారు.

'నే పాడనాండీ!' అంది వనజ.

'ఆ పాత్ర నీది కాదుగా!' కసిరాడు కృష్ణమూర్తి.

రాణి బలవంతంమీద పాడింది.

నటకులంతా ముఖాలు ప్రక్కకు తిప్పుకుని ఆముదం త్రాగినట్లు ముఖం చిట్లించారు.

కృష్ణమూర్తి నిరాశగా నిట్టూర్చాడు.

'పాటలురావు, నటనరాదు!' కృష్ణమూర్తి నీల్గాడు.

'తాముస్వయన నృత్యం బాగా నేర్చుకున్నానండి స్కూల్లో!" రాణి నృత్యభంగిమలో స్కూలులోని పిల్లలా, మేష్టారిముందు చూపే భయభక్తులతో లేచి నిలుచుని హాస్యంగా సమాధానమిచ్చింది.

'రాణీ! నువ్వు నాటకాలనుంచి విరమించడం మంచిది. మొదటలో నాదగ్గరకు ఎలావచ్చావో అలాగే ఉన్నావు...ఇంతకాలం పరమహంస దగ్గర ఏంనేర్చుకున్నావు?...పైగా నేర్చిన నటనకూడా పాడుచేసుకున్నావు!...మనుష్యులు విలువలు అర్థంచేసుకోలేరు!" కృష్ణమూర్తి యీసాకుమీద మనస్సులోని అక్కసువెళ్ళబుచ్చుకున్నాడు.

ఇక్కడి నటకుల్లో నాకంటె ఎవరు బాగానటిస్తున్నారు.....ఛాలెంజి! రాణి ఠీవిగా హాస్యంగా లేచినిలుచుని సవాలు చేసింది.

"హియర్! హియర్! భీమారావు కరతాళధ్వనులు చేశాడు.

హుస్సేన్ అలీ. ఆడదాని ఛాలెంజి ఎదుర్కొనే మగధీరులెవరా?" అని గేయం పాడాడు.

ఈకాలంలో ఆడవాళ్ళమాటకు ఎదురు చెప్పలేము, శ్రీనివాసు ఘోషించాడు.

'ఊఁ. నానటనతో రాణికి పోటీగా నిలబడతా!...జగదీశ్వర్ మూతి చిన్నదిచేసి కాళ్ళు ఎగరేసుకుంటూ ముందునిలబడ్డాడు.

కృష్ణమూర్తికి యీ అనవసర హాస్యం చూచి చికాకుకలిగింది.

'మీరెవ్వరూ నటనవృద్ధి చేసుకోవటం లేదు. ఇటువంటివాళ్ళతో నాటకం వెయ్యడం వేయించడం నాతప్పు'! గట్టిగా అరచాడు కృష్ణమూర్తి.

అందరూ నిశ్శబ్దం వహించారు. 'రాణీ నువ్వు పాటలుపాడకు...ప్రేక్షకులు భయపడగలరు' కృష్ణమూర్తి శాసించాడు.

'పోనీ ఆమెబదులు తెరవెనక నుంచి వనజను పాడమనండి!' భీమారావు వయ్యారంగా సిగ్గుగా త్రిప్పుకున్నాడు.

'నేను తెరప్రక్కనుంచి హార్మోనియం వాయిస్తా!' జగదీశ్వర్ పలికాడు.

ఆచారి కోపంగా తీవ్రమైపోయాడు. శివరాం మౌనంగా అంతా తిలకిస్తున్నాడు. కృష్ణమూర్తి మాటలు ఎవరూ వినేలాలేరు. వచ్చిన నటీమణులను నవ్వించడానికి ఏదో హాస్యం మాట్లాడాలనుకునే వాళ్ళే నటకులంతా అందరిని మందలించి, రిహార్సల్ మళ్ళీ మొదలు పెట్టాడు కృష్ణమూర్తి. మళ్ళీ నటకులంతా ఏదో అల్లరి చెయ్యడమే గాని సరిగా నటించడం మానేశారు. రాణి నవ్వులు ఆపుకోలేక పోయింది.

(38 వ పేజీ చూడుడు)

ం స్టూడియో ప్రాంతం—
ఁగమిస్తున్న కాలపురుషుని అడుగుల
ల గోడ గడియారం టకటకలాడు
. పదిసార్లు కొక్కిన సూర్యుని విజయ
ంగా అది పన్నెండు గంటలు కొట్టింది.
క విరామం లేకుండా అంత వరకూ
ంగ్ లో పాల్గొన్న సాంకేతి కులంతా
నికి లేచారు. ప్రక్కగదిలో అకస్మా
మనిషి మాటలు, కీచేలు మాటలు,
నవ్వులూ, ఏవో కబుర్లూ వినిపిస్తు
ను.

న్ రూంలో అంతా డిన్నర్ టేబుల్
సిద్ధంగా కూర్చున్నారు సంగీత
కు రఘురాక నిరీక్షిస్తూ. కంచాలలో
లు వేడిగా పొగలు కక్కు
యి. ఉదయంనుంచీ కంఠ శోషపడి
ంగ్ లో పరిశ్రమించిన రఘూ ముఖం
తో మీద కిరీటంలా కనుపించిన కదుపుతు

కుంటూ యథాలాపంగా లంచ్ రూమ్ లోకి ప్రవేశించాడు.

ఆ వేళ అలౌకిక రసనిర్ఝరానందంకూర్చే ట్యూనులో సంగీతరచన చేసిన రఘూను చూడగానే కూర్చున్న వారంతా ముందే నిర్ణయించుకున్న ప్రకారం కరతాళ ధ్వనులు చేశారు. హార్దికంగా ఒక నవ్వుతో అభినందన స్వీకరిస్తూ టేబుల్ దగ్గర ఆసీనుడైనాడు రఘూ.

'మీరు కూర్చోక పోయారూ నాకోసం చూస్తున్నారా' అన్నాడు రఘూ.

"కూర్చునే ఉన్నాం గానీ మీరు కూర్చోందే ముందు శ్రమపడి ఉన్నారు" అన్నాడు తెరకవి.

అంతా కబుర్లు చెప్పుతుంటూ భోజనానికి ఉపక్రమించారు.



రఘూ ప్రఖ్యాత సంగీతదర్శకుడు. సంగీతం అతని నిరంతర తపస్సు. ఆసాధనలో అతని శరీరారోగ్యం దెబ్బతిన్నది. అతను నీరసించిపోయాడు. ఆసంగతి నేపథ్యగాయని రాగిణి తెలియజెప్పిందాకా అతనికి తెలియనేలేదు. అంతవరకూ ఆమెలో నేపథ్యగీతంలా ఉండిపోయిన మనోభావం అతను అర్థం చేసుకున్నాడు. అతని జీవితసంగీతంలో తన అనురాగం కూడా మేళవించుకోవాలని ఆమెకలలుకన్నది.

పెద్ద కథ

ఎన్ని ఊహలుగిర్రున తిరిగినా ఉన్నచోటనే ఉండే స్థబ్దునివలె సీలింగు పంకా అంటిపట్టుకొని గిర్రున తిరుగుతున్నది.

వడ్డన చేస్తున్న బాయ్‌ని పిలిచి ఇగుగో ఆయనకు ఐస్ వాటర్ తీసేసి మామూలు మంచినీళ్లు పెట్టు అన్నది ప్లేబాక్ గాయని రాగిణి రఘూ వైపు చూపిస్తూ.

కబుర్లు అతిజోరుగా సాగిపోతున్నాయి. తాను పాల్గొనడానికి చిహ్నంగా మధ్య మధ్య హాస్యోక్తులకు నిశ్శబ్దంగా నవ్వుతున్నది రాగిణి-తానై ఏమీ మాట్లాడటం లేదు.

యాదృచ్ఛికంగా డిన్నర్‌లో పాల్గొంటున్న హాస్యనటుడు చీటికి మాటికి చెణుకులు విసురుతున్నాడు. అంతా విరగబడి నవ్వుతున్నారు. అప్పుడోలేని తనం అచ్చంగా ప్రదర్శిస్తూ. హాస్యనటుడి గౌరవార్థం రఘూ కూడా అప్పుడప్పుడు నవ్వుతున్నాడు.

చాలా అలసిపోయి ఉన్నారు. నిదానంగా భోంచేసి మరీ లేవండి. కొంచెం రెస్టు తీసుకుని తర్వాతనే మళ్ళీ రెండోపాట రిహార్సల్ ప్రారంభించవచ్చు! అన్నాడు కులంలో తప్పబుట్టిన నిర్మాత. రఘూ అన్నం కచ్చాపచ్చాగా కలిపి తోసిపారేస్తున్నాడు. పొడి దగ్గు తెరలతో బొత్తిగా భోంచేయలేకపోతున్నాడు. ఈ గొడవలో ఇది గమనించిందల్లా ఒక్క రాగిణే.

'ఏం, మిస్టర్ రఘూ భోంచేయటం లేదు. సరిగా' ఆమె ఆదుర్దాగా ప్రశ్నించింది.

జవాబివ్వబోయిన రఘూకు పొరమారింది. తెంపుకు తెంపుకుని దగ్గు తెరలువచ్చాయి. కళ్ళలో గిర్రున నీళ్ళు తిరిగాయి. వెంటనే లేచి వెళ్ళి అవతలగదిలో వాష్ బేసిన్‌లో వాంతి చేసుకున్నాడు రఘూ.

ఇదంతా క్షణంలో జరిగింది. అంతా నిశ్శబ్దంగా చూస్తూ ఊరుకున్నారు. రాగిణి కళ్ళలో చివుక్కుమన్న హృదయం బరువుగా కనిపించింది. పచ్చిపుండైన మనస్సుతో నాలుగు మెతుకులు వంజుకున్నది తర్వాత నలుగురికోసమూ ఎలాగో.

ప్రక్కగదిలోంచి రఘూ దగ్గుతెరలు వినిపిస్తున్నాయి. ఆయన ఆరోగ్యం ఈమధ్య పూర్తిగా చెడిపోయిందన్నాడు ప్రక్కవాద్యం పద్మనాభం.

సంగీతం పాడుకుంటూ ఆరోగ్యం చెడగొట్టుకునే వాళ్ళను నేనెక్కడా చూడలేదన్నాడు హాస్యనటుడు.

'సంగీతమంటే చెణుకులు చెక్కడం. కోతలుకోయ్యడమూ కాదు బ్రదరూ' అన్నాడు మరోసంగీత సహాయకుడు.

నిర్మాత ఆదుర్దాగా కంచంలో చెయ్యికడిగేసి గదిలోకివచ్చి పడుకున్న రఘూను పలకరించాడు. తిరిగి బయటికివచ్చి 'ఇవాళ రిహార్సల్స్ అన్నీ రద్దు. ఆయనకు పూర్తి రెస్టు, డ్రైవర్ ఆయున్ని ఇంటిలో దిగబెట్టిరా' అని త్రిగుణీకృతంగా ప్రకటించాడు.

ఇంటికి వెళ్ళడానికి రఘూ లేచివచ్చాడు వరండాలోకి. మనిషి చాలా నీరసించి బడలికగా ఉన్నాడు. తేరకవి రఘూనుదుట చెయ్యి పెట్టిచూసి, వళ్ళు వెచ్చగా లేదుగాని— మరీ అంత చేటు నీకు పొక్కింపు బాగులేదు మిస్టర్' అంటూ నిర్మొహమాటంగా చుట్టముట్టేంచాడు

నిర్మాత ఎక్కిన ప్లిమత్ కారు నిర్లిప్తంగా కదలిపోయింది.

* * *

రాత్రి దాదాపు పది దాటుతుంది. మాంబళంలో కార్లు రోడ్లమీద వేగంగా దూసుకుపోతున్నాయి. తనగదిలో కూర్చున్న రఘూ వివిధ శ్రుతులలో వినిపిస్తున్న రకరకాల కారు హారన్‌లు వింటూ ఏదో ఆలోచనలో పడ్డాడు. మధ్య మధ్య హార్మోనియం మీట పదే పదే నొక్కుతూ ఏదో కొత్త ట్యూను కడుతున్న ధోరణిలో ఉన్నాడు. కలంతీసి పక్కనున్న నోట్ బుక్ లో ఏవో వ్రాసి అక్షరాలు గిలుకుతున్నాడు. కిటికీలోంచి చల్లని గాలులు జోరుగా వీస్తున్నాయి. గోడపై క్యాలెండరు కాగితాలు గాలికి రెపరెప కొట్టుకుంటున్నాయి.

గొంతు సకిలించుకుని చాలా క్రింది స్థాయిలో ఏదో ఆలపించ ప్రయత్నం చేస్తాడు. కాని దగ్గుతెరలు అడ్డువస్తున్నాయి హార్మోనియం పలికించుకుంటూ కృత్యాద్యవస్థలో ఉన్నాడు.

ఇంతలో తలుపు తట్టిన చప్పుడు రఘూకు వినిపించింది. 'ఎవరది' అని ప్రశ్నించాడు. జవాబు లేదు. గాలికి మోగిందనుకుని అతను లేవలేదు. మళ్ళీ తలుపు తట్టిన చప్పుడు.

రఘూ లేచివెళ్ళి తలుపు తీశాడు. ముందు చల్ల గాలి జోరుగా ఎగబోసుకుంది. తరువాత మిలమిలలాడే రెండు కళ్ళు—రాగిణి ప్రవేశించింది.

"ఏం రాగిణి ఇవాళ్టిప్పుడూ?" బొంగురు గొంతు సర్దుకుంటూ ఆశ్చర్యంగా అడిగాడు రఘూ.

లోపలికి వచ్చి చేరవేసిన తలుపుకు ఆనుకుని 'మీకేమైనా అంతరాయమేమో' అంటూ కనుకొలకుల్లోంచి చూస్తూ ప్రశ్నించింది రాగిణి.

ఆ ప్రశ్నకు నవ్వుకుంటూ 'సరేసరే లోపలికి దయచేయండి' అంటూ అడుగులు సాగించాడు రఘూ.

రాగిణి గది వాకిట్లోకి కాలు పెట్టగా గాలికి కొట్టుకువచ్చిన నోట్ బుక్ లో కాగితం ఆమె కాళ్ళకు తగిలింది. రఘూ పుస్తకం తిరగేసి ఏదో కంగారు పడుతున్నాడు. రాగిణి కాగితంతీసి చూసి మెల్లగా వెళ్లి అక్కడ వున్న టేబుల్ ను ఆనుకుని నుంచున్నది. 'రఘుబాబూ ఏమిటో వెతుకుతున్నారు. ఇదేనా చూడండి' అంటూ చేకందించింది.

'మై గాడ్. ఎక్కడ పోయిందా అ... చూస్తున్నా. నేను పారవేసుకున్న వన్నీ ... కియ్యడమేగా నీ పని. మొత్తానికి మంచి స... యానికివచ్చావు రాగిణీ—ఇదిగో ఈ కొ... రకం ట్యూను చూడు. నీ గొంతుతో ఒక్కసా... పాడు.'

'అంతా చిత్రంగా ఉండే స్వరకల్పన' అన్నది రాగిణి కాగితం చూస్తూ.

'అదీ రాగిణీ-ఒంటరిగా గదిలో కూర్చు... ఆలోచిస్తున్నాను. రకరకాల కారు హారన్... కిటికీలోంచి వినిపిస్తున్నాయి. ఒకటి 'సా' అంటూ దీర్ఘంగా తక్కువ స్థాయిలో అ...టుంది. ఊర్ధ్వ శ్రుతిలో మరొక కారు 'పా' అంటుంది. ఇలా ఒక పది పన్నెండు రకాల హారన్‌లు విన్నాను. అవన్నీ జతచేసి కళ్యాణి(ధీర)లో స్వరకల్పన చేశాను. కారు హార...లలో మాత్రం ఎంత సంగీతం ఉందో. చూ... తమాషా.'

రఘూ వైదుష్యానికి, నిరంతర సాధన... రాగిణి మనస్సులో జోహార్లు అర్పించుకుంది.

ఏదో హుషారుగా ఆలోచిస్తూ అంతలో అతను సిగరెట్ వెలిగించాడు—రాగిణి కొంచెం నిశ్చలంగా అతనివైపు చూచి తలవంచుకున్నది. రఘూ ఇది గమనించాడు.

'నాకు మీరొక మాట యివ్వాలి మిస్టర్ రఘూ' అన్నది ఆమె రఘూ కళ్ళల్లో సూటిగా చూస్తూ.

ఏమిటన్నట్టు కళ్ళతో ప్రశ్నించాడు రఘూ సిగరెట్ పొగ వదులుతూ.

'హృదయపూర్వకంగా మీకొక మాట చెప్పాలని వచ్చాను. వింటానంటే.'

'నీవేమాట చెప్పినా హృదయపూర్వకంగానే ఉంటుందని నాకు తెలుసు. త్వరగా చెప్పు' అన్నాడు రఘు.

'తప్పక మన్నిస్తానని చేతిలో చేయి వేయండి.'

రాగిణి చేతిలో చేయివేయించుకుని వ...

★ జీవనరాగం ★

స్పింది. "ఇవాళ నేనొకసారి మీతో చెప్పిన సంగతి జ్ఞాపకం ఉన్నయ్యా రఘుబాబూ! మీ ఆరోగ్యం చెడిపోతోందని, మీరు పొగ త్రాగడం పూర్తిగా మానెయ్యాలని కనీసం క్రమంగా అన్నా తగ్గించాలనీ చెప్పాను. అది మీరు నవ్వుతూ తేలిగ్గా తీసుకున్నారు. తరువాత కూడా యెన్నోసార్లు చెబుదామనుకొని, వీలు చిక్కక, బిడియపడి, మనసు నొచ్చుకుంటుందేమోనని చెప్పలేకపోతూవచ్చాను.

అయినా — తిలకువించిన భారం నెత్తిన పెట్టుకుని నిద్రాహారాలు లేకుండా ఏమిటి చెప్పండి? ఒకటా రెండా పన్నెండు పిక్చర్సుకు మ్యూజిక్ ఇవ్వటమంటే మాటలా. రాత్రింబగళ్ళు మీరి విధంగా ఎన్నాళ్ళు పరిశ్రమించగలుగుతారు. ఆలోచించండి రఘూ ఒక్క నిముషం! రెండు నెలల క్రితం మొదటిసారి మిమ్మల్ని చూశాను. ఇప్పుడు చూస్తున్నాను. అప్పటికీ ఇప్పటికీ మీ రెంత రూపుమారి పోయారో మీకు తెలుసా"

ఆమె కంఠం వణికింది. కన్నుల్లో పడుతున్న లైటు వెలుగు జరిగి కదలింది. పెదవి స్వల్పంగా విరిగింది.

రఘూ ఆమె మాట్లాడిన మాటలన్నీ పూర్తిగా విన్నాడు. మధ్య మధ్య ఆమె రుద్ధకంఠంలోని కదలికను అతను ఆలకించాడు కూడా. బిరబిగించిన తంత్రిపై ఉన్న శ్రుతిలాగినప్పుడు తెగిన ఫిడేలు తీగలా ఆమె గొంతులో చకితధ్వని కలిగి మాటలు మరి రాలేదు. అప్రయత్నంగా ఆమె కంటి రెప్పలు వాల్చింది. రెండు కన్నీటి కణాలు రాల్చింది. ఒరగా మొహం తిప్పుకుని కుర్చీ మీదకి వాలిపోయింది.

బరువుగా 'రాగిణీ — ఏమిటిది — పిచ్చి ఆవేశం నీపూను' అని మాత్రం అన్నాడు రఘూ. చేతిలో సిగరెట్‌ను కిటికీలోంచి అవతలకు విసిరాడు స్వలాభాపేక్షాపగునిలా.

మళ్ళీ అతనే అందుకుని 'నేనొక నిర్ణయానికి వచ్చాను రాగిణీ ఇలా చూడు' అన్నాడు.

ఆమె కళ్ళు తుడుచుకుని వెనుదిరిగి ఆశగా చూసింది. 'నేను కొన్నాళ్ళపాటు అలా పల్లె ప్రాంతాల్లో గాలికి తిరిగి రావాలనుకుంటున్నాను' ఆమె మొహం వికసించింది కనురెప్పలు విశాలంగా విచ్చుకున్నాయి.

'అవును రాగిణీ — నిజంగానే వెళదామనుకుంటున్నాను. అది కూడా వెంటనే — రేపే ప్రొడ్యూసర్సన్దరికీ లెటర్సు రాస్తాను. ఆరోగ్యం బాగులేదనీ, విశ్రాంతి కావాలని — కొన్నాళ్ళు దేశంతిరిగి రావాలని.

'ఏమిటంటున్నారు రఘూ......అప్రయత్నంగా అని క్షణంఆగి అయితేమరి ఎక్కడికెళ్ళాలనుకుంటున్నారు.' అడిగింది రాగిణి.

'ఇంకా ఏమీ అనుకోలేదు. పైగా నేను పల్లె ప్రాంతాలను గురించి విన్నవాణ్ణే కాని, కన్నవాణ్ణి కాను. చిన్నప్పటినుంచీ బొంబాయిలో పుట్టిపెరిగి, తర్వాత మద్రాసు రావడం కథ అంతా నీకు తెలిసిందే. మళ్ళీ చెప్పడం చర్వితచర్వణం. ఇక అసంతా మరో ఆలోచన. ఇంకా ఆలోకంలోకి

పోలేదు. అయితే ఎప్పుడు పరిగెడదామా అని, ఈ నాలోకం–అంటే మానవలోకంలోంచి–ఈ మనుష్యుల సమ్మర్దంలోంచి ఎప్పుడు పారిపోదామా అని ఉన్నది. ఒక్క హార్మోనియం, బట్టలూ, బెడ్డింగూ తప్ప జంఝాటం ఏమీ తీసుకు పోదల్చుకోలేదు. మరి తోడంటావా – అసలేవద్దు – హాయిగా ఒంటరిగా ప్రశాంతప్రపంచంలో ప్రవాసానికి పోతాను." అన్న రఘూ ఉపన్యాస ధోరణి అతురాలా రాగిణికి ఆనందతోరణమైంది. 'అయితే మీరు వెళ్లతగిన ప్రదేశం నేను చెబుతాను – చెప్పమంటారా' అంటూ రాగిణి ప్రశ్నించింది.

'అవశ్యం...అది నీ వంతే సుమా' అన్నాడు రఘు.

'నేను కాలేజీలో చదివేరోజుల్లో ఒకసారి విహారయాత్రగా మేం అంతా నాగార్జునకొండ వెళ్ళాం. బహుశః అప్పటినుంచే నేను జీవిస్తున్నానేమో. ఎవరైనా జీవితంలో ఒక్కసారి తరించాలంటే ఆ ఉత్తుంగ పర్వత శిఖరాలమీద క్షణం గడిపితే చాలు. మిసరీ – రఘూ.'

'పట్నాల్లోంచి పల్లెకు వెడుతున్న నేను మిస్టరీలోంచి ఇన్నోసెన్స్‌లోకి వెడుతున్నాను. కనుక నన్ను మిస్టర్ అనటం మానేయాలి. ఇహపోతే – ఆ సుందరసీమ నా ఆరోగ్యం సంతరించిపెట్టి, ఆ శిఖరాగ్రాలు నా సంగీత సాధనలో ఉన్నత సోపానాలకు చేర్చిన రోజున మళ్లీ మిమ్మల్ని చూస్తాను. అయితే ఈ నాలోకంలోంచి మాకొక్క కలసింది ఒక్కటుంది. అది తరచు నీ ఆరోగ్య విషయం. ఒకముక్క రాసి పడేస్తూ ఉండు ... ఇహ నాకు ఏం కావాలి నా సంగీతంలో నేను డోలలూగగలను. ప్రకృతి సంగీతంలో బ్రతుకు పండించుకోగలను. అంతా నిశ్చింత!'

ఆ మాటలకు ఆనందబాష్పాలేమో ఆమె కళ్లలో తళుక్కుమన్నాయి.

తరువాత కొన్ని క్షణాలు జోరుగాలి ఆకట్టుకుంది.

'రఘు బాబూ! మీలా ఎంతమంది నిశ్చింతగా ఉండగలరు చెప్పండి. ఒకవైపునుంచి ఆరోగ్యం పాడి ఆరిపోతున్నా, మీరు ఇంతైనా పట్టించుకున్నారా—మీకు మాత్రం మీ గురించి ఆలోచనే లేదు. అది మామూలు మానవమాత్రులకు సాధ్యమయ్యే విషయం కాదనుకుంటాను.

ఆమె మాటల్లో అర్థానికి మించి అధికంగా ఉన్న ఏదో భావానికి రఘూ తన్మయుడై క్షణం ఆలోచించి 'లేకేం రాగిణీ— నీవు న్యావుగా నన్ను గూర్చి ఆలోచించడానికి' అని ఆమె ముఖంవైపు ఉదాత్తంగా చూశాడు. ఆ చూపులో వెతకనక్కర లేకుండా ఏదో భావసంపద ఆమెకు కనిపించింది. హృదయం కొంచెం ఉద్విగ్నమైందేమో. ఆ మాటకు ఆమె చలించింది. మనస్సు చిరకాల మధురాభీష్టం సిద్ధించే చల్లని వేళ తొణికినట్లు తొణికింది; సిగ్గుతో అవనతముఖి అయింది. నిశ్శబ్దంగా ఇలా కొన్ని క్షణాలు గడిచాయి. ఎవరూ మాట్లాడలేదు. కిటికీలోంచి ఎగబోసుకుంటున్న చల్లగాలితో రఘూ గది కదుపునించుకుంటోంది. దూరాన కొయ్యతలుపులు వేస్తున్న మూస్తున్న చప్పుళ్లు వినిపిస్తున్నవి.

ఆమెలో ఆ నిశ్శబ్దవేళ మూర్తీభవించిన ఉదాత్త లజ్జావినమ్రత్వానికి, సంస్కార జ్యోతికి రఘుమనస్సులో అప్రయత్నంగా గౌరవం, ప్రేమ పెల్లుబికినాయి.

మళ్ళీ ప్రశ్నించాడు రఘూ.

'బదులు చెప్పవేం రాగిణీ – నీ సన్నది

ఎంత లాలిత్యము. ఎంత మృదుత్వము.
ఎంత తాజాయైన సువాసన!

కాష్మీర్ బొకె టాల్కమ్ పౌడరు వాడితే మీకు అటువంటి హాయినిస్తుంది!




మీరు వాడే ఫేసు పౌడరును మెరిసేలా చేసుకోండి. కాష్మీర్ బొకె టాల్కుసు కొంచెము పౌడరులో చల్లండి. కాష్మీర్ బొకెలో ఉన్న ఎక్కువ మృదువైన, మనోహరమైన తళతళ మీ పౌడరును మెరిసేలా చేస్తుంది!



పాపాయిని హాయిగా, సౌఖ్యముగా ఉండేలా చూడండి! కాష్మీర్ బొకె పౌడరు యితర ప్రత్యేకమైన బేబీ పౌడర్లంత మెత్తగానూ ఉంటుంది. దానిని రాస్తే మీ పాపాయి పువ్వులా తాజాగా ముద్దొస్తూంటుంది. ఈ పౌడరు మీకూ మీ పాపాయికి కూడ పవిత్రవస్తుంది!



కాష్మీర్ బొకె టాల్కు యొక్క చల్లని పుష్పదళమువంటి స్పర్శకు మీరు పూల గుత్తం మధ్య ఉన్న చక్కని అనుభవము పొందుతారు! దానిని ఒళ్లంతా రాసుకోండి - వసంత ఋతు పూలపరిమళము వంటి సువాసలో శోభిల్లుతూ ఉంటారు. స్నానముచేసిన ప్రతి సారి దానిని రాసుకోండి.



కాష్మీర్ బొకె
టాల్కమ్ పౌడరు

పురుషులు ప్రేమించే పరిమళం గలది

★ జీవనరాగం ★

పొరబాటు కాదుకదా'

ఆ మాటకు బదులుగా రఘూ కళ్లలోకి ఒక్క త్రుటికాలం ఆమె చూసినచూపు 'నే విన్నది పొరబాటు కాదుకదా' అనే మధుర సందేహంతో మెరపై మురిసింది. ఆక్షణంలో మరింత ఎగబోసుకున్న చల్లనిగాలికి ఆమె నెన్నుదురున చెదరిన ముంగురులు జిలిబిలిగా లలిత స్వరతరంగాలవలె అనేక వంపు సొంపులతో కదలి ఆడినాయి.

"నీ హృదయానికి నేను చెప్పకున్న అర్థం నిజమయిందే అయితే ఇంకనాకేం కావాలి రాగిణీదేవి. నన్నుగురించి నేను బాధపడవలసినపనిలేదు.' హృదయపూర్వకమైన తన విశ్వాసాన్ని మాటల్లోకి అనువదించాడు రఘు. అతని హృదయం వేగంగా స్పందించింది. తన ఉద్వేగానికి చల్లగాలి తాకులు ఉపశమనం కలిగించడంలేదు. ఈమాటలతడు పెల్లగిలిరాని లోగొంతుతో అన్నాడు. ఏదో ఆలోచనా వివశత్వంలో తలవంచుకొని అతడు కొంతసేపు ఉండి తిరిగి ఆమెవైపు చూశాడు.

'రాగిణీ—' పిలిచాడు అతను. కుర్చీవెనుకకు తల తిప్పుకుని అవనతముఖియై కూర్చున్న రాగిణి — తన చేతులతో కళ్లు ఒక్కసారి కప్పుకోవడం రఘు గమనించాడు.

'ఇలా చూడు రాగిణీదేవి' మళ్ళీ ఆదుర్దాగా పిలిచాడు రఘూ.

ఆమెను మరే రీతిగా పిలవాలో అర్థంకాలేదు. కాని లీలామాత్రంగా అవగాహన చేసుకున్నాడు రఘు.

"ఇలాచూడవూ..." మరొక్కసారి అర్థించాడు రఘూ.

ఉద్విగ్నశోకావేశ స్ఫురణగా కొంత కదలిక కనిపించింది రఘూకు ఆమెలో.

అతడు కుర్చీలోనుంచి లేచి ఆమెకు ఎదురుగా వెళ్ళి నిలబడ్డాడు. వినమితముఖియైన ఆమె అతనిని చూడలేదు. ఆమెను పలకరించాడు దగ్గరగావంగి — 'రాగిణీ దేవీ— నిన్నే— ఇలాచూడు— నేను నీమనస్సునొప్పిస్తే క్షమించు. నే నేమైనా అపచారం చేశానా... తెలిసి నేనేం చెయలేదు. చనువుతో నేను అన్నవియేమైనా బాధకలిగించి ఉండవచ్చు మన్నించు' కింకర్తవ్యతా మూఢునిలాగా రఘూ అలా కిటికీ దాకా పోయి నిల్చుని ఆలోచించసాగాడు.

చిన్నతనంలో— తల్లి తండ్రి పోవటం విధి రేపిన తుపాను — గూడు పాడై తల్లి పిట్ట తప్పిపోతే రెక్కలురాని పాలపిట్ట విధివిధాన నిహతికి క్షతగాత్రంతో బిదపడి ఏ చెట్టు మొదటనో ఉసురు నిలిచి ఉడిగిపడివుంటే ఏ పుణ్యాత్ముడో కాచి రక్షించి రెక్కలిచ్చి నిలబెట్టినట్లు ఏమేమిటో ఆలోచన గుండె బరువెక్కింది.

ఆ పాలపిట్ట రాగిణి. మేనమామ పేదవాడైనా కంటికి రెప్పలా కాపాడి కరుణించిన దాత. ఆమె జీవితాశాలోకవిధాత. సంగీతం నేర్పించి చేతనయినంత వరకు చదివించాడు. తనకు రెక్కలు వచ్చేసరికి అవి ప్రసాదించిన ప్రత్యక్ష దైవతం మామయ్య మరణించాడు. తనకు తనే మిగిలింది. ఇంట్లో పెద్దదిక్కు అత్త... ఇదీ రాగిణి జీవితం!

ఎప్పుడో రాగిణి వినిపించిన ఆత్మకథ రఘూ మనస్సులో ప్రతిధ్వనించింది. కంటివెంట వేడి కన్నీరు జాలుగా ప్రవించి రివ్వున వీచే చల్లగాలికి చల్లనారి ఆరిపోతున్నది. ఆ నిశ్శబ్దవేళ అలాకొన్ని క్షణాలు సాగింది.

'రఘుబాబూ' బరువుగా వెనకనుంచి హీన స్వరంతో పిలుపు.

రఘు చలించి వెనుదిరిగాడు. తన హృదయందాక ఎదిగి నిలుచున్న మానవతా స్వరూపమూ అన్నట్లు రాగిణి నిలబడివుంది. కాలాంభోధగాలు క్రమ్మి జడివానకురిసి వెలిసి ప్రశాంతమైన వినీల విశాల ఆకాశంలాగా ఆమె నిర్మలవదనం అతని కళ్లకు అద్దినట్లు కనిపించింది. ఆమెలో అణగిన సహనశీలం ప్రస్ఫుటితం చేస్తూ నెన్నుదురు కాంతిగా విశాలంగా ఉన్నది. ఆమెలోని అనుభవం, శీలం, సంస్కారం జ్యోతిర్మయంగా ఆమె నిడుదకన్నులలో సాక్షాత్కరించాయి. తుఫానులో దెబ్బతిన్న పాలపిట్ట చంటిబిడ్డను చూసినంతదిజాలితో రఘూ నిలువునా నీరయిపోయాడు. అయితే మరుక్షణంలో పెరిగి పెద్దదై ఉత్తుంగ వియత్తల వీథులలో విశృంఖలంగా ఎగుర నేర్చిన తరువాత ఆపాలపిట్ట పిల్లను చూసిన సంతృప్తిని కూడా రఘూ పొందాడు.

'ఇందాక మీరన్న దేమిటి రఘూ' ఆమె జలుబు శేష వినిపించే మంద్రగాత్రంలో ప్రశ్నించింది.

'అన్నది ఇంత బాధకలిగిస్తుందనుకోలేదు రాగిణీ. బహుశా నేనన్న మాటలు నీకు బాధ కలిగించి ఉంటాయి. అంతేనా' అనునయంగా అంతఃకరణతో అడిగాడు రఘూ.

'ఇంకా నన్ను పరీక్షిస్తున్నారా. నిజమే నాకు బాధకలిగింది. అయితే దానికి పరిహారమేమిటో తెలుసా.' ఆమె గాలిపెదవులు మరొక్కసారి వణికాయి. కన్నుల్లోకి ఆమె సూటిగా చూడలేకపోయింది. ముఖంలో భయసంభ్రమాలు ధ్వనించే ఒక అలసత్వం అలలురేగింది. ఉద్వేగభావప్రభంజనంలో కనురెప్పలు చిగురుటాకుల్లా కదిలాయి. గ్రీష్మానిలాహతికి ఎండి మోడైన నిశ్చల ప్రకృతి హృదయంపై రాలిన తొలకరి జల్లు తెరలాగా ఆమె చూపులు ఆవేదనాభారంతో బరువెక్కిన అతని హృదయంలోకి దూసుకున్నాయి.

'పరిహారం చెప్పందే ఎలా తెలుస్తుంది ఊహించి స్వరకల్పనచేసే ట్యూన్ కాదుగా' రఘు తేలికగా అనగలిగాడు.

రఘూకు దగ్గరగా కొంచెం జరిగి, 'అన్నది ఆచరించటమే నేమో!' అందించే ఊహల్లో రఘూ కళ్లలోకి ఆమెనిశ్చలంగా క్షణం చూసి లైటువెలుతురులోంచి ముఖాన్ని తనఛాయ తెరలోకి తిప్పుకుంది.



చిత్రం: టి. భూమాదేవి, చిత్తూరు.

★ అన్వేషణ ★

(31-వ పేజీ తరువాయి)

కృష్ణమూర్తి కోపంతో ఉగ్రుడై పోయాడు. రాణీ! నువ్వు అలా నవ్వేమాటయితే నాటకాలనుంచి విరమించుకొని నవ్వుతూ కూర్చోవడం మంచిది యింట్లో! కృష్ణమూర్తి తీవ్రంగా నిరసించాడు రాణిని.

కృష్ణమూర్తి మాటల్లో మందలింపు కన్న ఏదో అనురాగంతో కూడిన ప్రత్యేకమైన కోపం పొడ చూపింది రాణికి. కృష్ణమూర్తి ప్రవర్తన, పదేపదే మందలింపు, తన్ను ప్రత్యేకంగా అవమానించినట్లు భావించింది. నాటకాలలో గలిగిన అభిరుచి చంపుకోలేక పరమ హంస వెళ్ళిపోయాక తిరిగి స్వయంగ కృష్ణమూర్తిని కలుసుకొని నాటకాలలో వేస్తానని వినయంగా తన ఒగ్గడం వల్ల, కృష్ణమూర్తి తన పై సర్వాధికారాలు ఉన్నట్లు సంచరిస్తున్నాడు అనుకుంది రాణి.

'సరేలెండి... నేను నవ్వుతూనే యింట్లో కూర్చుంటాను! అంటూ తన బేగ్ తీసుకుని చరచర వెళ్ళిపోయింది రాణి. కృష్ణమూర్తి ఆశ్చర్యపోయి, ముఖ భంగిమలు సరళంగా మార్చి ఆమెను పిలిచినా రాణి తిరిగిరాలేదు. ఆమె వెంటబడితే తనకు గౌరవభంగమని ఊరుకున్నాడు కృష్ణమూర్తి. రాణి నిష్క్రమణతో రిహార్సల్సు స్తంభించి పోయాయి కొద్దిరోజులు.

తరువాత కృష్ణమూర్తి వెళ్ళి రాణిని బ్రతిమాలాడు యీ నాటకం అయేదాకానైనా నటించమని. రాణి చివరకు ఒప్పుకుంది. నిర్ణీత నాటక ప్రదర్శన జరిగింది. రాణి, శివరాం, భీమారావు పాత్రలు అద్భుతంగా ఉన్నాయన్నారు ప్రేక్షకులు. నగరిలో వివిధ ప్రదేశాలలో నాటకం మళ్ళీ మళ్ళీ ప్రదర్శింపబడింది. కృష్ణమూర్తికి దర్శకుడిగా పేరు ప్రతిష్ఠలు ఇనుమడించాయి. కాని రాణి కృష్ణమూర్తిమీద చనువు పూర్తిగా తగ్గించుకుని ముభావంగా మసలసాగింది. ఇక ముందు నాటకాలలో నటించనని స్పష్టంగా చెప్పేసింది. కృష్ణమూర్తి యిరకునపడి పతిమతిమాలుతూ బాధపడసాగాడు. శివరాం వీరి ప్రవర్తనల్లోని పరివర్తన గమనించక పోలేదు.

ఒకరోజు నాటక ప్రదర్శన పూర్తిచేసుకుని శివరాం యింటికి రాగానే రాత్రి పది గంటలైనా యింటినిండా విద్యుద్దీపాలు వెలుగుతున్నాయి. ఇంట్లో జనం అలికిడి వినిపించింది. వీధి తలుపులు ఓరగా తీసి ఉన్నాయి.

బ్రహ్మయ్యగారు మంచంమీద ఓరగా పడుకుని మూల్గుతున్నారు. సుభద్రమ్మ ఆయన కడుపు వేడినీళ్ళ సద్దతో కాచుతోంది. ప్రక్కనే ఉన్న యూకలిప్టస్ ఆయిలు వాసనలు గుమ్మన గది అంతా వ్యాపించాయి. ఇరుగుపొరుగు అమ్మలక్కలిద్దరు గదిలో ఒకమూల నిలుచుని సంభాషిస్తున్నారు.

శివరాం రాగానే అమ్మలక్కలు తల వంచుకుని పమిటలు సర్దుకుని, కొప్పులు సవరించుకుని, గబగబ అంగలు వేసుకుంటూ, ముసిముసినవ్వులతో నిష్క్రమించారు. బ్రహ్మయ్యగారికి కడుపునొప్పి ఉపద్రవంగా వచ్చి గంటనుంచి బాధపడుతున్నారని తల్లి చెప్పింది శివరాంకు. శివరాం తాతయ్యను పలకరించాడు. ఒక్క నిముషం యింట్లో ఉండకుండా, యింట్లోవాళ్ళకంటే వీధిలో మనుష్యుల యోగక్షేమాలు ఎక్కువ అవసరంగా తిరుగుతున్న శివరాం రాత్రి ఆలస్యంగా వచ్చి బాధ మధ్యలో పలకరించడం బ్రహ్మయ్యగార్కి పుండుమీద కారం చల్లినట్టయింది. సమాధాన మియ్యక మామూలు ధోరణిలో మూల్గసాగారు. పరిస్థితులు తన పై భీష్మించుకున్నాయని గ్రహించుకున్నాడు శివరాం. తక్షణం డాక్టరును తీసుకువస్తానని బయలుదేరాడు. మాట్లాడని బ్రహ్మయ్యగారిలో సంచలనం కలిగింది. ప్రొద్దుననగా పోయి రాత్రి యింటికివచ్చిన మనిషిని మళ్లీ వీధిలోకి డాక్టరుకోసంతో లేవని ముగ్ధపడ్డారు లోలోపల. సుభద్రమ్మ దృశ్యం చూస్తూ ఏమీ అనలేక ఊరుకుంది.

అరగంటలో డాక్టరు కారుమీద వచ్చారు. బ్రహ్మయ్యగారి శరీరం, వక్షం పరీక్షించారు. ఒక యింజక్షను పొడిచారు. మందులు యిస్తానని శివరాంను వెంటపెట్టుకు పోయాడు. శివరాం తిరిగి యింటికి వచ్చేటప్పటికి రాత్రి పన్నెండుగంటలయింది. అప్పుడు విస్తరిముందు కూర్చుని చల్లబడిన మెతుకులు ఆరగిస్తున్న శివరాంను చూసి సుభద్రమ్మ బాధపడింది. బ్రహ్మయ్యగారు వాత్సల్యంతో కరిగి పోయారు.

చేతులు కుడుక్కుని గదిలోకి వచ్చిన శివరాంను పిలిచి ఇంతరాత్రి ఎందుకురా పోయి డాక్టరును పిలుచుకు వచ్చావు... పాపం!...నీ భోజనం మరీ ఆలస్యమై పోయింది! అన్నారు ఆప్యాయంగా బ్రహ్మయ్యగారు.

'ఫరవాలేదు తాతయ్యా!' అంటూ నవ్వుతూ శివరాం పక్కమీద వాలాడు.

తాతయ్య మనస్తత్వాన్ని అర్థం చేసుకున్న శివరాం కొంతకాలం యింటిపట్టున మసలుతూ తల్లికి ఆయనకు కొంత మానసిక సంతృప్తి యివ్వడం మంచిదని నిర్ణయించుకున్నాడు. తీరిక సమయాల్లో యింట్లో కూర్చుని తాతయ్యతో కబుర్లు చెబుతూ కాలక్షేపం చేసేవాడు.

శివరాం దృష్టి పొరుగింటి గృహాల మీద మసిలే వ్యక్తులమీద వాలింది. ఇంతవరకు ఎవరెవరో తెలియని శివరాంకు, ప్రతి వ్యక్తితో మాట్లాడకపోయినా ఫలానా వారి తాలూకు అని మాత్రం గుర్తుపట్టగలుగుతున్నాడు. ★

(ఇంకావుంది)

★ జీవనరాగం ★

ఆ మధురానుభూతితో కోటి కొత్త సంగీత ప్రవంతులు రఘూ మానస సరోవరంలోంచి జాలువారినాయి.

'సంగీత దర్శకుడికి కొత్త పరీక్ష పెడుతున్నారు అయితే' అన్నాడు రఘూ వెల చూపు చూస్తూ వెనుదిరిగి అడుగులు వేస్తూ-

'ఏమిటో అది' లితర్కంగా అడిగింది రాగిణి.

'హృదయవీణను అనురాగానికి మేళవించడం-'

ఇద్దరూ రసవాహిని పొరలి కలకలమన్నట్లు నవ్వుకున్నారు ఒక్కసారి. ఆ వేళలో గోడ గడియారం 'ఢంగు'న గంట కొట్టింది. ఆమె జడలో శిలంలా కనిపించకుండా దాగిన సంపెంగ ఘుమాయింపు అతని హృదయానికి ప్రథమంగా కొత్తగా సోకింది.

'అయితే రేపే నన్నమాట ప్రయాణం. నాకింతకన్నా కావలసింది యేముంది-' అనురాగం ఆలాపించుకుంటూ మీరు ఏకోకిల గానంతోనో అక్కడ శ్రుతికలుపుకుని నను మరచి పోరుకదా ......నా జీవితవీణ మీరందించే సరికొత్తరాగ రచనకు ఆశగా ఎదురుచూస్తూ ఉంటుంది సుమా.'

ఇద్దరి ఆర్ద్రమైన నవ్వుల వెలుగులో రాగిణి సెలవుతీసుకుంది. ★

(ఇంకావుంది)



వనితా లోకం



పెళ్ళిమాట చెబితే త్రుళ్ళిపడే పరిస్థితులు

"పెళ్ళి చేసుకో యిహ చదివింది చాలు గానీ" అన్నారు మా యింట్లో నేను యింటర్ ఆఖరు పరీక్ష వ్రాసి యింటికొచ్చిన్నాడు మావాళ్లు.

అవును వాళ్ళ సొమ్మేంపోయె (నిజానికి పోయేది వాళ్ళ సొమ్మే అనుకోండి) మాట చేస్తారు. కానీ అందులో సాధక బాధకాలు అసలు వాళ్ళకి తెలుస్తాయి.

చిక్కల్లా ఎక్కడొస్తుందంటే "చూడమ్మాయ్ నీకు ఫలానా అబ్బాయిని మాట్లాడేసేం అదేదో బేరమయినట్లు అతనికి నువ్వు నచ్చేవట. పెళ్ళి ఫలానా నెలలో చెయ్యదల్చాము. ఈ సంబంధం నీ బామ్మకి అవిడ బామ్మకి (బతికుండే రోజుల్లోనే లెండి) యిటుపక్క మీ అమ్మమ్మ వగైరాలకి నచ్చింది. అంచేత నీ అభిప్రాయముకూడా చెప్పు" అని అడుగుతారు. ఎలా ఛస్తాం చెప్పండి. ఇవన్నీ అయ్యేక మనకి నచ్చలేదన్నామో యిక ఆ యింట్లో చిన్నసైజు "సివిల్ వార్" జరుగుతుందన్నమాటే. అలాకాక ఓ నాలుగుమందిని లిస్టుచేసి యిచ్చేస్తే ఎంచి పారేయడం సులువు. అదే మొగపిల్లాడయితే పెళ్ళిచూపులకి వెళ్ళరా నాయనా అని ప్రాణాలు తోడేస్తారు. "ఏమమ్మా మీ అమ్మాయి లేక అబ్బాయి చదువు మాన్పించేరేం" అని అడిగిచూడండి. వస్తుందో చక్కని జవాబు ఆడపిల్లయితే "ఆ...అదేం ఉద్యోగం చెయ్యాలా ఊళ్ళేలాలా, ఏదో పెళ్ళీడొచ్చేవరకని ఆగేము. ఇదిగో రేపు వేసవిలో పెళ్ళి చేసేస్తాం" మొగాడయితే "ఆ...ఎంత చదివినా కలెక్టరుగిరీయియ్యరుగా – అయినా మాకు మాత్రమెవరున్నారూ – ఏదో యింత పెళ్ళిచేస్తే కోడలు ముచ్చటాను ఏటంటారు" యిదీ వరస.

ఇంతకీ నాకొచ్చే ధర్మసందేహం ఏమిటంటే పెళ్ళీడంటే ఎంత అః. తేల్చుకుందామని మా బామ్మనడిగేను "మా కాలంలో ఈ చూపులు గీపులూ ఉన్నాయా ఏమేనా. ఏదో ఓ అయిదేళ్ళొచ్చేసరికి అయిందనిపించేవాళ్ళు" అంటూ సాగదీసింది లాభం లేదు. నాకు నచ్చలేదీ స్టేట్మెంట్. నాన్న అమ్మలనడిగేను. పెద్దవాళ్ళేంచేసినా మన మంచికోరే గదా చెప్తారు. మా పెద్దవాళ్ళు నిశ్చయించేవారు. లాంఛనానికి చూసేసి చేసుకొనేవాళ్ళం. అష్టవర్షాభవేత్ కన్య "ఆడదాని వయసుబట్టి చేసెయ్యడమే" ఓ చ్చీరానీ సంస్కృతంతో జవాబిచ్చేరు నాన్న.

రత్నా మహీధర్

అదే మా సరళ నడిగితే "నాన్సెన్స్ పెళ్ళికి ఈడేమిటి. అమ్మాయి అబ్బాయి ఒకోరినొకరు ఎప్పుడు అర్థం చేసుకొని ప్రేమించుకొంటారో అప్పటినుంచే పెళ్ళీడు" అంది. అదేం ఖర్మో నాకు. ఈ ముగ్గురి అభిప్రాయాలూ నచ్చలేదు.

మా పక్కింటి వాంచారమ్మగారి కూతురు స్కూల్ ఫైనల్ అవడంతోటే చదువు మానేసింది. అప్పుడే నాలుగేళ్ళయింది. ఆ అమ్మాయికి తగిన వరుడు రాలేదంటుంది వాంచారమ్మ. "అంతకాడికి చదువెందుకు మానిపించావమ్మా మావాడిలాగా బి. యె. అయిపోనుగా ఈపాటికి" అని అమ్మ అంటే "చాల్లెస్తూ వదినా ఇది బి. యె. ప్యాసవుతే ఎమ్. ఏ. చదివే మొగుణ్ణి ఎక్కణ్ణుంచి తేనూ" అంది లా పాయింటు తీస్తూ.

పెళ్ళికావాల్సినపిల్లలు అంటారే వీళ్ళవస్తలు దేవుడికికూడా తెలియవు. మొగాళ్ళకైతే బాధలేదు కానీ ఆడపిల్లలసంగతి చూడం కొస్త.

ఇంట్లో ఉండి విసిగేసి డాబా బాల్కనీ మీద నిల్చుంటుందంటే "అలా యిరవైనాలుగ్గంటలూ రోడ్డుకి కాపలా కాయకపోతే వీణ సాధకం చేసుకోరాదుటే" అమ్మ వంటింటినుంచి ఆర్డర్ పాస్ చేస్తుంది.

సరదాగా అన్నయ్యలూ మావయ్య బావలూ పేకాడుతుంటే, వెళ్ళి ఆడితే "ఔవ్వ—ఔవ్వ—యిదేం పోయేకాలమే సీతమ్మతల్లీ, మొగవాళ్ళతో ఆ వికవికలూ, పకపకలూను. "హేవిటే—పేకకూడా ఆడుతున్నావూ. ఒరే అబ్బాయీ ఇహ దీనికి పెళ్ళి కాదు. అదేదో వేగిరం చెయ్యరా అంటేవిన్నావుకావు" బామ్మగారిచాదస్తం మొదలు. ఈ రోజుల్లో కూడా యిట్లాంటి వాళ్లున్నారా అనేరు. ఉన్నారు. నిస్సందేహంగా ఉన్నారు. నానాలుగుకళ్ళతోనూ (కళ్ళజోడుతో కలిపి) చూసేను.

"పోనీ పెద్దది చెబుతూందికదా వినకూడదే. అయినా మొగాళ్ళతో మాట్లాడ్డం నాకూ యిష్టంలేదు. అంతమాత్రం గ్రహింపు లేదు. మళ్ళీ చదివింది యింటరు" నాన్నగారి యిండైరెక్టుస్పీచి బామ్మగారికి శ్రుతి కలుపుతుంది.

ఈ దెబ్బతో ఈ పెద్దవాళ్ళ పోరుకంటే ఆ లైసెన్స్ ఏదో తీసుకొంటే తప్పుతుంది అని అనుకుంటారనుకోండి. మళ్ళీ సందేహాలు మొదలు. ప్రొద్దున అయిదుగంటలకి పక్క మీదనుంచి లేస్తుంది అమ్మ. కాఫీలు, టిఫిన్లు భోజనాలు మధ్యమధ్య నాన్నగారి మనోరథాలు తీరుస్తుంది. కానీ ఒక్కనాడు "పొద్దుటినుంచీ వంటింట్లో అలిసిపోయేవు పోనీ అలా "టాంక్ బండ్"కేనా లేక "పబ్లిక్ గార్డెన్స్"కేనా వెళ్ళరాదూ" అని అనడం చూడరు పైగా 'పుస్తకాల

పేరంటానికి రండి!

సి. కృష్ణకుమారి

మా బేబీ పుట్టిన రోజు పండగ, పేరంటానికి రండి!' అంటూ బొట్టుపెట్టి వెళ్ళిపోయింది నాలుగిళ్ళవతల వున్న అవధానిగారి పెద్ద కోడలు.

ఆ అవధానిగారి కుటుంబంతో నాకెక్కువ పరిచయంలేదు, గానీ, అవధానిగారి భార్య మాత్రం అప్పుడప్పుడూ మాయింటిముందున్న పంపుకు నీళ్ళకొచ్చి, మా ఇంటావిడతో పోదేసుకుని, మధ్య మధ్య, తీరిక చేసుకుని మా ఇంటి పరిస్థితుల్నీ, మా క్షేమ సమాచారాల్నీ కూడ విచారిస్తూ వుండేది. మొత్తానికి మంచి స్వభావురాలిగనే కనిపించింది.

మా ఇంటావిడ తను వెళ్ళబోతూ నన్ను కూడా కేకేసింది పేరంటానికి రావలసిందని. ఆ వీథికి మేమొచ్చి నెలరోజులే అయింది. అందుచేత ఆవీథిలో వాళ్ళతో నాకు అంత పరిచయం కలగలేదు. అందుచేతే, నేను పేరంటానికి రానన్నాను మా యింటావిడతో. అంతమాత్రంతో, ఆవిడ వదిలిపెడితేగా? (ఆవిడకు రోజూ నాలుగిళ్ళూ చుట్టొచ్చే అలవాటుంది లెండి!) పైగా నేను రాననేటప్పటికి నోరు నొక్కుకుని అంది కదా, 'ఇదేమిటమ్మాయి! ఆడపిల్లవయి వుండికూడ పేరంటానికి రానంటావు. పొద్దూకులూ తీరికున్నా, ఇల్లు కదలవు. ఎట్లా వుండగలుగుతున్నావమ్మా ఇట్లా!' అంది. ఆఖరికి నేను రానిది, తను కదలనని మొండికెత్తుకు కూర్చుంది. సరే! ఆవీథిలో స్త్రీలతో పరిచయం చేసుకోవటానికిదొక మంచి అవకాశమేనని పించి నేనూ బయల్దేరాను పేరంటానికి.

అవధానిగారిల్లు చిన్నదయినా, చుట్టు పక్కాలతో కళకళలాడుతోంది 'పేరంటం అతివైభవంగా జరుగుతోంది. మొదట్లో అవధానిగారి భార్య, 'బేబీ రామ్మా! ఈ కుర్చీలో కూర్చో!' అంది. నేననుకున్నాను గదా యే మూడేళ్ళో లేక నాలుగేళ్ళపిల్లో ముద్దు ముద్దుగా, ముచ్చటగా తయారయి వస్తుంది కాబోలు అని చూస్తున్నాను కానీ! నా వూహాని పటాపంచలు చేస్తూ, యేడేళ్ళమ్మాయి ఒక అమ్మాయి వచ్చి కుర్చీలో కూర్చుంది. సరే! ఆ తర్వాత జరగవలసిన తతంగమంతా జరిగిపోయింది. నేనూ నలుగురితో పాటు చిరంజీవి నెత్తిన దీవిస్తూ నాలు అరటిపళ్ళూ, గక్షింత లేశాను. చివరకు పేరంటాళ్ళందరికీ శెనగలు, పంచదార చిలకలు, తాంబూలం యిచ్చారు. విప్పారిన ముఖాలతో అందరం యిళ్ళకొచ్చేశాం. ఇంతమటుకు కథ విన్న వాళ్ళకీ, చదివిన వాళ్ళకీ బాగానే వుంటుంది. కాని, ఇకముందు వింటే మాత్రం తలనొప్పేస్తుంది.

పేరంటం వెళ్ళిన రెండోరోజు ఆ అవధానిగారి ముద్దు మనుమరాలైన ఆ బేబీయే వచ్చి మా యింటావిడతో, 'ఒక శేరు బియ్యం అరువిప్పించుకు రమ్మంది మామ్మ! అంది.

'అయ్యో తల్లీ! మా ఇంట్లోను ఈపూటకు సరిపోయేవే వున్నయ్యమ్మా! సాయంత్రానికైన బియ్యం కొనాలి' అని సాగదీసూ అనడం, బేబీ దీనంగా చూస్తూ నిలబడివుండటం, నన్ను కదిలించివేసింది. 'అవసరాలు ఎవరికైనా రావటం సహజం!' అనుకుని ఆ పిల్లకు నేనే మా ఇంట్లో బియ్యం కొలిచిచ్చాను.

ఆ పిల్ల అటెళ్ళిందో లేదో, ఇటు మా ఇంటావిడ మూతి, ముక్కూ తిప్పుతూ 'అంత గతిలేనివాళ్ళు అంత భారీయెత్తున పేరంటాలు చెయ్యటం దేనికి? మర్నాటినుంచీ అప్పులకు బయల్దేరటం దేనికి? అమ్మాయి! వీళ్ళ కలుపిస్తే మరినిన్నొదలరు. వీళ్ళకీ అప్పులబేరం అలవాటే. కొంచెం జాగ్రత్తగా వుండమ్మా!' అంది చేతులు తిప్పుతూ.

నాకాశ్చర్యమేసింది. అవధానిగారి యింటిపద్ధతులూ, అవీ చూస్తే 'అంతో, ఇంతో' వున్న వాళ్ళలాగానే అనిపించింది. మరి ఈవిడ ఇట్లా అంటుందేమిటి! అన్న సందేహంపట్టుకుంది నన్ను. మా ఇంటావిడకు ఆ అవధానిగారి కుటుంబ వ్యవహారాలన్నీ బాగా తెలిసే వుండాలి, అనుకుని 'అసలు సంగతేమిటి'ని అడిగా. మా ఇంటావిడ తీరిగ్గా, బహు విపులంగా వాళ్ళ కుటుంబాన్ని గురించి గంటన్నరసేపు లెక్చరిచ్చింది.

ఆవిడ లెక్చర్ సారాంశం ఇది. :

ఆ అవధానిగారికి ముగ్గురాడపిల్లలు, ఇద్దరు మగపిల్లలు వట. అందరికీ పెళ్ళిళ్ళయిపోయాయి. మనుమలూ, మునిమనుమరాళ్ళూను. కూతుళ్ళసంగతీ కూతుళ్ళ పిల్లల సంగతి వదిలేద్దాం. ప్రస్తుతం అవధానిగారింట్లో వున్న మెంబర్ల నంబరంతో చూట్టం ముఖ్యం. అవధాని దంపతులు, పెద్ద కొడుకు పెద్ద కోడలు, చిన్న కొడుకు, కోడలు. పెద్ద కోడలికి ఇద్దరు మగపిల్లలు, ఇద్దరాడపిల్లలు. చిన్న కోడలికి ఒక మగపిల్లాడు.

పెద్ద కోడలి చిన్నకూతురే ఈ యేడేళ్ళ బేబీ. సరే! ఇక్కడికి వాళ్ళ ఇంటిసంతానం సంగతి చెప్పాను. ఇక వాళ్ళ ఆదాయం సంగతి చెప్తాను విసుక్కోకుండా కొంచెం వినండి!

అవధానిగారికి పూర్వం (అంటే ఆడపిల్లలకు పెళ్ళిళ్ళు కాకముందు) రెండెకరాల పొలంవుండేదట., ఇప్పుడుండే యిల్లు గాక. పెద్ద కూతుర్ని మేనరికం యిచ్చారట. ఇక తక్కిన యిద్దరాడపిల్లలకు ఎకరన్నర పొలం అమ్మి తను మాత్రం సంబంధాల్ని తెచ్చి పెళ్ళిళ్ళు చేశారు. తక్కిన అర ఎకరం పొలం కాలక్రమేణా అప్పుల క్రింద హరించుకుపోయింది. అవధానిగారు పూర్వం ఏదో గుమాస్తా గిరీ చేసినా, ప్రస్తుతం నిరుద్యోగంలోనే రెస్టు తీసుకుంటున్నారు. కొడుకులిద్దరూ, చెరొక వందా మాత్రం

పెళ్లిమాట చెబితే...

చదువుకుంటూ రేడియోవింటూ యింట్లో గడపడం ఎంతమంచి అలవాటనీ అని నీతులు చెబుతూ "చూడు తలుపేసుకో నేనలా షికారెళుతున్నాను" అని అంటారు. మరి తమ తండ్రిలాంటి వాళ్ళే కదా ఆ వచ్చే మహానుభావులు. ఆఖరున యింకోవిషయం చెబుతున్నాను ఒకమ్మాయి ఖలాసా అతను చాలా బాగుంటాడు. మంచి వాడని పొగడనీండి 'ఎవరిఖర్మ ఎలా ఉందో. ఏం దీనికి వాడిని పెళ్ళాడాలని ఉందా ఏమిటి? అదేదో తొందరగా తేల్చి చెప్పమను" అంటూ రాయబారాలు పంపుతారు. ఆ అభిప్రాయముంటే తప్ప వయసులో ఉన్నవాళ్లు స్నేహం చెయ్యకూడదని వారి అభిప్రాయము.

మా దూరపు బంధువు లమ్మాయి నాతో సరదాగా ఉండి చనువుగా వస్తూపోతూ ఉంటుంది. ఆరోజు సినిమా కెళ్ళివచ్చి మేడెక్కుతున్నాను. 'ఏమిటా తిరుగుళ్లు ఆడమొగ వేషం అక్కర్లే. నాకిష్ట లేదని చెప్పు" నాన్నగారు అమ్మమీద అథారిటీ చేస్తున్నారు. నామీద చర్యతీసుకొందికి అది మొదటి సెప్ అన్నమాట.

మరునాడు మెల్లిగా బామ్మతో "సరళని రావద్దన్నావటగా" అని అంటే "ఛా దాని తాసెత్తకు రెండుజడలు కిరస్తానీదానిలా, నా ఈడొచ్చి నా అలంగా ఓణీలు మొగాడివి నీతో ఏమిటాతిరుగుడురా వద్దని ఖచ్చితంగా చెప్పేను" అంది. ఫలితం సరళ నాకోనమస్కారంచేసి చక్కాపోయింది. ఇవన్నీ చూస్తుంటే పుట్టడంతోనే పెళ్ళయిపుడితే బాగుంటుందని నా అభిప్రాయము. ఏమంటారు?

★



దసరా సంచిక వనితాలోకం రచనల పోటీలో మొదటి బహుమతి పొందిన శ్రీపాలూరి సుబ్బలక్ష్మి, ఏలూరు.

తెస్తున్నారు. ఇల్లు చిన్నదవటాన, ఇంట్లో వుంటున్న మనుష్యుల సంఖ్య ఎక్కువవటాన, అవున్న యిల్లయినా అద్దెకిచ్చుకునే అవకాశం లేదు. నిజానికి, అకొడుకులిద్దరూ తెచ్చే రెండు వందలతోనే సంసారం గుట్టుగా సాగించొచ్చు కానీ, వాళ్ళ వినోదాలకు, పేరంటాలకు చేసే ఖర్చువల్ల, ఆడబ్బే గాక, ప్రతినెల మరో యాభై, అరవై రూపాయ లయినా అప్పవుతూ వుంటుందట. చుట్టు పక్కల నలుగురిలోను గొప్ప సంపాదించుకోవటంకోసం, ఇంట్లో ప్రతి మనుమరాలికి, మనుమడికి పుట్టింరోజు పండగలు యథావిధిగా జరిపి తీరాల్సిందే. మర్నాడు బియ్యానికి, అప్పులకు బయల్దేరాలిసిందే. ఇదీ వాళ్ళ ఇంట్లో జరుగుతున్న తంతు.

ఇటువంటి అవధానిగారి కుటుంబంలాంటి కుటుంబాలు మన ఆంధ్రదేశంలో ఎన్ని లేవు!

ఇంట్లో పండుగలు, వుత్సవాలు చేసుకుని ఆనందించాలని అందరికీ వుంటుంది. అది మానవ నైజం. మన పిల్లలకుకూడ పుట్టినరోజు పండుగలు, పేరంటాలుచేసి ముద్దు ముచ్చటలు తీర్చాలనీ. మనంకూడ నలుగురితోపాటు ఆనందంగా గడపాలనీ, 'ఫలనావాళ్ళు చాలా గొప్పగా పేరంటాలు చేస్తారమ్మా!' అనిపించుకోవాలనీ, మనందరికీ వుంటుంది. ఈ విధంగా వూహాలో భావించి, రాబోయే గొప్పతనాన్ని, నలుగురిలోను మనంపొందబోయేగౌరవస్థానాన్ని గురించి తలుచుకుని రసానుభూతిని పొంది ఆనందించటం చాలా బాగుంటుంది. కానీ, వాస్తవిక జగతులో, మనం వూహించిందంతా, మనకొనందాన్నిచ్చే ప్రతివిషయాన్ని ఆచరణలో పెట్టటానికి ప్రయత్నిస్తే, ఆ వచ్చేఫలితాలు అతి దారుణంగా వుంటాయి. ఆ ఫలితాలను తలుచుకుంటేనే మనకు చాలా బాధగా వుందే! ఇక ఆ ఫలితాలని అనుభవించే వారి సంగతి వేరె చెప్పుకోవాలా? నలుగురిలోను గొప్పసంపాదించుకుంటున్నామనే సంతృప్తి తప్పితే, ఆ గొప్ప సంపాదించుకోవటానికి చేసిన ప్రయత్నం, అందుకయిన ఖర్చు, అప్పులబాధలు మనని భూతాల్లాగా వెన్నంటే మనస్సునుపటి పీడిస్తూనే వుంటయ్యి.

కానీ, ఇట్లా అష్టకష్టాలుపడినా, నలుగురిలోను గొప్ప సంపాదించుకుంటున్నామా అంటే అదీలేదు. పేరంటానికివెళ్లి,వాళ్లిచ్చిన పళ్లూ అవీ తెచ్చుకుని, ఆరోజు వాళ్ళని ఆకాశానికెత్తిపొగిడినవాళ్లే, ఆ మర్నాడే, వాళ్ళే ఒక్కతెరుబియ్యానికి అప్పుకోస్తే ముఖంమీద లేదని చెప్పేసి, చాటుగా నవ్వి, మా ఇంటావిడ లాగానే వాళ్లేమిని ఎత్తి నలుగురికీ చాటిచెప్పి, ఎగతాళిపాలుచేస్తారు.

'సంతోషంగా గడపటానికి పుట్టింరోజు పండగలు చెయ్యటంలో తప్పేముంది? ఏడాదికొకసారి వచ్చే పుట్టింరోజు పండగనాడు సరదాగా గడపటం తప్పా!' అని తోటి సోదరీమణులు నన్ను నిలదీసి అడగొచ్చు.

'చక్కనమ్మ చిక్కినా అందమే' నన్నట్లు. వున్నవాళ్లెన్ని తతంగాలు చేసినా అభ్యంతరం వుండదు. ఎందుచేతనంటే వాళ్ళకున్న డబ్బు యేవిధంగా ఖర్చవ్వాలి గనుక! అందుచేత వారి సంగతి వొదిలేద్దాం. ఇంతకీ నేను చెప్తున్నది. మన మధ్యతరగతి కుటుంబాలమాట.

మనంకూడ నలుగురి లాగా ఆనందంగా, గొప్పగా బతకాలనీ,మనపిల్లలకీ యేకొరతా లేకుండా చెయ్యాలనీ అనుకుంటాం.నిజమే! కాని, మనం అప్పులకోసం బయల్దేరనంత వరకు, మనచేతిలో డబ్బుకు లోపం లేనంత వరకు, మనం ఈ వినోద కార్యక్రమాల నన్నిటనీ అమలులో వుంచొచ్చు. అంతేగాని ప్రత్యేకం ఒక్క గొప్పకోసమే మనకు లేకపోయినా, మగవాళ్ళ సాధించుకు తిని, పట్టుపట్టి, అప్పుచేయించి ఒక్కగంట సరదాగా గడిపితే శాశ్వతానందం లభిస్తుందా? పోని ఒక్క పిల్ల వున్నవాళ్లయితే యేదో ముద్దు ముచ్చటలకోసం చేసినా అర్థం వుంది గాని, ఆచారం, ఆనవాయితీలు అనుకుంటూ ఇల్లునిండా పిల్లలున్నా, వాళ్ళందరికీ వరసగా పుట్టినరోజులు చెయ్యటం, కుటుంబాన్ని అథఃపరిమితికి తేవటం యెంతఘోరంగా వుంటుంది చెప్పండి. ఎంతలేదన్నా ఒక్క పుట్టింరోజు పండగ చెయ్యడానికి కనీసం పది రూపాయలకు తగ్గకుండా ఖర్చవుతుంది.



కన్సొలేషన్ బహుమతి పొందిన కుమారి వై. అంజని, గుంటూరు.

ఈ పుట్టింరోజు పండగలేకాదు, ఆడపిల్ల వ్యవహారాలైతే ఈ పెద్దవాళ్ళు చేసే తంతు, అందుకు అయ్యే ఖర్చు చెప్పలేం. అలాగాకే వాళ్ళకు ముఖ్యంగాని అప్పుల బాధలు వాళ్ళకు పట్టవు. ఎందుచేతనంటే, అవి తీర్చే బాధ్యత మగవారిది కాబట్టి.

నిజానికి పుట్టింరోజు పండగలాంటి వినోద కార్యక్రమాలపట్ల ఆడవాళ్ళకున్న ఉత్సాహం మగవారిలో అసలు కనిపించదు. సహజంగా పేరటంవల్ల లభించే ఆనందం వారికి తెలియకపోవచ్చు. మరొక కారణమేమిటంటే డబ్బు సమస్యకూడ వారిని బాధించొచ్చు. అయితే, కొంతమంది ఆడవాళ్ళు సామ, దాన భేద దండోపాయాల నుపయోగించి, ఎంత అయినాసరే లెక్క చెయ్యక తమ పంతం నెరవేర్చుకునే వారు కూడా వున్నారు.

ఈ సందర్భంలో మా వాళ్ళల్లో ఒక కుటుంబం తలపుకు వస్తున్నది. ఆయన 'కాంపౌండరు' వుద్యోగం చేస్తున్నాడు. పల్లెటూళ్ళో వడిపోయిన పెంకుటేల్లు తప్ప మరొక ఆధారంలేదు. వారికిఎక్కడచూసినా ముప్ఫై, యాభై రూపాయల అప్పుల పద్దులే—పాలవాడికి, పెరుగువాడికి, వెచ్చాలకొట్లో...యిట్లా. వాళ్ళ పరిస్థితికి 'పాపం' అనే అనిపిస్తుంది యెవరికైనా. అయితే కోపం తెప్పించే విషయమేమిటంటే ఇట్లా అప్పులు పెరిగిపోతున్నా, ప్రతిపిల్ల పుట్టినరోజు పండగచేసి తీరాలిసిందే! అదేమిటంటే, పుట్టినరోజు పండగనాడు నలుగురు పెద్దలు ఆ పిల్ల నెత్తిన అక్షింతలేస్తే, ఆ పిల్ల భవిష్యత్తు శుభప్రద

మవుతుందని పెద్దల ధర్మశాస్త్రాల్ని విని వున్నారు. నిజమే అవొచ్చు. కానీ, పూర్వీకుల ధర్మాచరణకు మన ధర్మాచరణకు చాలా తేడావుంది. (అంటే ధర్మశాస్త్రాల్లో విభేదం కాదు. ఆచరణలో విభేదం) పూర్వీకులకు పాడీపంటా సిరీ, సంపద అధికం. అందు చేత, వారు ధర్మాలను తలపులో పెట్టుకుని ఆచారాల్ని సంప్రదాయాల్ని అమలు జరప గలిగారు. ప్రస్తుతం మనం డబ్బును తల పులో పెట్టుకుని, ఆచారాల్ని అమలు జరుపుకోవలసివుంది. అన్నట్టు నేనిప్పుడు వుదహరిస్తున్నాను 'కాంపౌండరు' గారి కుటుంబం, ఈ మధ్య వాళ్ళ రెండో అమ్మాయి వ్యక్తురాలయింది. అప్పుడు చిన్న బంతినీ, పెద్ద బంతినీ, వాళ్ళు చేసిన హంగామా చెప్పలేను. అందుకుగాను యాభైరూపాయల అప్పయిందని ఆ తర్వాత తెలిసిందిలెండి. మాకు ఇట్లా జరిగిపోతోంది ప్రస్తుతపు 'అప్పుచేసి పప్పుకూడు' పద్ధతి. ఇట్లా కుటుంబపు ఆర్థికస్థితి సరిగా లేక పోయినా అన్ని వినోదాల్నీ యథావిధిగా జరిపించిన బాధ్యత యెవరిదంటారు! కుటుం బంలో భార్యదా? భర్తదా? ఆదాయం తగ్గుతున్న కొద్దీ డబ్బుఖర్చుపెట్టమంటే నిజానికి మగవాడికి ప్రాణకంటకంగానే వుంటుంది. వీలైనంతమటుకు అనవసరపుఖర్చులు తగ్గించుకోవాలనే చూస్తాడు. అందుచేత ఇటువంటి వినోదపు వ్యవహారాలను గురించిన బాధ్యత గృహిణిదే అంటాను.

అయినా, మన సహజ వుత్సాహాన్ని, ఆనందాన్ని తీర్చుకోవటం కోసం, పిల్లలకు రెండు లేక యేడేళ్ళదాక పుట్టినరోజు పండుగలుచేస్తే ఫరవాలేదు. అంతేగాని, అవధానిగారి ఖబీకిమల్లే, యేడేళ్లు నిండినా పుట్టినరోజు పండుగలు చేస్తూ కూర్చోవట మంటే కేవలం మనస్వంత చేతులతో మన కుటుంబాన్ని దివాలా తీయించటమే నన్న మాట.

పోనీ, అంతగా 'ఆచారం, సాంప్రదాయం' అనుకునేవాళ్ళు, వీలయినంత మటుకు ఇంట్లోనే సరిపుచ్చుకోవటం నేర్చుకోవాలి. ఘనంగా వూరంతా పిలిచి పంబాచారంగా చేసే బదులు, ఆ పిల్లకు తలంటు పోసి, క్రొత్తబట్టలు కట్టి, ఇంట్లోనే హారతిచ్చి, దీవిస్తూ, ఇంట్లోపెద్దలే నాలుగక్షింతలేస్తే సరిపోదూ?

అసలే మన భారతదేశంలో మధ్య తరగతి కుటుంబాలు అప్పుల్లోపుట్టి, అప్పుల్లో పెరిగి, అప్పుల్లోనే సమసిపోవటం జరుగుతోంది. ఏకుర్రాడినయినా పలకరించండి 'మీ ఆస్తి ఎంత' అని. ఆ కుర్రాడు సీరియస్‌గా ముఖంపెట్టి 'మా తల్లిదండ్రులు నాకోసం ఆ సీయేం మిగల్చలేదుగాని, పదివేలదాక అప్పుమాత్రం సమకూర్చారు.' అని తక్కున సమాధానం యిస్తాడు.

సామాన్యంగా కుటుంబంలో అయిన అప్పుకు స్త్రీబాధ్యత యెంత? పురుషుడి బాధ్యత యెంత? అని తర్కించి చూస్తే, పురుషుడి బాధ్యతకన్నా స్త్రీ బాధ్యతే యెక్కువగా కనిపిస్తుంది. ఎందుకనంటే, సంసారపు ఖర్చును నిర్వహించేది స్త్రీ. అందుచేత 'స్త్రీ' జాగ్రత్తగా, తగినట్టుగా డబ్బువాడటం, వీలయినంత మటుకు సంసారపు ఖర్చును తగ్గించటం స్త్రీ వంతు. అందుచేతే సంసారంలో అప్పు పెరిగి పోతోంది, అంటే గృహిణి తమ ఆదాయాన్ని నిర్లక్ష్యంగా ఖర్చుపెడ్తోందన్నమాట. గృహస్థుకు అనవసరపు ఖర్చుల్ని అంట గడ్తోందన్నమాట. అయితే కుటుంబంలో జరిగిం అప్పుకు గృహిణేనా కారణం? యజమాని మాత్రం కారకుడుకాడా? అని ప్రశ్న బయలేరవచ్చు. అయితే ఆ విషయంవేరు. తప్పనిసరైన గృహావసరాలకు అప్పుచేసే మగవాళ్ళూ వున్నారు. వినోదంగా ఖర్చు పెట్టగలందులకై అప్పుచేసే పురుషులూ వున్నారు. అయితే వారి విషయం మన కనవసరం. గృహాధికారిణి గృహిణి కనుకను, కుటుంబపు ఖర్చును బాధ్యతను వహించేది ఆడవాళ్ళే గనుకను నేను మన ఆడవాళ్ళ దూబరానుగురించి చెపుతూ, ఇటువంటి అనవసరమైన ఖర్చులు తగ్గిస్తేనే గృహిణి తన కుటుంబాభివృద్ధికి తోడ్పడటమేగాక, భర్త అనవసరమైన అప్పుల్తో మానసికంగా బాధపడకుండా చెయ్యగలుగుతుందని భావిస్తున్నాను. ★

పోలికలు

శంకర్



పాకశాల:

ఉత్తరాది పిండివంటలు

బెండీ భోగ్

(బెండకాయతో మార్వాడీకూర)

ఈకూర మార్వాడీవాళ్లు చేసుకుంటారు. చాలా బాగుంటుంది కావలసిన సామాన్లు:–

మంచి బెండకాయలు, (నూగు లేనివి) వుల్లిపాయలు, అల్లంముక్క, పచ్చిమిరప కాయలు, (తగ్గ కారం) కూటుగుండ అనగా దనియాలు, ఎండుమిరపకాయలు, జీలకఱ్ఱ, శనగపప్పు, మినప్పప్పు, మెంతులు కొంచెం, చిన్న ఇంగువ ముక్క, రెండు ఎండుమిరపకాయలు, కరివేపాకు, ఇవి కూటుకి సామాను. అన్నిటి కన్నా మెంతులు తక్కువ వెయ్యాలి. లేక పోతే చేదు వచ్చేస్తుంది. కొద్దిగ పోపు సామాను కావాలి.

చేయువిధం.– మంచి బెండకాయలు చూచుకొని కడిగి తరగాలి. పెద్దకాయలు అయితే మధ్యన రెండుముక్కలు చెయ్యాలి. చిన్నవి అయితే అలాగే వుండాలి. కాయకి రెండుపక్కల కొసలు తీసేసి నిలువునా సగం దాకు చీలిక చెయ్యాలి. తరువాత సిలవరు మూకుడులో వుప్పు, పసుపు, నీళ్లు వేసి వుడికించాలి. ఎక్కువ వుడికించకూడదు. లేకపోతే ఎనిసిపోతాయి. వుడికినతరువాత నీళ్లు కార్చేసి వేరే వుంచుకోవాలి. పొయిమీద మూకుడు కాలవేసి కూటుసామాను వేయించి గుండ కొట్టాలి. అల్లం పచ్చిమిరపకాయలు (తగ్గ) దంచి మెత్తగ. (రుబ్బవాసరే) వుల్లిపాయ ముక్కలు వేసి కచ్చా పచ్చా దంచాలి. వుల్లిపాయ ముక్కలు కనిపిస్తూ వుండాలి. ఈ ముద్దలో సరిపడినంత వుప్పు, పసుపు వేసి కూటుగుండ కలిపి, వుడక పెట్టి వుంచుకున్న బెండకాయముక్కల్లో కూరాలి ఈ ముద్దను. తరువాత పొయిమీద మూకుడు కాలవేసి నూనె వేసి పోపు (ఆవాలు, జీలకఱ్ఱ, కరివేపాకు రెండు ఎండు మిరపముక్కలు) పెట్టి కూరిన బెండకాయముక్కలు వేసి కుదుపుతూ వుండాలి. గంటెతో కలపకూడదు. ఎనిసిపోతాయి. ఎఱ్ఱగ అయి వాసనరాగానే దించేసుకోవాలి. కారం, వుల్లి ఎవరిఇష్టాను సారం వాళ్ళు వేసుకోవచ్చును. ఈ కూర చేసి చూడండి చాలా బాగుంటుంది.

చెన్నా పుధా పిఠా

ఈ పేర్లు వినగానే అందరూ నవ్వుతారేమోగాని చేసి,చూడండి చాలా బాగుంటుంది ఇది ఒరిస్సాలో కొన్ని కొన్ని వూళ్ళలో చేసుకుంటారు. దీనికి మన విరుగు జున్నుతో వేయించిన (మాడిన) పిండివంట అంటాము. ఇది ఎలా చేస్తారో చెప్తాను ముందు కొద్దిగ చేసిచూడండి పాడైనా లేక (బాగుండకపోయినా) తిట్టకండి. నేను చేసి చూసి రాసేను. చాలా బాగుంటుంది.

కావలసిన సామాను : విరుగుజున్ను 1/4 శేరు, రవ్వ $1\frac{1}{2}$ శే॥ (పావున్నర), ఏలకిపొడి, కిసిమిస్, జీడిపప్పు, పంచదార, నెయ్యి కొద్దిగ.

చేయు విధం : పాలు విరిచి (కొద్ది నిమ్మకాయరసం వేస్తే పాలు విరుగుతాయి) జున్ను వడకట్టాలి, పల్చని గుడ్డలో వేసి మూటకట్టి వడకట్టాలి. నీరు ఏమాత్రం వుండకూడదు నీరు వోడిన తరువాత రవ్వ పురుగులు లేకుండా చూసి జున్నులో రవ్వ, పంచదార వేసి కలపాలి. కలిపిన తరువాత (బాగా మర్దించాలి) 2 గం॥ నాననివ్వాలి. తరువాత ఏలకపళ్లు గుండకొట్టాలి. జీడిపప్పు, కిసిమిస్ శుభ్రంచేసుకొని నేతిలో వేగు వేగగా వేయించాలి. నానపెట్టి వుంచుకున్న జున్నుముద్దలో వేయించి వుంచుకున్న జీడిపప్పు, కిసిమిస్ ఏలకపొడి కలిపి, చదునుగావున్న మూకుడుకిగాని పళ్ళానికిగాని నెయ్యిరాసి జున్నుముద్దను వేసి సమానముగా సర్దాలి చేతితో (జున్ను 1 అంగుళం దళసరి అయితే చాలు) తరువాత పొయ్యిమీద గాని, కుంపటిమీదగాని, పెట్టి దానిమీద సరిపడినంత మరొకపళ్ళెం మూతపెట్టి ఈ పళ్ళెంమీద నిప్పులుపోయాలి అనగా దిబ్బరొట్టె కాల్చిన విధముగా పొయిమీద పెట్టిన తరువాత మనం అక్కడనుంచి కదలకూడదు. ఏమాత్రం సెగ ఎక్కువ అయినా మాడిపోతుంది. 10, 15, నిముషాలు అయిన తరువాత అట్లకాడతో గుచ్చి చూస్తే తెలుస్తుంది కాలిందీ లేందీను. కాలిన తరువాత దించేసి చల్లారనివ్వాలి. చల్లారిన తర్వాత చాకుతోగాని అట్లకాడ గాని మనయిష్టంవచ్చిన ఆకారంలో కోసుకోవచ్చును. ఇవి చాలా బాగుంటాయి. ముందర కొద్దిగాచేసి చూడండి. దీనికి ఎక్కువ నెయ్యి, పంచదార అక్కరలేదు. చిన్న పార్టీ ఇస్తామనుకొంటే అలాంటప్పుడు ఇవి చేస్తే తిన్నవాళ్ళు చాలా ఆశ్చర్యపోతారు ఎలాగుచేసేరు అని ఖర్చు తక్కువ డాబుగా వుంటాయి. పంచదార కొల్ల ఇవ్వ లేదు. ఎవరి ఇష్టానుసారం వాళ్ళు వేసుకోవచ్చు చేస్తారుకదూ.

గమనిక: రవ్వ, పంచదార కలిపి బాగా మర్దించాలి. తరువాత 2 గంటలకాలం బాగా నాననివ్వాలి.

గాదె శేషాచలం బాజపూర్

* * *

శనగ పిండితో పచ్చడి

శనగపిండి మంచిది చూచుకొని పొయి మీద మూకుడు పెట్టి శనగపిండి వేయించాలి. వాసనరాగానే తీసి నిమ్మకాయరసం వేసి ముద్దలాగ కలపాలి. తరువాత వుల్లిపాయలు పచ్చిమిరపకాయలు, అల్లం చెక్కలాగ తరిగి జీలకఱ్ఱ, ఆవాలు కరివేపాకు 2, 3 ఎండుమిరపకాయలు వేసి పోపు పెట్టి తరిగివుంచుకున్న చెక్కను వేసి ఎఱ్ఱగా వాసన వచ్చిన దాక వేయించాలి (దీనికి డాల్డాలో పోపు పెట్టితే బాగుంటుంది) తరువాత శనగపిండి ముద్దలో వేయించినవి వేసి కలిపి (ఉప్పు కూడ ముద్దలోనే కలపాలి) ఉంచుకోవాలి ఈపచ్చడి అన్నంలో కలుపుకుందికి చాలా బాగుంటుంది. ఇది అప్పటికప్పుడు అయిన పచ్చడి. ★

* * *

టొమాటో వడియాలు

శేరు టొమాటాలు పండినవి, పావుశేరు అటుకులు, కొత్తిమీర కట్టలు పది, పచ్చి మిరపకాయలు పది, అర్ధపావు నువ్వులు, తగినంత వుప్పు.

చేయువిధానము: టొమాటాలు కడిగి కోసి, ఒక గిన్నెలోకి రసముపిండాలి. పిండిన ముక్కలు అందులోనే వుంచాలి. అటుకులు అందులోపోసి కొత్తిమీర కడిగి సన్నగా తరగాలి. పచ్చిమిరపకాయలు దంచి నువ్వులు, ఉప్పు ఇవి అన్నీ రసములోకలిపి నిమ్మకాయంత వుండ తీసుకొని అరచేతితో బిళ్ళలుగాచేసి ఎండబెట్టాలి. ఎండిన తరువాత నూనెలో వేయించుకొని అన్నములో తినుప మ్మగా వుంటాయి

జంతికలు

కావలసిన పదార్థాలు : గోధుమపిండి $\frac{1}{2}$ పావు, బియ్యంపిండి $\frac{1}{4}$ పావు, నీళ్లు 3 పావు, వెన్న $\frac{1}{4}$ అవున్సు, ఉప్పు కొంచెం. ఇంగువ, నువ్వుపప్పు, జీలకర్ర కొంచెం, కొంచెంగా తీసుకుని వుంచాలి. ఈ పదార్థాలన్నిటిని బాగాకలపాలి. భగోణి పొయ్యిపై పెట్టి అందులో నూనెవేసి బాగా కాగనియ్యాలి. తర్వాత మనంకలిపి వుంచుకున్న గిండిని కొంచెం, కొంచెంగా జంతికల పిండిలోవేసి నూనెలోకి వత్తాలి. గోధుమరంగు వచ్చేదాకా వేగనిచ్చి తీసితినాలి. ★

—ఆర్. దయకుమారి



ముస్తాబు ద్రవ్యముల చరిత్రలో ఇంతవరకు తయారుకాని కొంగ్రొత్త ఫేస్ పౌడర్లు!

గోకుల్ శాంటోల్ టాయ్‌లెట్ పౌడరు:

శుద్ధమైన చందనపు చెక్కల పౌడరుతో (మైక్రోనైజ్డ) చాల ఇంపైన టాల్కం చేర్చబడి, తయారుకాబడిన పౌడరు. మీ ముఖ కాంతిలో మెరుగు చూపుట, చెమటను అపుట, చాలకాలము వాసన యుండుట దీని ముఖ్య విశేషములు. చెమట పొక్కులను ఆపుచేయును.

గోకుల్ శాండల్‌వుడ్ టాయ్‌లెట్ పౌడరు:

శుద్ధమైన చందనపు చెక్కలనుండి తయారుచేయబడిన పౌడరు. ఫేస్ పౌడరులకు వలయునంత సున్నితము చేయబడినది.

గోకుల్ బ్యూటీ పౌడరు:

పరిశుభ్రమైన పసుపుకొమ్ముల నుండి తయారుకాబడిన పౌడరు. వివిధ ఛాయలలో గలవు. మీ ముఖవర్చస్సును పెంపొందించునట్టియు, క్రిమి సంహారక సంబంధమగు పట్టియు గుణములు గలది. దీని సువాసన గంటలతరబడి నిలచియుండును.

టి.యస్.ఆర్ & కో, కుంభకోణమ్

C.L. Mani

★ నీలంగుండి ★

(24-వ పేజీ తరువాయి)

కేసి వెనుక తొటలోకి నడిచాడు. ముగ్గురూ గోడదగ్గరికి వెళ్లారు. రంగారావు వెనక్కి తిరిగి చూశాడు. రెండుమూడంతస్తు పైన గదుల కిటికీలన్నీ మూసివున్నాయి. ఒకదాంట్లోంచి ఒక ముసలిమనిషి చూస్తున్నాడు. తక్కిన వాటివద్ద ఏమీ చలనమే లేదు. చక్రవర్తి గబ గబ గోడను దూకివేశాడు. తర్వాత తక్కిన వారిద్దరూ దాటారు. గాజు పెంకులవల్ల శర్మకీ, రంగారావుకీ కొంచెం గాయాలు తగిలాయి. అవతల బజులులో ఎవరూలేరు. ఒకటి రెండు అవులుమాత్రం మేస్తున్నాయి. చక్రవర్తి రంగారావు మొదట్లో చూసిన షెడ్డవైపు చూసి 'అక్కడికి పోదాం! త్వరగారండి!' అని చకచక నడవడం మొదలు పెట్టాడు. "పరిగెత్తకండి! ఎవరైనాచూస్తే అనుమానిస్తారు!" దూరంగా ఈలలు వినిపిస్తూనే ఉన్నాయి.

"మనం ఆ షెడ్డు దగ్గర కళ్ళేవరకూ చూడకుండా ఉంటే చాలు" అని చక్రవర్తి ఆయాసపడుతూ చెప్పాడు.

"అక్కడికిపోయినా,తం చేసేదేముంది?" శర్మ త్వరత్వరగా నడుస్తూ అడిగినా అతని గొంతుకలో భయం తెలుస్తూనే ఉంది."

"అవి ఇనుపసామాను గోడౌనులు. అక్కడ మన మనిషి ఒకడు ఉంటాడు. మనం రాగానే మూలగా ఉన్న చిన్న తలుపొకటి తీస్తాడు. అది వేసిన మనం పారిపోవచ్చు."

షెడ్డుగోడ ఇంకో పాతికగజాలు కూడా లేదు. చక్రవర్తి చెప్పిన తలుపు కనుపించింది. రంగారావు వెనక్కి తిరిగి చూశాడు. తాము వదిలివేసివచ్చిన తోటలో కొందరు పోగయి గోడమీదనుంచి చూస్తున్నారు. వారిలో నలుగురైదుగురు పోలీసులు కూడా కనుపించారు. చక్రవర్తి తలుపుదగ్గరకు వెళ్లి తట్టాడు. రెండుమూడు సార్లు కొట్టిన తర్వాత వెనక చప్పుడయింది. చక్రవర్తి తియ్యమని అరిచాడు. తీస్తూ ఉండగానే గోడకి ఏదో తగిలింది. కొంచెం సున్నం ఊడిపోయి గాటుపడింది. వెంటనే తుపాకి పేలినశబ్దం వినిపించింది. మళ్ళీ రెండుమూడుగుళ్లు వారిచుట్టూ తగిలాయి. చక్రవర్తి, "క్రిందపడండి! తుపాకితో కాలుస్తున్నారు!" అంటూ ఉండగా తలుపు పూర్తిగా తెరుచుకుంది. లోపల ఒక బీహారీ కూలి వాళ్లని రమ్మని చెప్పాడు. ముగ్గురూ లోపలికి దూరి వెళ్లారు. ఒక గుండు తలుపు అంచునకు తగిలింది. అందరూ లోపలికి రాగానే ఆ బీహారీ తలుపు వేసేశాడు. వేస్తూ ఉండగా రంగారావు కొందరు పోలీసులు పరిగెత్తుకు రావడం చూశాడు.

చక్రవర్తి తనచేతి సంచిలో నుంచి కొన్ని బట్టలు, రంగారావు అంతకు ముందు చూసినవి, గబగబ తీసి మార్చుకోమని చెప్పాడు. శర్మ, రంగారావు లిద్దరూ తమ వేషాలను, బట్టలను విప్పి చక్రవర్తి ఇచ్చిన వాటిని వేసుకున్నారు. తాము విడిచిన బట్టల నొకమూల సామానుకింద దూర్చేశారు. అవి బీహారీ కూలీలు వేసుకునే ముతక బనియన్లూ, పంచెలూ. వారిని లోపలికి వదిలిన మనిషికూడా వేషంలో ఉన్నాడని గ్రహించాడు. అతను తలుపుకడ్డంగా కొంచెం సామానులాగి వచ్చాడు. బయట అరుపులు మళ్ళీ వినిపించాయి.

"ఇప్పు డెటుపోదాం?" చక్రవర్తి నతన్నడిగాడు. వారిచుట్టూ ఇనుపసామాను పేర్చి ఉంది. కడ్డీలు, రేకులు, ఎక్కడ చూసినా ఉన్నాయి.

"ముందువైపువెళ్లటానికివీలు లేదు. ఈపాటికి అటుపోలీసులువచ్చి ఉంటారు. మన ఎడం వైపు సందులోకి మరొక తలుపు ఉన్నది. అటు మాదాం" ముగ్గురూ అక్కడికి వెళ్లారు. అతను చెప్పినట్లుగానే ఒక తలుపు ఉన్నది. దాన్ని తీసి, చక్రవర్తి బయటకు తొంగి చూశాడు, రంగారావుకూడా అతని భుజం మీదుగా చూశాడు. అదొక సందు. ఆ సందు నిండా చెక్కపెట్టెలూ, గడ్డీ,పీపాలూ మొదలయినవిపడేసి ఉన్నాయి. ఆ సందు ఒక వైపు ఈ షెడ్డు గోడతో ఆగిపోయి ఉన్నది. మరొకవైపు 'మెయిన్'రోడ్డును కలుస్తోంది. అందులో ఒకకుక్క నిద్రపోతోంది. వారిని చూసి తలనొకసారివత్తి వాసనచూసి మళ్ళీ పడుకుంది. సందు అవతలవైపు మరొక గోడౌన్ గోడఉంది. నలుగురూ 'మెయిన్' రోడ్డుకి వచ్చారు. అక్కడ జనసమ్మర్దం ఎక్కువగానే ఉంది.

"కంగారుపడకుండారండి," అని చక్రవర్తి ఏమీ తొందరపడకుండా జనంలో కలిశాడు. తక్కిన ముగ్గురూ అతనివెంట రోడ్డును దాటి చిన్నగల్లీ ప్రవేశించారు. ఆ గల్లీలో చిన్న చిన్న ఇళ్లు చాలా ఉన్నాయి. వాటిలో ఒక దానిలోకి వెళ్లి లోపల వారికోసం సిద్ధంగా ఉన్న ఒక మనిషి సహాయంతో వెనుక తలుపులో నుంచి తప్పించుకు పోయారు మరొక సందులోకి.

* * *

["ఇదీ జరిగిన సంగతి. మేము ఆ ఇంటిలోకి వస్తూ ఉండగానే మెయిన్ రోడ్డులోకి పోలీసులు వచ్చారని తెలిసింది". అని రంగారావుగారు కథ ముగించాడు. మేము వరమూ వెంటనే మాట్లాడలేదు.

"మరి తెలిసొక్కటి దాచావన్నావేమిటి?" వెంకటేశ్వరరావుఅడిగాడు కొంత సేపయిన తర్వాత.

"అవును చెప్పడం మర్చిపోయాను ఆ తొందరలో దాన్నికూడా జాకెట్లో దాచి తీసుకొచ్చాను."

"నాకూడా ఒక సందేహం కలిగిందండి అని చేసన్నాను."

"ఏమిటది?"


"శర్మ నిజంగా విప్లవకారుడుకాదేమో! కావాలనే, మీగురి తప్పాలనే మిమ్మల్ని రివాల్వర్ తో పొడిచాడేమో?"

"అబ్బే,అబ్బేఅదేంలేదు! బాగా భయపడి లేని ధైర్యం తెచ్చుకోడాని కలాచేశాడంతే. అసలు అతన్ని ఇదంతా మానుకోమని నాహో సలహా ఇస్తే మానేశాడు కూడా. ఇప్పు డెక్కడో పనిచేస్తున్నాడు." రంగారావుగారు లేస్తూ అన్నాడు. "వస్తా" నన్నూ మన్నించాడు."] ★

ప్రత్యేక **త్రిగుణ చర్యతో**

గూడియున్న **మెక్లీన్స్**

పెరాక్సయిడ్ టూత్ పేస్టు



1

* చాలా బాగుగా శుభ్రపరచును!


ప్రత్యేకంగా మెక్లీన్స్‌లోనున్న
'లైపాయిడ్' సాల్వెంట్ మీ పళ్ల
మీద యేర్పడు చుండే–మురికివి
క్రిములను గలిగియుండే పొచి
పొరను నిర్మూలించును. ఈ
పొరను కరిగించుటవల్ల మెక్లీన్స్
మీపళ్లను బాగుగా శుభ్రపరచును.



2

* చాలా బాగుగా తెలుపుజేయును!

మెక్లీన్స్‌లోనున్న ప్రసిద్ధమైన
"పెరాక్సయిడ్" మీ పళ్లకు
గల వికృతమైన డాగులను,
గారపట్టిన రంగును తొలగిం
చును–అందువల్ల వాటిని మెరిసే
టట్లు తెల్లగా జేయును.





3

* బాగుగా కాపాడును!

మీరు మెక్లీన్సను వ్యయనుగా
వాడి దానియొక్క సుప్రసిద్ధ
మైన రుచిని ఆస్వాదనమును కను
గొనండి ఇది పనుచిగుళ్లను
ఉత్తేజ పరచి, దంతక్షయమును
కలిగించే క్రిములను నిర్మూ
లించును.

బాగుగా పరిశుభ్రపరచును + బాగుగా తెలుపుజేయును +
బాగుగా కాపాడును.

ఈ మూడు గుణముల సుప్రసిద్ధమైన. కూడిక మీకు త్రిగుణ
చర్యను గలిగించును, ఇది మెక్లీన్స్‌లోమాత్రమే ఉన్నది!

**అతి శుభ్రమైన, అతి తెల్లని, అత్యారోగ్యవంత
మైన పళ్లకోసం.. నేడే మెక్లీన్స కొనండి!**

MTY-48


నేరమూ - శిక్షా

రామయ్య ఆవూరిలో ఒక వడ్రంగి. అతనిఆర్జన చాలాతక్కువ. వచ్చే కూలి ఆరోజుగడపడానికి సరిపోయేది. రామయ్యకి వుండటానికి ఇల్లుకూడా లేదు. వచ్చేకూలితో పూటకూళ్లమ్మ ఇంట్లో భోంచేసి రాత్రిపూట ఏచెట్టు కిందో పడుకునేవాడు. అది ఒక వర్షాకాలం. రామయ్య భోంచేసి ఒకచెట్టుకింద పడుకున్నాడు. ఆరాత్రి జోరున వాన కురిసింది. రామయ్య ముద్దముద్దగా తడిసిపోయాడు. తనకే గనక ఇల్లువుంటే ఇలా తడిసి వుండే వాడు కాదుగదా అని ఆలోచన వచ్చింది రామయ్యకి. ఆమర్నాడే అడవికివెళ్లి పెద్దపెద్దదుంగలుకొట్టుకు వచ్చాడు. తనవూరికీ అడవికీ మధ్య కర్రలతో ఒక చిన్నఇల్లు కట్టు కున్నాడు.

కొన్నిరోజులు గడిచిపోయాయి. ఒకనాడు రామయ్యకి పొరుగు వూరులో పని వచ్చింది. ఇంటికి తలుపువేసి గొళ్లెంపెట్టి వూరికి వెళ్లాడు.

కొంచెంసేపు గడిచినతరువాత ఒక భల్లూకం ఆ దోవన వచ్చింది. అది అప్పుడే బాగా తేనెతుట్టలు వున్నచోటుచూసి వస్తోంది. ఆతేనె తుట్టల్ని ఎక్కడ పెట్టాలో దానికి తెలియటంలేదు. ఇంతలోకే దానికి వడ్రంగి రామయ్య ఇల్లు కనబడింది. బలేచోటు దొరికిందని సంతోషపడి తేనెతుట్టలు తేవడానికి వెళ్లింది.

మందలోనిమేకలన్నీ హడావిడిగా మేత మేయడానికి పోతున్నాయి. అందులో ఒకమేక దారితప్పిందని వాటికి పాపం తెలియదు. వాటికే కాదు. వాటిని తోలుకుపోతున్న కాపరికీ తెలియదు. దారితప్పినమేక సరాసరి వడ్రంగి ఇంటిదగ్గరకు వెళ్ళింది. అప్పటికే మధ్యాహ్నం కావటంవల్ల దానికి చాలా ఆకలి వేస్తోంది. రామయ్యఇంటికి ఫర్లాంగు దూరంలోవున్న అడవిని అదిఇంకా



చూడలేదు. రామయ్య ఇంటికిటికీ గుండా ఇంట్లోపడివున్న ఒకదుంగను చూసింది. దాన్నిండా పచ్చని ఆకు లున్నాయి. వాటిని చూడగానే మేకకు నోరూరింది. కానీ లోపలకు వెళ్ళటానికి వీలులేకపోయింది. లోపలికివెళ్ళి ఆ ఆకులను తినడం ఎలాగా అని ఆలోచిస్తూ అక్కడే కూర్చుంది.

మేక అక్కడున్న సమయంలోనే ఒక చెదపురుగుల సైన్యం అటుపు వచ్చింది. వడ్రంగిచెక్కయింటిని చూడగానే వాటికి దాన్ని తినాలని బుద్ధి పుట్టింది. సరే ఇంకేం! సైన్యం అంతా ఆ యింటిమీదకు దాడి వెడలింది.

ఆదేసమయానికి తేనె తుట్టల కోసం వెళ్ళిన ఎలుగు తిరిగి వచ్చింది. అది బోలెడు తేనె తుట్టల్ని తీసుకు వచ్చింది. వాటిని కిందపెట్టి తలుపు బద్దలుగొట్టటానికి లేచి నుంచుంది. హఠాత్తుగా దానికి ఒక విచిత్రమైన వాసన తగిలింది. ఈవాసన అక్కడ కర్రనుతింటున్న చెదపురుగులది. వెంటనే తేనెతుట్టలసంగతీ తలుపు బద్దలుగొట్టటమనే సంగతీ మరిచి పోయి ఆవాసన వచ్చేదిశగా పరిగెత్తింది.

భల్లూకం విరగగొడదామని చూసిన తలుపు ఒకవేపున వుంది. దానికి వెనుకగా చెదపురుగులు చెక్కని తింటున్నాయి. అక్కడే మేకకూడా నుంచునివుంది.

ఎలుగుబంటి చెదపురుగులకోసం అటుపుగా రావడం చూసినమేక తన పిక్కబలం చూపించింది. ఆ పారి పోవటం అడవివైపు పారిపోయింది. ఈమేక ఆరోజు సాయంకాలానికల్లా మళ్ళీతనమందను కలుసుకోగలిగింది.

ఎలుగు చెదపురుగు లున్నచోటికి వచ్చింది. అమితసంతోషంతో చెద పురుగులను చప్పరించసాగింది. చెద పురుగులనుతినటంలో మునిగిపోయిన భల్లూకం బయటిప్రపంచాన్ని మరచిపోయింది. అసలు తన వెనుక అప్పుడేవచ్చిన వీరయ్య వల విసురు తున్నాడనికూడా గమనించలేక పోయింది.

అప్పుడే వచ్చిన వీరయ్య ఒక వేటగాడు. ఈ ఎలుగుకోసం చాలా రోజులునుంచీ మాటువేస్తున్నాడు.

(64-వ పేజీ చూడండి)



ఒక ఊళ్ళో రాధారాణి అనే ఒక అందమైన అమ్మాయి ఉంది. ఆ అమ్మాయి చూట్టానికి హాయిగా, మనసుకు చల్లగా, చక్కగా, పొడుగ్గా, నాజూగ్గా, మల్లెపువ్వులాగా ఉంటుంది.

అని ఊళ్ళోవాళ్ళందరూ అనుకున్నట్లే, గోవిందు డనే అబ్బాయి కూడా అనుకున్నాడు. అందుకే ఆ అబ్బాయి రాధారాణి వాళ్ళ ఇంటి పెరటివేపు గుమ్మందగ్గిర గంటల తరబడి ఆమెకోసం ఎదురు చూస్తూ నుంచునేవాడు. ఆమె కనబడక పోతే ఉసూరుమని వెళ్ళిపోయేవాడు.

రాధారాణి తండ్రి చిన్న రైతు. తల్లి చిన్నప్పుడే పోయింది. అందుకని తండ్రి మళ్ళీ పెళ్ళిచేసుకున్నాడు. సవతితల్లి మామూలుగా గయ్యాళిగంపలాగా ఉంటుంది. బాగా కోపంవస్తే బ్రహ్మరాక్షసిలాగా ఉంటుంది. రాధారాణిని ఎప్పుడూ పీక్కుతినేది. ఏపని చేసినా తప్పే. చెయ్యకపోయినా తప్పే. పొద్దస్తమానం ఏదో చాకిరీ చేయిస్తుంది. ఎంత చేసినా తిడుతూ కొడుతూ ఉంటుంది. తినటానికి మంచి తిండీ, కట్టకోడానికి మంచి బట్టా యివ్వదు. తండ్రికి బాధగానే ఉంటుంది కాని, పెళ్ళాం నోటికీ చేతికీ భయపడి నోరూ, చేతులూ కట్టేసుకుని ఊరుకునేవాడు.

రాధారాణి ఇంట్లో పనులన్నీ చేసేసి, సవతితల్లి చూడకుండా పెరటిగుమ్మందగ్గిర కొచ్చేది. అక్కడ కాచుకుని కూచున్న

జి. భానుమతీదేవి

గోవిందుడు ఆమెతో "మనం ఎప్పుడు పెళ్ళిచేసుకుందాం?" అనేవాడు.

"ఏమో, నాకేం తెలుసు?" అనేది రాధారాణి.

"మనిద్దరం పెళ్ళిచేసుకుంటే ఎంత బావుంటుందో?" అనేవాడు గోవిందుడు.

"ఏమో, నాకేం తెలుసు?" అనేది రాధారాణి.

"ఒక పెద్ద రాజ్యానికి నేను రాణీ, నువ్వు రాజూ......ఊహు. కాదు కాదు...నువ్వు రాజూ, నేను... ఊహు. నువ్వు నేనూ, రాణి రాజూ... అబ్బ, ఏమిటో గందరగోళంగా ఉందిగాని, మొత్తంమీద అంతకంటే బావుంటుంది" అనేవాడు గోవిందుడు.

ఇద్దరూ తెగనవ్వుకునేవారు.


ఆ నవ్వులు నక్షత్రాలై అప్పుడే చీకటైపోతున్న ఆకాశంమీద ఉదయించేవి.

ఒకరోజున సవతితల్లికి వీళ్ళ నవ్వులు వినిపించాయి. వెంటనే చీపురుకట్ట పట్టుకుని, వీళ్లదగ్గిర కొచ్చింది. రాధారాణిని బరబరా ఇంట్లోకి ఈడ్చుకుపోయింది. చీపురుకట్టపెట్టి చావబాదింది. "గోవిందుగాణ్ణి పెళ్లి చేసుకుందామనుకుంటున్నావా చిట్టితల్లీ? ఇదే నీకు పెళ్లి," అని కొట్టింది. "నువ్వా ఆ బీదవాణ్ణి చేసుకుని ఏం సుఖపడదామని? మమ్మల్ని ఏం సుఖపెడదామని? నువ్వు పెళ్లి చేసుకుంటే డబ్బున్నవాణ్ణే పెళ్లిచేసుకోవాలి. లేకపోతే ఈ యింట్లోనే చాకిరీచేస్తూ పడివుండు. ఈసారి ఆ గోవిందుగాడితో మాట్లాడితే డొక్క చీరేస్తాను," అని తిట్టింది.

ఆ రాత్రి రాధారాణి అన్నం తినలేదు. ఏడ్చి ఏడ్చి నిద్రపోయింది. మళ్ళీ మెలుకువ వచ్చేటప్పటికి అర్ధరాత్రి అయింది.తన కష్టాలు తలుచుకుని మళ్ళీ ఏడ్చింది. "ఛీ. ఈ యింట్లో సవతి తల్లిచేత బాధలు పడుతూ బతికేకంటే ఏ నూతులోనో గోతులోనో దూకి చావడం మంచిది" అనుకుంది. ఇంతలో ఆమె అంతరాత్మ ఇలా అంది: "రాధారాణీ! నేనొక మంచి సలహా చెప్పనా?" అంది.

"ఏమిటది?" అని రాధారాణి సంతోషంతో అడిగింది.

"ఏం లేదు. నూతులో అట్టే నీళ్లు లేవు. గోతులో దూకితే కాళ్ళు విరుగుతాయి. ఊరికి దూరంగా మంచి సరస్సు ఒకటి ఉంది. అందులో మునిగితే తేలిగ్గా చచ్చిపోవచ్చు." అంది అంతరాత్మ.



'ఆఖరికి అంతరాత్మకూడా నన్ను వేళాకోళం చేస్తోందిగదా' అనుకుని రాధారాణి నెమ్మదిగా లేచి, చప్పుడుకాకుండా ఇంటి బయటికి వచ్చింది. చీకటి గుయ్యారంగా ఉన్నది. భయంవేసిందిగాని ఎలాగూ చావబోతూ చీకటికి భయపడటం దేనికి అనుకుని, ధైర్యంగా నడిచింది. నడవగా, నడవగా ఊరి బయట దూరాన సరస్సు దగ్గిరికి చేరుకుంది. ఆ సరస్సు దగ్గిరికి పగలు వెళ్ళటానికే భయంగా ఉంటుంది. పెద్ద పెద్ద చెట్లు జుట్లు విరబోసుకున్న దయ్యాల్లాగా, జుట్లు విరబోసుకున్న దయ్యాలు పెద్దపెద్ద చెట్లలాగా ఉంటాయి. రాధారాణి ధైర్యంగా ఆ చెట్లమధ్యనుంచి నడిచి సరస్సు ఒడ్డుకి వెళ్ళింది. నక్షత్రాల కాంతి తప్ప అంతా చీకటిగా ఉంది. నీళ్ళలోకి దూకుదామా వద్దా అని ఆలోచిస్తున్నట్టు రాధారాణి ఒడ్డున నుంచుంది.

ఇంతలో హఠాత్తుగా ఆ ప్రదేశమంతా వెయ్యిదీపాలు వెలిగించినట్లు ధగధగలాడింది. రాధారాణి భయంతో బిగుసుకుపోయింది. ఆమెకెదురుగా కొంతదూరంలో నాలుగు చోట్ల మనిషెత్తున నాలుగు పొగలు లేచాయి. ఆ పొగలు చూస్తూఉండగానే స్త్రీలుగా మారిపోయాయి. ఆ నలుగురూ ఒకరి చేతు లొకరు పట్టుకుని గుండ్రంగా తిరుగుతూ నాట్యం చేయసాగారు. ఈ వింత చూస్తూ రాధారాణి అలాగే నుంచుంది.

ఇంతలో నాట్యం చేస్తున్న స్త్రీలలో ఒకతె రాధారాణిని చూసింది. "పాపం ఎవరో ఈ అమ్మాయి? అర్థరాత్రివేళ ఇక్కడికెందుకొచ్చిందో?" అనుకున్నారు వాళ్ళు. ఆమె దగ్గిరికివచ్చి "ఎవరమ్మాయ్ నువ్వు?" అని అడిగారు.

రాధారాణి ఏడుస్తూ తన కథ అంతా చెప్పింది. వాళ్లామెను ఓదార్చారు. "మాతో నాట్యంచెయ్యి. నీ కష్టాలన్నీ తీరిపోతాయిలే" అన్నారు.

"నాకు నాట్యం చెయ్యటం రాదు" అంది రాధారాణి.

"ఫరవాలేదు. మేము నేర్పుతాం" అన్నారు వాళ్లు.

"మీ రెవరు?" అని అడిగింది రాధారాణి.

"మేము దేవకన్యలం," అన్నారు వాళ్ళు.

రాధారాణి భయంతో వణికిపోయింది. "అమ్మో, దేవకన్యలతో నాట్యంచేయమంటే కొరివితో తల గోక్కోవటమే. దేవకన్యలు ఎంత సేపైనా అలసటలేకుండా నాట్యం చేయగలరు. వాళ్ళతో నాట్యం చేయటానికి మొదలుపెట్టిన మనుషులు వాళ్ళు నాట్యం చేసినంత సేపూ చేయవలసిందే. కాళ్లు నొప్పి పెట్టినా, తలతిరిగిపోతున్నా, నాట్యం చేయవలసిందే.

ఇదంతా ఆలోచించుకుని రాధారాణి వాళ్ళతో ఇలా అంది:

"సరే, నాకు చేతైనట్టు మీతో నాట్యంచేస్తాను. కాని ఒకషరతు. నాకెప్పుడు ఆయాసంవస్తే అప్పుడు మానేస్తాను."

"అలాగే" అన్నారు వాళ్లు.

రాధారాణి వాళ్లతో కలిసి నాట్యం చేయటం మొదలెట్టింది.





దసరా పంచిక బాలల సంఘం
'ఎ' వర్గం పోటీలో
రెండవబహుమతి పొందిన
ఆమంచి మనోరమ, రాజోలు.

దేవకన్యలు పాట అందుకున్నారు.

"మందర నందన వనములలో...."

కాని ఎంతసేపు పాడినా ఈ ఒక్కముక్కే పాడుతున్నారువాళ్లు. రాధారాణికూడా వాళ్ల ఫణితిపట్టుకుని పాడుతోంది. కాని ఎంతసేపైనా ఆముక్కదాటి వాళ్ళు కదలక పోవటం చూసి ఆమెకు విసుగు పుట్టింది.

"తరవాత పాదాలు పాడరేం" అని అడిగింది.

"మరచిపోయాం. నువ్వు పాడు" అన్నారు దేవకన్యలు.

అప్పుడు రాధారాణి ఇలా పాడింది:

"చందనతరువుల నీడలలో...."

ఇది వినగానే దేవకన్యలు సంతోషం పట్టలేక చప్పట్లుకొడుతూ, "బలేబావుంది, బావుంది" అంటూ, ఆ చరణం అందుకుని పాడారు. తరవాత చరణాలు కూడా పాడమని అడిగారు గాని, రాధారాణి "నేను చాలా అలిసిపోయాను. ఇక పాడలేను ఆలోచించ లేను" అని కూర్చుంది.

అప్పుడు వారు రాధారాణిని కౌగలించుకుని, "అమ్మాయీ! నువ్వు చాలా మంచిదానవమ్మా! మా పాటలో రెండో చరణం జ్ఞాపకం రాక బెంగపడిపోయాం. దాన్ని జ్ఞాపకంచేసి ఉపకారం చేశావు. నీకేంకావాలో, కోరుకో ఇచ్చేస్తాం," అన్నారు.

రాధారాణి నిట్టూర్పువిడిచి ఇలా అడిగింది: "నన్నూ, నాస్నేహితుడు గోవిందునీ కలుసుకో నివ్వకుండా నా సవతితల్లి గోడలాగా అడ్డంనుంచుంటోంది. ఆగోడని మీరు తీసేయగలిగితే చాలు, నాకింకేం అక్కర్లేదు."

"ఓ. దానికేముంది?" అని అందర్లోకి అందాలరాణీ అయిన ఒక దేవకన్య రాధారాణి దగ్గిరికివచ్చి, ఆమె వేలికి ఒక బంగారపు ఉంగరం తొడిగింది.

"అమ్మాయ్. ఈ ఉంగరం జాగ్రత్తగా ఉంచుకో. దీన్ని గనక నువ్వు ఇటునుంచి అటు తిప్పితే, నీ సవతితల్లి, ఎప్పుడు, ఎక్కడ, ఎందుకు ఏంచేస్తూఉన్నా సరే, ఆ పని మానేసి వెంటనే మీ పెరడులోఉన్న దొండ పాదువద్దకు పోతుంది. మళ్ళీ నువ్వు ఉంగరం యథాప్రకారంగా తిప్పేదాకా, దొండకాయ లెన్ని ఉన్నాయో అలా లెక్కపెడుతూనే ఉంటుంది," అని ఆ దేవకన్య చెప్పింది.



'బి' వర్గం పోటీలో
కన్సొలేషన్ బహుమతి పొందిన
భమిడిపాటి సుబ్బలక్ష్మి, విశాఖపట్నం



'ఎ' వర్గం పోటీలో
కన్సొలేషన్ బహుమతి పొందిన
వేమూరి శ్రీరామ్, తుని.

ఇంతలో తెల్లారే సూచనలు కనిపించాయి. దేవకన్యలు ఉదయకాలపు శుభకాంతుల్లోకి కరిగి పోయారు. రాధారాణి ఇంటికి వచ్చేసింది.

గుమ్మం దగ్గిర సవతితల్లి ఎదురైంది.

"రాత్రి అంతా ఎక్కడున్నావే భడవకానా?" అని సవతితల్లి చీపురుకట్ట ఎత్తింది. రాధారాణి "నీలెక్కేమి" టన్నట్టు ధీమాగా చూసి తనవేలి ఉంగరం ఇటునుంచి అటు తిప్పిపెట్టుకుంది. వెంటనే సవతితల్లి చీపురు అక్కడపారేసి, పరు

దేవకన్యల పాట


గొత్తుకుపోయి దొండకాయలు లెక్కపెట్టటం మొదలెట్టింది.

అప్పటినుంచీ రాధారాణికీ, గోవిందుడుకీ సవతితల్లిబాధ తప్పిపోయింది. ఇష్టం వచ్చినంతసేపు హాయిగా మాట్లాడుకుంటూ కూర్చునేవారు. అతడు వెళ్లిపోయిన తరవాత రాధారాణి ఉంగరం మళ్లీ మామూలుగా కూర్చుకునేది.

అప్పుడు సవతితల్లి దొండపాదు దగ్గిర్నించి ఇంట్లోకివచ్చేది. దొండకాయలు లెక్కపెట్టి, లెక్కపెట్టి, నడుమొప్పిపుట్టి, అలిసిపోయి ఉండేది. అందుకని తిట్టటానికి ఓపిక లేక పడి నిద్రపోయేది.

ఇలా కొన్నిరోజులు గడిచాయి. గోవిందుడు ఎప్పుడుపడితే అప్పుడు రాధారాణితో మాట్లాడటానికి వచ్చేవాడు. అందుకని అతనికి రాధారాణి మొహంమీద మొహం మొత్తింది. అతడు క్రమంగా రాకపోకలు తగ్గించాడు. ఆ ఊరి మునసబుగారమ్మాయి చంద్రావతిని చూసి ఆమెను మోహించాడు. ఆ అమ్మాయిని పెళ్ళిచేసుకుంటానని వాళ్ల ఇంటికి మాటిమాటికీ వెళ్లటం మొదలుపెట్టాడు.

(62-వ పేజీ చూడండి)



'బి' వర్గం పోటీలో
రెండవ బహుమతి పొందిన

ఫణిమోహన్‌కృష్ణ, హైదరాబాదు.



బాలల సంఘం 'బి' వర్గం
పోటీలో మొదటి బహుమతి పొందిన

క్రా సీతామహాలక్ష్మి, పాలకొల్లు.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
బాలల సంఘం
[సభ్యత్వపు దరఖాస్తు]

GROUP
A లేక B

సభ్యుని (సభ్యురాలి) పూర్తిపేరు (విడివిడి అక్షరాలలో) ....

పుట్టినతేదీ, నెల, సంవత్సరం : వయస్సు ....
తండ్రి, లేక, సంరక్షకుని పూర్తి పేరు : ....
ఊరిపేరు, జిల్లా, తాలూకా, పోస్టు [వీథి: నెంబరు] ....
* చదువుతున్న తరగతి, లేక, ఫారము : ....
పాఠశాల పేరు : ....
ప్రధానోపాధ్యాయునిపేరు (తెలిస్తే) :
అర్యా :
ఆంధ్ర సచిత్ర వారపత్రిక బాలల సంఘములో నన్ను సభ్యునిగా/సభ్యురాలుగా చేర్చుకొనప్రార్థన. పైన వ్రాసిన విషయాలన్నీ యదార్థములు.
ఇట్లు
[తేదీ : -1959]
(సంతకము)

* మరా : ఏ పాఠశాలలోనూగాక ఇంటివద్దనే ట్యూషన్ చెప్పించుకొనే బాలబాలికలు కూడా సభ్యులుగా చేరవచ్చు. 'చదువుతున్న తరగతి' అనే విషయానికి ఎదురుగా 'ప్రైవేట్ స్టడీ' అని వ్రాయాలి.

సంచిక: **11-11-59**] ఈ దరఖాస్తు **14-11-59** నాటికి వూకు చేరాలి

★ ఉత్తరాలు ★

(2-వ పేజీ తరువాయి)

తెలుగు వెలుగులు

"తెలుగు వెలుగులు" శీర్షికలో ఆచార్య రంగాగారిపై ఒక వ్యాసం ప్రకటించారు. ఆ వ్యాసం పూర్తిగా రంగాగారిని విమర్శించాలనే ధోరణిలో సాగినది. తెలుగులకు వెలుగు తీసికొని వచ్చిన వారిని గురించి ఆ శీర్షిక క్రింద వ్రాయుచు రంగాగారిపై రచయిత ఆవిధముగా వ్రాయుట బాగులేదు. ఆయన తెలుగుదేశమునకు వెలుగు తీసుకొని రాలేదని రచయిత అభిప్రాయమైనచో ఆశీర్షిక క్రింద ఆయనను జేర్చకుండ వుండినచో చాల బాగుండేది. కాని, ఆయనను ఆశీర్షిక క్రింద చేర్చి ప్రత్యేకం దోషాలను మాత్రమే వ్రాయటం వలనవచ్చిన కళంకం ఆయనకు కాదు ఆశీర్షికకు. ఆవ్యాసం చదువునప్పుడు మనకు బోధపడేది రంగాగారి స్వభావము కాదు రచయిత మానసిక స్థాయి. రంగాగారిలో దోషాలు లేవని చేసినటము లేదు. ప్రతిదీపమునకు నీడ వుంటుంది. ప్రతి వ్యక్తిలోను దోషాలు వుంటాయి. దూరంగా వుండి చూచేవారికి కాంతి మాత్రమే కనబడుతుంది. దగ్గరవుండి వీక్షించేవారికి క్రీనీడ, వెలుతురు కనబడుతాయి. మరి ఆరచయిత రంగాగారిని ఏవిధముగా చూచారో అర్ధము కావటములేదు.

—జి. వెంకటసుబ్బయ్య, ఘంటసాల.

* * *

రంగాగారిని గూర్చి వ్రాసినది మొక్కుబడి తీర్చుకోడానికి వ్రాసినట్లుందని చెప్పడానికి విచారిస్తున్నాను. ఇంతవఱకు తెలుగు వెలుగులు అందంగా నడిపారు. కాని ఈసారి అపశ్రుతి (బుద్ధిపూర్వకముగానే అనుకుంటాను) వచ్చింది. ఆయన మీద వ్యాసకర్తకు సదభిప్రాయము లేనప్పుడు వారి ప్రసక్తి తీసుకురాకపోయిన బాగుండేది.

—మల్లి సాంబశివరావు, కాకినాడ.

* * *

రంగాగారిపై వ్యాసం పూర్వపు వాటికి విరుద్ధంగా, ఆశీర్షిక వుద్దేశానికే భిన్నంగా భాసించింది. ఆచార్యరంగాను గూర్చి హాస్యాస్పదంగా వ్రాయటం ఆంధ్రులైన మనలను మనమే న్యూనత పర్చుకోవటం. రంగా మనవాడు, ఆంధ్రుడు, నూరు పయాపైసాల తెలుగువాడు. ఆయన్ని గురించి యిలా వ్రాశారూ అంటే ఏమనుకోవాలి?

—పి. ఎస్. ఆర్. శర్మ, గుడివాడ.

★

రాశిఫలాలు

★ దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి ★

11-11-1959 బుధవారం మొదలు
17-11-1959 మంగళవారం వరకు

మేషం:

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

మానసికంగా ఇంతకుముందు ఉంటున్న ఆందోళన, అసంతృప్తి క్రమంగా తొలగిపోయి అన్ని విషయాలలోను చురుకుగా పనిచేయగలుగుతారు. మీరు తలపెట్టిన పనులు ఏలాటి చిక్కులు లేక సక్రమంగా జరుగగలవు. వృత్తి ఉద్యోగాలలో సాటివారివల్ల ఆదరాభిమానములు పొందగలుగుతారు. కుటుంబంలో మనశ్శాంతి లభిస్తుంది. శుభకార్య ప్రయత్నాలు ఒక నిర్ణయానికి రాగల అవకాశాలున్నవి. మీ ఆలోచనలు మీ ప్రయత్నాలు విశేషభాగం ఇతరుల నిమిత్తం వినియోగించవలసి వస్తూ ఉంటుంది. ఈ వారం మొదటిభాగంలో బాగా ఖర్చులు పెరగటంవల్ల కొంచెం చిక్కుపడవలసినట్లు కనుపిస్తుంది. కాని భగవదనుగ్రహంవల్ల మీ కార్యక్రమాలకు భంగం కలుగకుండా కొనసాగిపోతవి దూరముందున్నటువంటి బంధుమిత్రుల వద్దనుంచి నిరుత్సాహకరమైన వార్తలు వస్తవి. ఆస్తివృద్ధి ప్రయత్నాలు జరుగుతవి. కాని సంపూర్ణంగా నెరవేరవు. 16, 17 లలో పుణ్యకార్యముల నిమిత్తం ఖర్చులు. శుభవార్తలు, కార్యసిద్ధి.

* * *

వృషభం:

(కృత్తిక 2, 3, 4, పా, రోహిణి, మృగశిర 1, 2 పా.)

మీరు ఏ ప్రయత్నము తలపెట్టినా సులభంగా జరుగగల సమయం. దైవబలం సంపూర్ణంగా ఉన్నది. అయితే మీమనస్సుకు స్తిమితం ఉండదు. వృత్తి ఉద్యోగాలలో అభివృద్ధి ప్రయత్నాలు ఇప్పుడే సంపూర్ణంగా ఫలించవుగాని, మొత్తంమీద అనుకూల మార్గంలో ఉంటవి. ఇంతకుముందుకన్నా ఆదాయం పెరుగుతుంది. ఇతరులతో కలసిచేయు పనులలో అభిప్రాయభేదాలు రాకుండా చూచుకొనండి. ప్రయాణాలు చేయవలసివస్తుంది. ఇతరులవల్ల మీరు ఎదురుచూస్తున్న సహాయం లభిస్తుంది. ఈ వారం మధ్యభాగంలో అకస్మాత్తుగా అపవాదులు రాగల సూచనలున్నవి. అందువల్ల మనశ్శాంతికి భంగం కలుగుతుంది. పడమరదిక్కునుంచి రాగలవార్తలు ఉపయోగకరంగా కనుపించవు. ప్రస్తుతం మీరుచేయు క్రొత్త ప్రయత్నాలు నిదానంగా అనుకూలించగలవు. మీకంటె తక్కువహోదాలో ఉన్న మనుష్యులతో కలహాలువస్తవి. 14, 15 తేదులలో మనోచింత, వృథాశ్రమ.

* * *

మిథునం:

(మృగశిర 3, 4 పా. ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

ఈ వారం మీ మానసిక స్థితి చాలాతమాషాగా ఉంటుంది. మీరు నిరాడంబరంగా, ప్రశాంతంగా ఉందామని ఎంత ప్రయత్నించినా మీ చుట్టుఉండే వాతావరణం మిమ్ములను ఊగుకోనివ్వదు. అనేక విషయాలలో పదిమంది మీ సలహా, సహాయము కోరటంవల్ల కొంత కార్యభారం పైన పెట్టుకోవలసివస్తుంది. పేరు ప్రతిష్ఠలు పెరుగుతవి. మీ వృత్తి వ్యాపారాదులలో అభివృద్ధికరమైన సమయం. అయితే మీరుచేస్తూఉన్న ప్రయత్నాలు ముందుకొంత శ్రమతరంగా కనుపించగలవు ఈ సమయంలో శ్రద్ధతో పనిచేయుటంవల్ల ముందు ముందు సంతృప్తికరమైన ఫలితం పొందగలుగుతారు. మీ ఆరోగ్యంలో లోపం కనుపిస్తుంది, గౌరవ మర్యాదల కోసం శ్రమ, ఖర్చులు, భరించవలసివస్తుంది. ఇంతకుముందు మీరు ఇతరులకు చెప్పిన మాటను నెరవేర్చుకోగలుగుతారు. 11, 12 లలో సభాగౌరవం వృత్తిలో అనుకూలత.

గ్రహస్థితి

కన్యలో శుక్ర రాహువులు, తులలో అంగారకుడు, తులా వృశ్చికాలలో సూర్యుడు, వృశ్చికంలో బుధ గురువులు ధనుస్సులో శని, మీనంలో కేతువు, మీన మేష వృషభాలలో చంద్రుడు.

* * *

కర్కాటకం:

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష)

ఈ సమయంలో ఎవరు మిత్రులో ఎవరు శత్రువులో నిర్ణయించుకోవటంఅసాధ్యంగా కనుపిస్తుంది. పైకి ఎంత నిబ్బరంగా ఉండామనుకున్నా మనస్సులో కారణం తెలియని ఆలోచనలు. ఆందోళన కలుగుతూ ఉండటంవల్ల మీ కార్యక్రమాలకు మధ్యలో కొంత ఆలస్యం ఏర్పడుతూ ఉంటుంది. కాని మొత్తంమీద చివరకు అనుకూలంగానే జరుగుతవి. శుభ పుణ్యకార్యములలో పాల్గొంటారు. ప్రయాణాలు చేయవలసివస్తుంది. బంధువులవల్ల అనుకూలత ఉంటుందని అనుకోవద్దు. మీ వృత్తి ఉద్యోగాలలో మీ శ్రమ ఫలిస్తుంది. ఆదాయం పెరుగుతుంది. అకస్మాత్తుగా పాతస్నేహితులు కనుపిస్తారు. దైవబలంతో అన్నిరంగాలలోను అభివృద్ధిని సాధించగలుగుతారు. కుటుంబంలోని వారి ఆరోగ్యం గురించి జాగ్రత్తగా ఉండండి. ఇతరుల మాటలను నమ్మి అనవసర విషయాలలో ప్రవేశించవద్దు. 15, 16, 17 లలో యోగదాయకమైన కాలం. అకస్మాద్ధన లాభం, శుభవార్తలు, కీర్తి.

సింహం:

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

ప్రస్తుతం సాధ్యమైనంతవరకు సహనంతో వుండటం అవసరం. మీరు ఇతరులకు ఉపకారం చేయటానికి ప్రయత్నించినా అవతలివారి దృష్టిలో వ్యతిరేకంగా కనిపించగల సమయం. కుటుంబంలోని పరిస్థితులు, అంత ప్రోత్సాహకరంగా కనుపించవు. ఖర్చు విశేషంగా అవుతుంది కాని సౌఖ్యం వుండదు. కాని మీరు ధైర్యంతోనూ, పట్టుదలతోను ఉండటంవల్ల అనేక వ్యవహారాలలో విజయం పొందగలుగుతారు. నూతనంగా ఏపనీ ప్రయత్నించతగిన సమయం కాదు. మీ రహస్యాలను గురించి తెలుసుకొనే ప్రయత్నంలో కొంతమంది చల్లగా దగ్గరచేరుతారు. జాగ్రత్తగా ఉండటం మంచిది. కోర్టు కచేరీలలో శ్రమ, వృథా ఖర్చులు అధికం. మీ ఆరోగ్యం ఇంతకుముందుకన్నా మేలుగా వుంటుంది. బాహ్య గౌరవం, ఆడంబరం బాగుంటవి. ధనాదాయం కూడా పెరుగుతుంది. వారం రెండవ భాగంలో ప్రోత్సాహకరంగా వుంటుంది. 13, 14 లలో మీ శ్రమ ఫలిస్తుంది. ఇతరుల సహాయంవల్ల కార్యసిద్ధి, మిత్రలాభం.

* * *

కన్య: (ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా.)

ఈవారం మీరు ధైర్యంతో అన్ని పనులు సాధించుకోగలుగుతారు ఇతరులు ఏవిధంగా అనుకున్నా న్యాయము, అందుకుతోడు దైవబలము మీపక్షంలో ఉండటంవల్ల, మీ మార్గంలో ఎన్ని ఆటంకాలు కనుపిస్తున్నా ఉత్సాహంతో ముందుకుపోగలుగుతారు. మొదట మిమ్ములను సందేహించిన మనుషులుకూడా ఈ సమయంలో ఆదరించి సహాయం చేస్తారు. ప్రధానంగా ఇంతవు

ముందు ఏవిధంగాను నిర్ణయం కాకుండా చిమ్మల్ని చికాకు పెడుతున్న అనేక సమస్యలు ఈవారంలో తీరిపోతవి. క్రొత్త పద్ధతితో ఆదాయం అభివృద్ధికాగల సూచనలున్నవి. మధ్యలో ఒకానొక సమయంలో మీరు తొందరపడి ప్రవర్తించటంవల్ల ఇతరుల మనస్సుకు బాధకలుగగల సూచనలున్నవి. విలువగలవస్తువులు కొంటారు. మనశ్శాంతి లభిస్తుంది. అధికారులవల్ల అనుకూలత కలుగుతుంది. ప్రయాణాలు మీరు అనుకున్నంత ప్రయోజనకరంగా కనుపించవు. 12, 13, 14 లలో అసంతృప్తి, దుర్వార్తలు.

తుల:

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈవారం మీరు అనుకునేది ఒకటి. చివరకు జరిగేది మరొకటి. మనస్సులో ఏదో ఒక విషయాన్ని గురించి ఆలోచిస్తూ ఉంటారు. ప్రాణమిత్రులు అని చెప్పుకోతగిన మనుష్యులు కూడా మిమ్మల్ని సందేహించటంవల్ల నిరుత్సాహము ఆందోళన కలుగుతవి ఆదాయము, గౌరవము లోపించకపోయినా మనశ్శాంతి మాత్రం కొరతగా కనిపిస్తు ఉంటుంది. దూరమందున్న బంధుమిత్రులు మీ సహాయం కోరుతారు. ముందు తొందరపడిచేసిన పనులు ఈ సమయంలో భారంగా కనుపించగలవు. ఏ సందర్భంలోను ఇతరులతో చనువుగా ఉండటం మంచిది కాదు. మీ మంచితనాన్ని వినియోగించుకుని మీకు అపకారం చేయగల మనుష్యులు తటస్థపడతారు. కుటుంబంలో కారణం లేని కలహాలురాగల అవకాశాలున్నవి. అన్ని విషయాలలోను నిదానం అవసరం. 13 14, 15 లో కలహ సూచనలు, వాహనభయం.

* * *

వృశ్చికం:

(విశాఖ 4 వ పాదం అనూరాధ జ్యేష్ఠ)

ప్రస్తుతం పేరుప్రతిష్టలు మాత్రం బాగుంటవి. మీ శక్తిసామర్థ్యాలు బాగా వినియోగించుకుని కార్యసిద్ధిని పొందగలుగుతారు. ఆరంభంలో కలహాలు, ఆటంకాలు రాకుండా ఏ పనీ జరగదు. అయితే పర్యవసానంలో ఉత్తమంగాను, సంతృప్తికరంగాను నెరవేరుతవి. కుటుంబంలో శుభపుణ్యకార్యాలు జరుగుతవి. అనేకసందర్భాలలో మీకు సహాయం చేస్తామని చెప్పిన స్నేహితులు ముఖం తప్పించుకునిపోతారు. మీ వృత్తి వ్యాపారాదులలో శ్రమ కనుపిస్తుంది. కాని ఉత్సాహం మాత్రం తగ్గదు. ఈ సమయంలో మిమ్మల్ని చూచి ఓర్వలేనివారు కొందరు మీకు మీ మిత్రులకూమధ్యకలహాలు తీసుకుని వస్తారు. అపవాదులు కూడా ప్రచారం చేస్తారు. ఈశ్వరానుగ్రహంవల్ల మీకు ఏ విధంగాను అపకారం కలుగదు. 16, 17 లలో శుభసూచనలు. భాగ్యవృద్ధి, బంధుమిత్ర దర్శనం

* * *

ధనుస్సు:

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా)

ప్రతిపనీ ముందుగా యోచించి ఒకప్లాను నిర్ణయించుకుని ఆ ప్రకారం జరుపుకొనటానికి ప్రయత్నిస్తారు. కాని పరిస్థితులు మాత్రం అందుకు అనుకూలించకపోవటం వల్ల మీ ఆలోచనలను మార్చుకుంటూ ముందుకుపోవలసి వస్తుంది. మీరు ఎంత సామర్థ్యం కలవారైనా కొన్ని సమయాలలో ఇతరులసహాయం ఎదురు చూడవలసి వస్తుంది. ఈ సమయంలో దూరప్రయాణాలు చేయవలసి వస్తుంది. తూర్పు ఉత్తర దిక్కులనుంచి ఆందోళనకలిగే వార్తలు వస్తవి. పిల్లల ఆరోగ్యం బాగుండకపోవటం వల్ల మనశ్శాంతి తగ్గుతుంది. వృత్తి వ్యాపారాదుల్లో డబ్బు ఇబ్బంది కనుపిస్తూ ఉంటుంది. కాని మీ గౌరవానికిగాని, మీ కార్యక్రమాలకు గాని భంగంరాదు. పేరుప్రతిష్ఠలకోసం వృధాఖర్చులు పైన వేసుకుంటారు. అజాగ్రత్తవల్ల వస్తునష్టం కలిగే సూచలున్నవి. 12 13 లలో సుఖభంగం త్రిప్పట, మిత్రవిరోధం.

* * *

మకరం:

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం ధనిష్ఠ 1, 2 పా)

క్రమక్రమంగా వాతావరణం మీకు అనుకూలంగా మారటంవల్ల ఇంతకుముందు మీరు ప్రయత్నించినా నెరవేరని అనేక పనులు మీకు అనుకూలిస్తవి. ధనాదాయం కూడా పెరుగుతుంది. సంఘంలో పేరుప్రతిష్ఠలు పెరిగి ముందు ముందు ఉన్నతస్థితికిరాగల అవకాశాలు ఉన్నవి. వారం మధ్యలో వాహనములు లేక ఆయుధములు ఉపయోగించుకునే సందర్భంలో బాధకలుగగల సూచనలున్నవి. జాగ్రత్తగా ఉండండి ఆత్మీయులవల్ల ఆదరాభిమానాలు లభిస్తవి. లాభదాయకమైన ప్రయాణాలు చేస్తారు. బంధువులవద్దనుంచి శుభవార్తలు తెలుస్తవి. ప్రస్తుతం ధనాదాయమార్గాలలో చిక్కులు కనుపించవుగాని శ్రమపడి సంపాదించవలసి వస్తుంది. అధికారులవల జరుగవలసినపనులు సంతృప్తికరంగా నెరవేరుతవి. 11, 12 లలో కుటుంబంలోని వారికి అసౌఖ్యం వృత్తిలో పోటీలు, అపవాదులు.

కుంభం:

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

మానసికంగానూ, బాహ్య విషయాలలోనూ ఈ సమయంలో ప్రోత్సాహకరమైన మార్పులు రాగలవు. వృత్తిలో గౌరవం, పలుకుబడి పెరుగుతవి. మీ సుంచితనము, న్యాయబుద్ధి చక్కగా ఉపయోగించి పోటీవారిలో మెప్పు, ఆదరాభిమానాలు సంపాదించుకోగలుగుతారు. ధనాదాయం బాగుంటుంది. కుటుంబవిషయాలలో కొంత అసంతృప్తి కనుపిస్తుంది. కాని తొందర పడకుండా ఉండటం మంచిది. పుణ్యకథాకాలక్షేపములు, దైవకార్యములు మొదలయిన వాటిలో పాల్గొంటారు. ఉన్నతస్థితియందున్నవారితో పరిచయం లభిస్తుంది. దక్షిణ దిక్కునుంచి మనస్సుకు ఆందోళన, ఆశ్చర్యము కలుగగలవార్తలు తెలుస్తవి. ఈ సమయంలో మీ దేహసౌఖ్యం కొంత లోపంగా కనుపిస్తుంది. అయితే అందువల్ల నిరుత్సాహం కలుగదు. మీ కార్యక్రమాలకున్ను అభ్యంతరంరాదు. 16, 17 లలో వాహనభయం, కలహసూచనలు, మీ మనస్సుకు విరుద్ధమైనపనులు చేయవలసిరావటం.

* * *

మీనం:

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి)

ప్రతిపని భారంగా ఉన్నదని భావిస్తూ సాధ్యమైనంత దూరంగా ఉండటానికి ప్రయత్నిస్తారు. కాని మీకు తెలియకుండానే ఒక్కొక్క కార్యరంగంలోనూ ప్రవేశించటం జరుగుతుంది. దైవానుగ్రహం వల్ల ఎలాటి చిక్కులు రావు. గౌరవం లభిస్తుంది. ఆదాయం పెరుగుతుంది. ఖర్చులు కూడా అధికంగా ఉంటవి. వస్త్రాలు, ఆభరణాలు మొదలయినవి కొనటంవల్ల గాని, విలాసవినోదాల నిమిత్తంగాని విశేషంగా ధనవ్యయం అవుతుంది. ఆ ప్తబంధువుల వద్దనుంచి శుభవార్తలు తెలియగలవు. వ్యవహారరంగంలో మీరు అనుకున్నంత సులభంగా ఏ పనీ జరుగదు. ఈ వారం సంచారం అధికంగా ఉంటుంది. ఆరంభంలో మీరు ప్రయత్నించినా జరుగని ముఖ్యమైన పనులు వారం రెండవభాగంలో చాలా సులభంగాను, సంతృప్తికరంగాను జరుగగలవు. స్త్రీలతో కలహాలు రాగల సూచనలున్నవి. వారంచివరలో ఉష్ణసంబంధమైన అనారోగ్యం చేస్తుంది. 13, 14 లలో ఆదాయవృద్ధి, సంఘకార్యాలు, అకస్మాత్తుగా కోపం. ★

సినిమా

బొంబాయిలేఖ
భారీచిత్రాల స్థితిగతులు

చాలామందిలాగే సినిమావారికీ డబ్బంటే చాలా యిష్టం. ఆ తరవాత చెప్పుకో తగ్గది డబ్బు అని కొందరు అంటారు. ఆ తరవాత చెప్పుకోతగ్గది డబ్బు అని మరికొందరి నమ్మకం. కాదూ (లేదా ఏవొక్కటో) కాక సినిమా కళాకారులందరికీ ప్రీతిపాత్రమైనది-ప్రతి కళాకారుడూ కోరేది-ప్రోత్సాహం. ఈ విషయంలో భేదాభిప్రాయాలకు అవకాశం లేదు. గిట్టనివాళ్లు ఏమన్నా, కళాకారులు కేవలం డబ్బుకోసమే తాపత్రయపడరు. తమ విద్యను నలుగురూ మెచ్చుకుని, మరింతగా ప్రదర్శించడానికి ప్రోత్సాహం ఇవ్వాలని ఆశిస్తారు. ప్రోత్సాహానికి బహుమతి ఒక చిహ్నం. హాలీవుడ్‌లో మోషన్‌పిక్చర్ అకాడమీవారి బహుమతి 'ఆస్కార్' కోసం ఆశించని నటులూ, టెక్నిషియనులూ నిర్మాతలూ ఉండరు. కొందరు యావజ్జీవితం ఆ బహుమతికోసమే కృషి చేస్తారు. తమకళలో పరాకాష్ఠనందుకున్నారనడానికి అదొక ప్రమాణం అని నమ్మకం. మనదేశంలో బహు విధాలైన బహుమతులున్నాయి.

సంగీత నాటక అకాడమీవారి సత్కారం గౌరవభాజనమైన వాటిలో ఒకటి. వీరి బహుమతులను ఇంతవరకు అందుకున్నవారు దుర్గాఖోటే, సచిన్‌దేవబర్మన్, అశోక్ కుమార్.

ఉత్తమ చలనచిత్రాలకు మాత్రం లభించే రాష్ట్రపతి బహుమతులున్నాయి. ఇవి కాక కొన్ని పత్రికలు వోటా ప్రజాభిప్రాయం ద్వారాను, తమ అభిప్రాయంతోనూ ఉత్తమ చిత్రాలనూ నటులనూ ఎన్నిక చేసూ బహుమతులిస్తున్నాయి. ఈ మధ్యనే ఫిలిం జర్నలిస్టుల సమితికూడా ఉత్తమకళాకారులను ఎన్నిక చేసి సత్కరించడం ఆరంభించింది.

ఈ అన్ని రకాల బహుమతులలోనూ, ఏవీ నూటికి నూరుపాళ్ళు సంతృప్తికరంగా ఏర్పాటయినట్లు తోచదు. ఈమాట చాలామంది అంటున్నారు. అకాడమీల పేరిట, ప్రభుత్వం పేరిట బహుమతులకు అర్హులను నిర్ణయించే సంఘాలలో సభ్యులు చాలమందికి సినిమాలంటే చిన్నచూపు. కొందరికి భారతీయ చిత్రాలంటే చిన్నచూపు. కొందరు పాతకాలపు మనుషులు; కొత్తను మన్నించని వారు. మరి కొందరు ఏనాడూ ఒక్క "ఇండియన్ ఫిల్మ్" చూసిన పాపాన పోరు. అద్యక్షత వహించాల్సి వచ్చినసే తప్ప.

ఇక బాలట్ పద్ధతి బహుమతులు ఎంత కట్టుదిట్టంగా న్యాయంగా జరపాలన్నా ఏవో కొన్ని లోపాలూ దోషాలు జరగటం తప్పటం లేదు.

ఈస్థితిలో అన్ని విధాలా ఉన్న వాటిలో 'ఫిలింజర్నలిస్టుల' సమితి బహుమతులే ఎక్కువగా మన్నించతగ్గవనిపిస్తోంది. ఇక్కడా తీర్పు పదకొండుమంది చేతుల్లోనే ఉన్నా, కనీసం వారు మరో యాభైమంది సగౌరవంగా ఎన్నిక చేసినవారై ఉంటారు. ఏడాదిపొడుగునా చిత్రాలు—విదేశీయ చిత్రాలేకాక దేశీయచిత్రాలు,అన్నీ చూస్తూ ఉంటారు. సినిమా అసలు ఏమిటో అసలు మిగతా వారికన్న వీరికి ఎక్కువ తెలుస్తుంది. తెలుసుకోవాలని తిప్పలు పడతారు గనక; మంచీ చెడ్డా చూసి వర్ణించుకుంటారు గనక. ప్రమాణాలు అనగా నేమి అవేవి కూడా తెలిసి ఉంటుంది.

ఉన్నవాటిలో అన్నివిధాలా మెరుగైనదైనా ఈ సమితిలో కూడా కొన్ని లోపాలు లేకపోలేదు. బహుమతి నిర్ణాయక సంఘంలో సభ్యులు అందరూ ఆయాపత్రికల సినిమా విమర్శకులు కారు. అంటే ఈ మిగిలిన కొందరు కొన్ని చిత్రాలు చూసి ఉండకపోవడానికి అవకాశం ఉంది. ఈ విధంగా ఈ కమిటీ నిర్ణయాలు కొంచెం వెలితి అనిపిస్తాయి. పైయేటికి ఈలోపం సవరించుకుంటే, బహుమతులకు పూర్తి గౌరవం లభిస్తుందనడానికి సందేహం లేదు.

ఈయేడాది బహుమతులుకూడా పూర్తిగా నిర్దుష్టమనడానికి అవకాశం లేదు. ఉత్తమ చిత్రంగా తలాక్‌ను ఎన్నిక చేశారు. అది బాగుంది. అయితే ఉత్తమ దర్శకుడుగా బిమల్ రాయ్‌ని (మధుమతికి) ఎన్నిక చేయడంలో సబబు లోపించింది. 'తలాక్' చిత్రం కథకూ బహుమతి రాలేదు, అందులో నటులకూ రాలేదు; దర్శకత్వానికీ రాలేదు. అప్పుడు దేనికోసం దాన్ని ఉత్తమచిత్రమన్నట్లు, ఒకటి మంచి చిత్రం అయినపుడు దర్శకత్వం గొప్పగా ఉండకపోతే ఎలా సాధ్యం అవుతుంది. పైగా, మధుమతిలో బిమల్ రాయ్ దర్శకత్వ ప్రతిభ మరీ ఉక్కిరిబిక్కిరిచేసేదిగా ఏమీ లేదుకూడా. ఈ విధంగా ఉత్తమ దర్శకుడి బహుమతి తలాక్ తీసిన మహేష్‌కౌల్‌కే ఇవ్వాల్సిందని తోస్తుంది.



ఎం. ఎ. వి. వారి 'ఆలుమగలు' చిత్రంలో జగ్గయ్య, జానకి

ప్రదీప్ ఉత్తమశ్రేణి గేయ రచయిత అనడానికి సందేహంలేదు; కాని తలాక్ చిత్రంలో ఆయన వ్రాసిన గేయాలు ఆయన స్థాయికి తగినవిగా లేవు. ఆ బహుమతి కాలాపానీలో పాటలు వ్రాసిన మజ్రూహ్‌కు ఇవ్వ వలసినదనిపిస్తుంది. అభిప్రాయాలలో భేదాలకు ఎప్పుడూ అవకాశం ఉంటుంది. అయినా సాధ్యమైనంతవరకు అందరికీ సబబు అనిపించే నిర్ణయాలు చేయడం మంచిది. ఉదాహరణకు ఉత్తమ సంగీత దర్శకుడి బహుమతి కాలాపానీలో సంగీతం పేరిట ఎస్. డి. బర్మన్‌కు ఇస్తే బాగుండునని నా అభిప్రాయం. అయితే, సువర్ణసుందరి సంగీతం చేసిన ఆదినారాయణ రావుకు ఇవ్వడం వల్ల బాధకు కోపం రాలేదు. సువర్ణసుందరిలో వినిపించిన విశిష్టమైన సంగీతం కూడా బహుమతికి అర్హమనే అనిపించింది. ఇంచుమించు భేదాభిప్రాయాల వారందరూ హర్షించి ఆమోదించిన తీర్పు ఇది. మిగతావి కూడా ఇలా ఉండి ఉంటే బాగుండును.

భారీ చిత్రాలు

'భారీ' తారాగణం, భారీ సెట్టింగులూ హంగులూ ఉన్నాయనగానే కథా కమామిషూ ఏమిటని చూడక కళ్లుమూసుకుని డబ్బు విడజిమ్మిన డిస్ట్రిబ్యూటర్లంతా, ఇపుడు భారీ చిత్రాలకు కళ్లు తెరుచుకుని కూడా డబ్బు ఇవ్వడానికి భయపడుతున్నారు. కొందరు భారీ చిత్రాలంటే గజగజ వణికిపోతున్నారు. డబ్బు పెట్టేసిన వాళ్లనిచూస్తే జాలేస్తుందని కొందరు అంటున్నారు. ఇస్తామని మాటయిచ్చినవాళ్లు అడిగినప్పుడు ఇక్కడ కాకపోతే ఇంకెక్కడ అని ఒప్పందాలు రద్దుచేస్తున్నారు. పోయిన సంతలో, రాజ్ కపూర్ హీరోగా ఉన్న రెండు చిత్రాలకు డిస్ట్రిబ్యూషన్ ఒప్పందాలు ఇంతవరకూ కుదరలేదు. పెద్ద తారలున్నంత మాత్రాన దారుణంగా లాభాలు వచ్చేసి డబ్బుదాచుకోడానికి గదులు కట్టించాల్సిన అవసరం ఉంటుందన్న భయం బొత్తిగా లేకుండా పోతోంది. పెద్ద తారల మూలాన్నే (వారు వేళకి రాక) మామూలు చిత్రాలు భారీ చిత్రాలు అవుతున్నాయి. నిర్మాణం రెండేళ్లు. దాన్నిబట్టి ఖర్చు కోటేదు లక్షలు. ఇంతడబ్బు పెట్టాక ఎక్కడ నష్టంవస్తుందోనని రెండు పెద్ద డాన్సులు, ఒకదానికిరంగులు. రెండిటికీ చెరి అరవై వేల ఖర్చుతో సెట్‌లు. అది 'భారీ' కాదని ఎవరనగలరు? తీరా, అది విడుదల అయ్యాక ఈ తారాబలం ఏమీ పనిచెయ్యటం లేదని ఇటీవల అనేకచిత్రాలు ఋజువు చేశాయి.

అందుకని ఈనాడు క్రమంగా, మంచి కథ ఉంటే, 'చిన్న' నటులతో చౌకగా చక్కగా తీసే చిత్రాలమీదనే పెట్టుబడిదారులకు కూడా మోజు కలుగుతోంది. కథ, చిత్రణ బాగుండకపోతే ఎన్ని హంగులు చేసినా 'లాభం' లేదని గ్రహిస్తున్నారు.

దీనివల్ల ఒక 'భారీ' చిత్రానికి పెట్టే డబ్బుతో మూడు చిన్న, మంచి చిత్రాలు తీయవచ్చునని మూడిటిలోను ఏవో కటిబాగా పోగినా లాభమేనని గ్రహిస్తున్నారు. కాలీ టోపీ లాల్ రుమాల్, బాజిగర్, కంగన్, దిల్ దేకా దేఖో వంటి చిత్రాల ఆర్థిక విజయం ఈ అభిప్రాయాన్ని బలపరుస్తోంది. అందువలన ఈనాడు నాచేనాగిన్ బాజే బీన్, సచ్చీమోతీ, బరాత్, ఛోటీ ఛోటీ బాతే, ఏ బొంబై హై, సూపర్ మాన్ వంటి చిత్రాలమీద అందరికీ గురి పెరుగుతోంది. వీటిలో మొదటి నాలుగింటి కథలూ తెలుసు. నాలుగింటికీ బలాలూ కొ ఉన్నాయి. తీరు తెన్నూ ఉన్నాయి. జవం బలం ఉన్నాయి.



సాహిణీవారి 'బండరాముడు' చిత్రంలో సావిత్రి, రామారావు.

రికార్డు

35 రోజులలో 32 రోజులు వరసగా షూటింగ్ సాగించడం అరుదుగా జరిగేపని. ఇది చలనచిత్ర నిర్మాణచరిత్రలోనే ఎన్నతగ్గ రికార్డు. (తెలుగులో లక్ష్మమ్మ కథ చిత్రం 30 రోజుల్లో పూర్తిచేశారు) నియోలైట్ ఫిలింస్ వారి పోలీస్ డిటెక్టివ్ చిత్రం దర్శకుడు నానాభాయ్ భట్ ఈ 32 రోజులలోను 12 సెట్‌లమీద పనిచేసి ఎనిమిదిరీళ్లు షూట్ చేశాడు. చిత్రంలోని నటీనటులు దాదాపు అందరూ—శ్యామ, సుకేష్, షేవిక్, వమ్మి, జీనియస్, లిలియన్, జయశ్రీ, గడ్కర్, అక్బర్, రామ్ కమలానీ, భగవాన్, పాల్గొన్నారు. చింపంజీ పెడ్రో ఇందులో చాలా హడావుడి చేస్తుంది.

ఇదొక్కటే నానాభాయ్ భట్ ఘనత కాదు; ఈ 35 రోజుల్లోనే, రామన్ స్టుడి



భాస్కర్ ప్రొడక్షన్స్‌వారి 'మనోరమ'లో బాలయ్య, కృష్ణకుమారి

చిత్రసమీక్ష:

భాస్కర్ ప్రొడక్షన్స్‌వారి మనోరమ

చెప్పదలచుకున్న ముక్క తేల్చుకుని దాని చుట్టూరా కథ అల్లడం, సంఘటనలు కల్పించడం లోకంమీద కథకులపద్ధతి. సినీలోకం మీద తీరువేరు. చూపదలచుకున్న సన్నివేశాలూ, బుక్ చేయదలుచుకున్న నటులూ అక్కడ ముఖ్యం. సరదాగా ఉండే సీనులూ, ఏడిచేవి, నవ్వేవి, నవ్వించేవి ఏర్పరచుకుని, ఆ ధరిమేనా వాటన్నిటినీ కలిపి పట్టుకునేందుకు 'ఇరుసు'ను ఏర్పాటుచేస్తారు అనిపిస్తుంది. మనోరమ (భాస్కర్ ప్రొడక్షన్స్) చిత్రంలో కథ వరసకూడా ఇలాగే అనిపిస్తుంది. ఇరుసుఅర్భకమైనదనీ అనిపిస్తుంది. అయితే అర్భకంగా కనబడేవన్నీ అర్భకాలూ కావు అసంభవంగా కనపడేవన్నీ అసంభవాలూ కావు.

ఇందులో చిన్నది మనోరమ, ఒక కలవారి బిడ్డడికి హృదయం పరటాఇస్తుంది. తీరా పెళ్లి సంగతి నిశ్చయించుకునే వేళకు ఆమెకు ఒక సమస్య ఎదురవుతుంది. కళ్లూ, [illegible] కనకవన్ను లేకుండా ఉన్న కన్నతండ్రీ, పెంచి [illegible] తల్లిగాని తని తిరగడానికి ఆస్తిగానిలేని చిన్న తమ్ముడూ, తను అత్తవారింటికి వెళ్లాక ఏంకావాలీ అని. అత్తవారు ఒప్పుకొన్నా తండ్రి ఒప్పుకోడు. తనకి తెలుసు. ఈ విషయమై ఆ అమ్మడు ఓరాత్రిపూట తన తెలుగు సినీమా ఛాయలతో మంచీ చెడ్డా మాట్లాడుతుంది. తెల్లచీర బొమ్మ త్యాగం చెయ్యమంటుంది అలవాటు ప్రకారం. నల్లచీరబొమ్మ పెళ్లి చేసుకోమంటుంది. ఈ రెంటినీకాక, (దర్శకరచయితలూ కాక) మరో కన్నతండ్రినో భర్తనో సలహా అడిగితే ఇంత సినిమాకథ జరిగేదికాదని గిట్టనివాళ్ళు అనుకున్నా చిన్నపిల్లకాబట్టి తోచిన నిర్ణయం చేసుకుని, తను ప్రేమించిన మోహన్‌తో పెళ్ళిచేసుకోనని చెప్పి ఊరువదలి దక్కొ పోతుంది.

ఈ అంశమే మనోరమ చిత్రంలో కొత్తది. ఆతరవాత మంచి అక్కగారు త్యాగమూ, ఒక చిన్న ఉద్యోగమూ చేస్తూ (మీరు సినిమాకి ఆలస్యంగా వెళ్ళినా కృష్ణకుమారి వాలకంచూస్తే రెండురేళ్ల క్రితం ఈమె దారుణమైన త్యాగంచేసి ఉంటుందని సులువుగా తెలిసిపోతుంది) తమ్ముడిని పెంచి పెద్దవాణ్ణిచేసి పెళ్లి చేయిస్తుంది. పాతసినీ అనుభవాలనుబట్టి, కొత్తకోడలు వచ్చాక మనోరమ మీద దొంగతనం నేరం పడుతుందని మీరు ఊహిస్తే అతురాలారైతే. అక్కణ్ణించి ఆమె ఒక(పక్కని) నేపథ్యగీతంసాయంతో, స్వగ్రామానికి నడిచివచ్చి తాను ప్రేమించిన డాక్టరు ఇంట్లోనే అతనికుమారుడికి దాదిగా చేరుతుంది.

ఆ అబ్బాయి కూడా మనోరమ వెళిపోయిన తరవాత ఏమంత కులాసాగా ఉండడు. మనోరమబదులు మరోరమను, తల్లి బలవంతాన పెళ్లాడినా ఏలుకోక దాన్ని క్షోభ పెడతాడు. తాను పడతాడు. చివరకు విసుగెత్తి దేశాంతరం వెళ్ళి, ఇక్కడ మనోరమ తమ్ముడు పెరిగి ఉద్యోగస్థుడై అక్కగార్ని ఇల్లువెళ్లగొట్టేవరకూ—ఓ పది పదహారేళ్ళపాటు క్షుణ్ణంగా వైద్యం చదువుకొని డాక్టరైవస్తాడు. మనోరమ కారుకిందపడితే ఆపరేషన్‌చేసి కాపాడదాని కనుకోకండి. అలాంటివన్నీ పెట్టి కథను పాడుచెయ్యలేదు. ఉన్నవేవో ఆరంభంలోనే ఉన్నాయి. తనఇంట్లో దాదిగామనోరమను చూడగానే గుర్తించి, తనక్షోభను తెలిపి తనను మన్నించుకోమని ప్రాధేయపడతాడు. మనోరమ అతన్ని మందలించి, కట్టుకున్న పిల్ల చాలాయోగ్యురాలనీ ఆమెను ఏలుకుని సుఖపెట్టమనీ చెబుతుంది. ఇదంతావిన్న (వింటుందిలెండి) డాక్టర్ భార్య, కథ

బొంబాయి లేఖ

రూలో పగటివేళల 'పోలీస్ డిటెక్టివ్' షూటింగ్ జరుపుతూ, మరోకవంక కర్దాన్ స్టుడియోలో 'మదాం ఎక్స్‌పైజడ్' చిత్రానికి సెట్ వేయించి, రాత్రిపూట అక్కడ పనిచేసి ఆచిత్రం చివరిభాగాలు తీసి పూర్తి చేశాడు!

ఇలా నానా హైరాణాపడి పనిచేసినా నానాభాయిజీకి అలసటలేదు. చేతి నిండా పని కాబట్టి ఈపాటికే హైరాణ అలవాటై పోయివుండాలి.

సహాయ నిధి

పోలీస్ డిటెక్టివ్, మదాం ఎక్స్‌పైజడ్ చిత్రాల నిర్మాతలు రామ్‌కమ్లానీ, బల్వంత్ భట్‌లు సినిమా కళాకారులలో వెనకబడి పోయి ఆర్థికంగా బాధలుపడేవారిని ఆదుకోవడానికి ఒక నిధి ఏర్పరచాలని ప్రయత్నిస్తున్నారు. ఆపథకం ప్రకారం, ప్రతి నిర్మాత, కొత్త చిత్రం ఆరంభించి ముగించేలోగా ఆ చిత్రం పేరిట ఒక వెయ్యి రూపాయలు ఈ నిధికి విరాళం ఇవ్వాలి. నిర్మాణసమయంలో చిల్లర మల్లర ఖర్చులకు, తలాతోకా లేని వాటికీ డబ్బు వెదజల్లే నిర్మాతలకు ఇలాటి కారుణ్యకార్యానికి దానం ఇవ్వడం కష్టం కాకూడదు. ఆఖరికి పెద్ద తారలకు మోహమాటంకొద్దీ కారుల్లో పెట్రోలు పోయించడానికి అయే ఖర్చును ఇటు మళ్ళించినా చాలు.

చార్లీ పునరాగమనం

హాస్యప్రియులకు ఆహ్లాదకరమైన వార్త ఒకటి ఉంది. కిందటితరంలో అగ్రశ్రేణి హాస్యనటుడుగా అందరి గౌరవాభిమానాలను చూరగొన్న చార్లీ తిరిగి తెరకు వస్తున్నాడు. దేశవిభజన తరువాత ఆయన పాకిస్తాన్ వెళ్ళిపోయాడు. ఇపుడు చందులాల్ షా కొత్తచిత్రం 'అకేలీమత్ జైయో'లో నటిస్తున్నాడు. ఇందులో నాయికానాయకులు మీనాకుమారి, రాజేంద్రకుమార్.

సంగీత దర్శకుడు మదనమోహన్.

—టచ్‌స్టోన్.

విషమస్థితికి వచ్చిందని గ్రహించి, పూర్వాపరాలూ, బాక్సాఫీసు సూత్రాలూ, సంప్రదాయాలూ తెలుగు సినిమా చివర హీరో హీరోయినులే మిగలాలన్న మర్యాదలూ ఆలోచించుకొంటుంది. పదిపన్నెండు ట్రిక్ షాట్ లలో టెక్నికల్ గా మథనపడుతుంది. (మనిషి హృదయంలో గ్రాఫిక్ గా బాధను చూపలేకపోతే ఫోటో గ్రాఫిక్ గా సాధించవచ్చు.) ప్రేక్షకులకూ ఆఖరికి పాటె పాత్రలకూ కూడా ఆమెపట్ల సానుభూతివున్నా, దర్శక రచయితలకు మార్గాంతరం కుదరక, ఎలాగా కళ్ళుతిరుగుతున్నాయి కాబట్టి మేడ మెట్లమీంచి సహజంగా దొర్లిపొమ్మని ఆమెకు సలహాయిస్తారు. ఆమె ఆ సలహా మన్నించి. ఖర్చయిపోవడమే కాక, పోయేముందు భర్తనూ మనోరమనూ కలిపి, కిల్లాడిని ఒప్పగించి కన్నుమూస్తుంది.

ఈవిధంగా పాతమార్గంలోనే కొత్త అడుగులు వేసుకుంటూ సాగిన యీ చిత్రం ఇటీవలి చిత్రాలకన్న మెరుగుగా, కాలక్షేపానికి యోగ్యంగా వుంది. డాక్టరుగా బాలయ్య సబబుగా నటించాడు. మూడు నాలుగు తెలుగుచిత్రాలలో నటించికూడా మితిమీరలేకపోవడంవల్ల బాలయ్యముమ్ముందు ఈసాయిని స్థిరపరుచుకుని రాణిస్తాడని ఆశ కలుగుతోంది.

మనోరమపాత్ర ధరించిన కృష్ణకుమారి కూడా అందంగా వుంది, సాఫీగా నటించింది. సినీమార్కు త్యాగిలా కనుపించడానికి కృషి చేయకపోతే ఇంకా రాణించేదనిపించింది. అయితే, ఇద్దరు జపానీయులు జర్మన్ వ్యాకరణం గురించి, ఉచ్చారణ గురించి ఫ్రెంచిభాషలో వాదించుకుంటున్నట్టుగా, ఎదటివాళ్ళని హైరాణ పెడుతూ తాను పడుతూ మాట్లాడే తండ్రి (పెరుమాళ్లు) ని సముదాయించే తీరు అంతకన్న మహాత్యాగిలా పోజు పెట్టినా పెద్దఅపరాధం కాజాలదు. అలా అతిగా వ్యవహరించే తండ్రులు ఉండడం అసంభవం అనటంలేదు. ఈ కథకి ప్రాతిపదిక అయిన మనోరమ పెళ్ళి నిర్ణయంలాగే అదీ సంభవమే.

మిగతావారిలో డాక్టరు తల్లిగా మాలతి సమర్థంగా కొరి రాక్షస చేసింది. భార్యగా ఆదోని లక్ష్మి దయనీయమైన పాత్రను దయనీయంగా నిర్వహించింది. స్థూలంగా, ఛాయాగ్రహణ సమయంలో దర్శకుడుగానూ, దర్శకత్వం చేయాల్సినవేళ ఛాయాగ్రాహకుడుగానూ వ్యవహరించిన కమల్ ఘోష్ ఈ కథలో హరనాథ్ (మనోరమ తమ్ముడు) అక్కను వెళ్ళగొట్టినందుకు పశ్చాత్తాపం పడేవేళ ఎలా వ్యవహరించాలో తేల్చుకోనందువల్ల ఆ భాగం చిత్రణా, హరనాథ్ నటనా రెండోరకం సాంఘిక నాటకంలో నాలుగో అంకంలా తయారయ్యాయి. అంతకుముందర సన్నివేశాలలో హరనాథ్ రాజా హాయిగా తిరిగాడు.


ఈ చిత్రంలో 14 [illegible]

నికి, అధరమేనా ఆగడానికి తోడ్పడిన రమణారెడ్డి, సూర్యకాంతం, విడిగానూ, జమిలిగానూ కూడా హుషారైన హాస్యం చేసి ఎక్కడికక్కడ ప్రేక్షకులను ఉత్సాహపరుస్తారు. కొన్నిచోట్ల మాటలూ చేష్టలూ కట్టుతప్పినా మొత్తంమీద బాగున్నాయి. జీవితంలోవలెనే తెలుగు సినిమాలోకూడా సుఖదుఃఖాలు ఒకటివెనుక ఒకటి రావాలన్న సూత్రాన్ని మన్నించి,— తెలుగుసినిమాకూ జీవితానికీ సంబంధం లేదంటూ గిట్టనివాళ్లు చేసే విమర్శలను పడగొట్టిన దర్శకుడికి ఈ సందర్భంలోనే అభినందనలు చెప్పుకోవాలి.

కథావస్తువుకు తగ్గవిధంగా

సముద్రాల జూనియర్ ఈ చిత్రానికి సంభాషణలు వ్రాసి రక్తికట్టడానికి తోడ్పడ్డారు. పాటలు కొసరాజూ, సముద్రాలజూ వ్రాశారు. పాటలగురించి చెప్పుకోవలసింది ఆట్టేలేకపోయినా రమేష్ నాయుడు సమకూర్చిన సంగీతం లలితంగా సుకుమారంగా ఉంది. హిందీ గాయకుడు తలత్ మహమూద్ చేత (తొలిసారి) మూడు పాటలు పాడించారు. ఆయనతో సుశీల పాడింది. పాటలన్నీ శ్రుతిమధురంగా, మృదువుగా ఉన్నాయి. చిత్రం ఆరంభంలో నేపథ్య వాద్యసంగీతం కూడా అత్యంత ఆహ్లాదకరంగా ఉంది.

★



నవ్యకళాపిక్చర్సువారి తొలిచిత్రానికి ప్రారంభోత్సవం జరిగిన సందర్భంలో తీసిన చిత్రం. నిర్మాత కె. ఎల్. చౌదరి, నటుడు బాలయ్య, రచయిత, దర్శకుడూ అనిసెట్టి, సంగీత దర్శకుడు రమేష్, నటులు కె. వి. యస్. శర్మ, పెరుమాళ్లు.

వార్తావరణం

సంగీత దర్శకుడు రమేష్ నాయుడు రీరికార్డింగ్ మీద ఎక్కువగా గౌరవం ఉన్న వారిలో ఒకరు. ప్రకాష్ వారి 'రేణుకా మాహాత్మ్యం' చిత్రానికి శాస్త్రీయ సంగీతం హద్దులు ఎక్కడా మీరకుండానే సింఫనీ పద్ధతిలో వాద్యాలను మేళవించి కొత్తరహా సంగీతం వినిపించడానికి కృషిచేస్తున్నారు.

* * *

నవ్యకళా పిక్చర్స్ అనే సంస్థ తలపెట్టిన సాంఘిక చిత్రానికి విజయదశమినాడు ప్రారంభోత్సవం పూజ జరిగాయి. రచయిత అనిసెట్టి సుబ్బారావు ఈ చిత్రానికి తొలిసారిగా దర్శకత్వం నిర్వహించబోతున్నారు. సంగీతం రమేష్ నాయుడు సమకూర్చుతారు, కెమెరా నిమాయిఘోష్. నిర్మాత కె. ఎల్. చౌదరి.

సంగీత దర్శకుడు సుసర్ల దక్షిణామూర్తి, తమ ప్రథమ పుత్రిక చి॥ సౌ॥ కల్యాణిని చి॥ పద్మనాభం (సంగీత దర్శకుడు వేణు సోదరుని కుమారుడు) కు ఇచ్చి ఇటీవల మద్రాసులో వివాహం జరిపించారు. సినిమా దర్శకులు, నిర్మాతలు నటులు పలువురు ముహూర్తానికివచ్చి వధూవరులను ఆశీర్వదించారు. సాయంకాలం, దాదాపు అపూర్వమనదగ్గ గానసభ జరిగింది. తెలుగు తమిళ చలనచిత్ర గాయకులు దాదాపు యావన్మందీ —ఎం. ఎల్. వసంతకుమారి, ఆర్. బాలసరస్వతి, సుశీల, లీల, రాణి, స్వర్ణలత, జిక్కి, ఎ. ఎం. రాజా, ఘంటసాల, మాధవపెద్ది సత్యం, పిఠాపురం నాగేశ్వరరావు, సౌందర్ రాజన్, శీర్కాళి గోవిందరాజన్, టి. వి. రత్నం, ఎస్. సి. కృష్ణన్ మొదలగు వారంతా మధురంగా గానసభలు జరిపారు.

తరువాత నల్ల రామమూర్తి, బృందం వారు 'తూర్పు సావిత్రి' అనే హాస్య రస ప్రధాన నాటకం ప్రదర్శించారు. ★



డా॥ గోవిందరాజు సుబ్బారావు మృతి

అక్టోబరు 28వ తేదీ సాయంకాలం ఐదు గంటలకు మైలాపూరు కచడీ వీధిలో ఒకటో నెంబరు ఇంటి గేటుదగ్గిర ఒక కారు ఆగింది. పాతికేళ్ళ యువకుడొకాయన దిగి డాక్టరుగారున్నారా అన్నాడు. అక్కడున్నవారొకరు నెమ్మదిగా తలపైకెత్తి వింతగా చూసి ఏమిటండి పని అని అడిగాడు.

ఆ కారు ఒక స్టుడియోకు చెందినది. మనిషి ప్రొడక్షన్ సిబ్బంది తాలూకు. ఆ స్టుడియో అధిపతి డా॥ సుబ్బారావుగారిని తీసుకురమ్మని కబురూ, కారూ పంపాడు.

“డా॥ సుబ్బారావుగారు లేరు. గంటన్నర క్రితమే స్వర్గస్థులయ్యారు” అని చెప్పాడు అక్కడున్నాయన.

* * *

64 సంవత్సరాల జీవితంలో రెండుతరాల తెరలమీద ధాటిగా దర్జాగా పెద్ద అంగలు వేస్తూ 40 సంవత్సరాలపాటు నాలుగందాలా గొప్పవాడనిపించుకు నడచిన డా॥ సుబ్బారావు మృతి నటులకు, మంచి నటనమీద గౌరవమున్న యావన్మందికీ సంతాపం కలిగించింది. సుబ్బారావుగారు హిస్టరీస్టుడెంటు. తరువాత వైద్యం చదివి ఎల్. ఎం. పి (నేటి ఎం. బి. బి. ఎస్ కు ఉజ్జీ) అయ్యారు. అలోపతీ నేర్చినా హోమియోపతిలోనూ చాలాగట్టివాడన్న పేరు గడించారు.—శస్త్రచికిత్సలో సాహసాలు అనిపించుకునే ఆపరేషన్లుచేసి నెగ్గారు. మరొకవంక నాటకరంగంమీద—బొబ్బిలి యుద్ధంలో బుస్సీగా, ప్రతాపరుద్రీయంలో యుగంధరుడుగా, కన్యాశుల్కంలో గిరీశంగా, అగ్నిహోత్రావధాన్లుగా, అందులోనే ప్రతివేషంగా ప్రతివాక్యంగా నటించి అమెటూర్ నాటకరంగాన్ని (వృత్తిగా ఎన్నడూ స్వీకరించలేదు) మకుటంలేని రాజుగా ఏలారు. ఇరవైయేళ్ల నాడు రామబ్రహ్మంగారి చిత్రం మాలపిల్లలో సుబ్బారావుగారి సుందరరామశాస్త్రిపాత్ర నిర్వహణను చూసినవారు నేటికీ అత్యంత గౌరవపురస్సరంగా దానిగురించి మాట్లాడుకుంటారు. బాలనాగమ్మలో ఆయన మాయల మరాటీ ఆనాడు కలిగించిన భయసంభ్రమాలు మళ్ళీ ఎక్కడా తెలుగు ప్రేక్షకుడికి తటస్థపడలేదు. “షావుకారు” సుబ్బారావుకు తెలుగు చిత్రాలకథలో ఎప్పుడూ విశిష్టస్థానం ఉంటుంది. గుణసుందరికథ, ధర్మాంగద, ముగ్గురు మరాటీలు, మాయలోకం పల్నాటి యుద్ధం, శాంతి, కన్యాశుల్కం డా॥ సుబ్బారావుగారిఇతర చిత్రాలలో ఎన్నతగ్గవి.

సినీ, నాటక, వైద్యరంగస్థలాల పై వ్యాసంగాలతోపాటు ఆయనకు ఎప్పుడూ ఏదో ఒక ప్రత్యేకశాస్త్రంలో పరిశ్రమచేయడం విధిగా ఉండేది. కొన్నాళ్ళు అణుశాస్త్రం చదివి ‘ఇనార్గానిక్ ఇవల్యూషన్’ అనే పుస్తకం వ్రాశారు. డా॥ ఐన్‌స్టీన్‌తో దానిపై ఉత్తరప్రత్యుత్తరాలుకూడా జరిపారు. ఇటీవల కొన్నాళ్ళు రామాయణంపై పరిశోధనజరిపి, కాలనిర్ణయం, కథాస్థల నిర్ణయం మొదలైన అంశాలపై కొన్ని వ్యాసాలు వ్రాశారు. చాటువు—తెర చాటువు, గిరీశం పునరాగమనం మొదలైన నాటకాలూ, ఇరవై సంవత్సరాలక్రితం, సమకాలిక సాహిత్యంపై గిరీశం భావాలు అనే శీర్షికలో సాహిత్య విమర్శన వ్యాసాలూ వ్రాశారు. డా॥ సుబ్బారావు మంచివక్త. సభావేదికమీదా, మిత్రుల గోష్ఠిలోనూ కూడా ఆయన అనర్గళంగా మాట్లాడి, చమత్కారంతో ఛలోక్తులతో రంజింపచేసేవారు ★

హాలీవుడ్

ఆటో (సెయింట్ జోన్) ప్రిమింజర్ దర్శకత్వాన కొలంబియావారు నిర్మించిన ‘ది అనాటమీ ఆఫ్ మర్డర్’ చిత్రంలో జేమ్స్ స్టీవర్ట్ నటనకు వెనిస్ అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో పోర్షికప్ బహుమతి నిచ్చారు.

* * *

టెనెసీ విలియంస్ నాటకం ‘ఆర్ఫస్ డిసెండింగ్’ ఆధారంగా తయారైన చలనచిత్రం ‘ఫ్యూజిటివ్ కైండ్’లో మార్లన్ బ్రాండో, అనా మగ్నానీ, జోన్‌వుడ్‌వర్డ్ (ముగ్గురూ లోగడ అకాడమీ అవార్డు బహుమతులు అందుకున్నవారు) నటించారు.

చార్లెస్ డార్విన్ పరిణామసిద్ధాంతం గురించి పాఠశాలలో బోధించతగునా కూడదా అనే విషయమై 30 ఏళ్ళనాడు అమెరికాలో పెద్దఎత్తున వాదప్రతివాదాలు సాగాయి. వాటిని పురస్కరించుకొని, ఉద్యమ నిర్వాహకుల కృషిపై రాబర్ట్ ఇలీ, జెరోమ్‌లారెన్స్ అనేవారు ‘ఇన్ హెరిట్ ది విండ్’ అనే నాటకం వ్రాశారు. ఇపుడు ఆనాటకం చలనచిత్రంగా తయారవుతోంది: అందులో డార్విన్ సిద్ధాంతం బోధనార్హమని వాదించిన కీ॥ శే॥ క్లారెన్స్ డారోగా స్పెన్సర్ (ఓల్డ్‌మాన్ అండ్ ది సీ) ట్రేసీ, ఆ వాదాన్ని ప్రతిఘటించిన కీ॥ శే॥ విలియం జెన్నింగ్స్ బైరన్‌గా ఫ్రెడరిక్ (బెస్ట్ ఇయర్స్ ఆఫ్ అవర్ లైవ్స్) మార్చ్ నటిస్తున్నారు. జీన్‌కెల్లీ ఇంకో ముఖ్యపాత్ర నిర్వహిస్తున్నాడు.

* * *

సంగీత వార్తలు

చందులాల్ షా కొత్తచిత్రం ‘అకేలీమత్ జైయో’కు లలితమోహన సంగీత రచయిత మదన్‌మోహన్ రెండు పాటలు రికార్డు చేశాడు. శాస్త్రీయ సంగీత బాణీలో సుందరమైన స్వరక్రమం కల్పించడంలో తన నైపుణ్యం అంతటినీ ఈ పాటలలో చూపించాడు.

“ఇంతకాలం సంగీతరచనను ‘హాబీ’ గానే చూసుకుంటున్నాను. ఇపుడు శ్రద్ధాభక్తులతో కృషిచేసి సరికొత్త తరహా రచనలు చేయాలని ఉంది” అని ఆయన మాటల సందర్భంలో అన్నాడు. ఇన్నాళ్లూ శ్రోతలను పరవశుల్ని చేయడమే ధ్యేయమైతే, ఇపుడు సంభ్రమచకితుల్ని చేసి ఆలోచన రేకెత్తించడం లక్ష్యంగా కృషి చేయబోతున్నాననీ ఈ మాటలను మనసులో ఉంచుకొని మటుకు రేపు చేయబోయే పాటలను విమర్శించవద్దనీ ఆయన ఛలోక్తిగా అన్నారు.

* * *

‘భక్తజయదేవ’ చిత్రానికి సాలూరి రాజేశ్వరరావు సంగీత రచన చేస్తున్నారు.

* * *

సి. ఎం. త్రివేది కొత్త చిత్రం ‘సచ్చీ హీరా’కు కొత్త సంగీతదర్శకుడు బిపిన్‌దత్తా గతవారం బాంబే సౌండ్ సర్వీసెస్‌లో రెండు పాటలు రికార్డుచేశాడు. (రికార్డిస్ట్ బి. ఎన్. శర్మ) సుధామల్హోత్రా బృందం ఒకపాట, మన్నాడే ఒకపాటా పాడారు. రెండుపాటలూ వినగా, బిపిన్‌గుప్త అచిరకాలంలోనే సంగీత దర్శకులలో అగ్రశ్రేణిలో నిలుస్తాడని అనిపించింది. ★


చదరంగం

పాఠశాలల్లో చదరంగం

పాఠశాలల్లో చతురంగానికి స్థానం ఇవ్వాలా? అక్కరలేదా? ఈ ప్రశ్నకు విద్యావేత్తలు సమాధానం వెంటనే ఇవ్వరు. చతురంగంవల్ల ప్రయోజనాలేమైనా ఉన్నాయా? ఈ ప్రయోజనాలు విద్యార్థి దశలో విద్యార్థికేమైనా ఉపకరిస్తాయా? అనే ప్రశ్నలకి ముందు సమాధానాలు వారికి కావాలి. చతురంగంయొక్క స్వరూప స్వభావాల్ని పరిశీలించి చెప్పగలిగిన చతురంగవేత్తలే వీటికి సమాధానము చెప్పగలరు. చతురంగసంస్థలే అసలు యీ సమస్యనుగురించిన వివరాలివ్వాలి. అఖిల భారత చతురంగ పరిషత్తుగాని, రాష్ట్రీయ సంఘాలుగాని దీని విషయం ప్రత్యేక నివేదికల్ని తయారు చేయలేదుగాని రాష్ట్రీయ, జాతీయ విద్యార్థి ఛాంపియన్‌షిప్ టోర్నమెంటులను నిర్వహిస్తున్నారు. ఆంధ్ర ప్రదేశ్ మొదటి విద్యార్థి చతురంగ ఛాంపియన్‌షిప్ టోర్నమెంటు గత మే నెలలో ఆంధ్ర చతురంగసంఘం ఆధ్వర్యాన విజయవాడలో జరిగినట్లున్నూ, ఎం. ఎ. విద్యార్థి డి. వి. రంగారావు ప్రథమ ఆంధ్ర విద్యార్థి ఛాంపియన్‌స్థానాన్ని సంపాదించినట్లున్నూ మన అందరికు విదితమే. పై సమస్యక్క ప్రాముఖ్యాన్ని విద్యావేత్తలూ, చదరంగవేత్తలూ పర్యవేక్షించవలసి ఉంది. ఇంగ్లాండు దేశంలో ఈ సమస్యను 1948 వ సంవత్సరంలో చతురంగవేత్తలు మొదట పరిశీలించారు. ఆ పరిశీలనావిధానాన్ని వివరంగా మరొకసారి చూదాం.

చాలా చిన్న వయస్సుల్లో అద్భుత ప్రజ్ఞను ప్రదర్శించినవారనేకులున్నారు. 12 వ సం||రం లోనే క్యూబా ఛాంపియన్ అయినాడు కేపబ్లాంకా. 8 వ సం||రంలోనే యూరప్ పర్యటించాడు రెషెవ్‌స్కీ. 14 వ సం|| లో ప్రపంచ ఛాంపియన్ అయిన అలెఖిన్‌తో సమ చేసినాడు మోఫర్. ప్రస్తుతంలో బాబీ ఫిషర్ 13 వ సం|| నుంచీ అద్భుతమైన ప్రజ్ఞని కనబరుస్తున్నాడు. 1953 వ సం|| లో జరిగిన టోర్నమెంటులో చరిత్రాత్మకమైన ఘట్టంతో కూడుతూగే యీ క్రింది ఘట్టం ఏర్పడింది.

నలుపు 16 ఫిషర్



తెలుపు 12 బిర్న్

నలుపు బలం 17 వ ఎత్తు వేసింది శ-రా3 !! ఈ శకటు గు 5 లో వుంది అసలు. ఈ ఎత్తుని పసక్కా లాగిచూదాం.

నల్ల మంత్రీ, నల్ల గుఱ్ఱం రెండూ కూడా పగలలో ఉన్నాయి.

మంత్రిని బలిక్తే, గుఱ్ఱానికి స్వర్గం తప్పదు.

దర్బా వెంకయ్య

కనక ఆటనిచూస్తున్న రెషెవ్స్కీలో అన్నాట్ట "The Kid is Lost" "కుర్రవాడి ఆట పోయినట్లే"–అని.

18. శ × మ(a) — శ × శ షా
19. రా–గు1 — గు–రా7 షా
20. రా–గు1 — గు × బ షా
21. రా–గు1 — గు–రా7 షా
22. రా–శ1 — గు–శ6 షా
23. రా–గు1 — బ × శ
24. మ–గు4 — ఏ–ఏ5
25. మ × బ — గు × ఏ
26. బ–రాఏ3 — ఏ × బ
27. రా–ఏ2 — గు × బ
28. ఏ–రా1 — ఏ × ఏ
29. మ–మశ8 షా — శ–శ1
30. గు × ఏ — శ మ4
31 గు–శ3 — గు–రా5
32 మ–గు8 — బ–మగు4
33. బ–ఏ4 — బ–ఏ4
34. గు–రా5 — రా–గు2
35. రా–గు1 — శ–శ4 షా
36. రా–శ1 — గు–గు6 షా
37. రా–రా1 — శ–మశ5 షా
38. రా–గు1 — శ–మశ6 షా
39. రా–శ1 — గు–రా7 షా
40. రా–గు1 — గు–శ6 షా
41. రా–శ1 — ఏ–శ7 ఆటకట్టు.

(a) శకటుతో మంత్రిని చంపక తప్పదు.

1. 18 శ × శ అయితే మ గు4 షా 19. రా–గు1 గు రా7 షా 20. రా–శ1 గు–గు6 షా 21. రా గు1, మ శ8 షా 22. ఏ × మ గు రా7 ఆటకట్టు—
2. 18. మ × గు అయితే మ × శ1 19. ఏ × మ శ × మ 20. శ × శ ఏ × శ నలుపు బలందే పైచెయ్యి.
3. 18. శ–మశ అయితే గు–గు4 19 మ–ఏ4 మ శ2 20. శ × గు బ × శ 21. మ × గు బ–గు3 అప్పుడు నలుపుబలానికి జయం లాభిస్తుంది.

ఈ క్రింది ఆటలో 11 సం||ల వయస్సు గల ఇజ్రాలీ బాలుడు, (simultaneous display) ఒకేసారి పలువురు ఆటగాండ్రతో ఆడే ప్రదర్శనంలో పాల్గొన్న బాలురలో ఒకడు. రెషెవ్‌స్కీని 9 వ ఎత్తుతో ఓడించాడు.


	రెషెవ్‌స్కీ	బాలుడు
1.	బ–మ4	గు–రా శ3
2.	బ–మ శ4	బ–రా3
3.	గు–మ శ3	శ–గు5

ఈపద్ధతిని "నింజో–ఇండియన్ డిఫెన్స్" అంటారు.

4.	బ–రా3	బ–శ4

దీనివల్ల రెండు, మూడు ప్రయోజనాలున్నాయి. (1) తెలుపు బలం కేంద్రాన్ని ఎదుర్కోటం (2) మంత్రికి త్రోవ ఏర్పరచటం (ఏ4) (3) మ శ3 గది గుఱ్ఱానికి ఏర్పరచటం వగైరాలు.

5.	గు–రా2	మ–ఏ4
6.	శ–మ2	బ–మ4
7.	బ–మ ఏ3	గు–శ3 !



(నల్ల బలం 7 వ ఎత్తు తరువాత)

8.	బ × శ	గు × గు బ !
9.	ఏ × మ	గు–మశ షా

ఆటకట్టు.

★ దేవకన్యలపాట ☆

[52-వ పేజీ తరువాయి]

ఇది రాధారాణికి కష్టం కలిగించింది. చాలాసేపు ఏడ్చిఏడ్చి, మళ్లీ ఆ రోజు అర్ధరాత్రివేళ ఊరిబయట సరస్సు దగ్గిరికి బయలుదేరింది. సరస్సుదగ్గిర మళ్లీ నలుగురు దేవకన్యలు కనిపించారు. వాళ్లు

"సుందర నందన వనములలో

చందన తరువుల నీడలలో...."

అని పాడుతూ నాట్యం చేస్తున్నారు.

రాధారాణిని చూడగానే వాళ్లు పాట ఆపి, "రా, రా. నీ కోసమే చూస్తున్నాం. మాతో నాట్యం చెయ్యి. మిగతా చరణాలు కూడా పూర్తిచేసిపెట్టు," అని అడిగారు.

రాధారాణి వాళ్లతో కలిసి నాట్యం చేసింది. నాట్యం చేస్తుంటే ఆమెకు ఇంకో చరణం తట్టింది:

"అందముగా, ఆనందముగా...."

అని పాడింది.

వెంటనే దేవకన్యలు "అవునవును. సరిగ్గా అదే చరణం," అని తమలో తాము అనుకున్నారు. "ఇంకో చరణం కూడా పాడవా?" అని రాధారాణిని అడిగారు.

"నేను బాగా అలిసిపోయాను. ఇక ఆలోచించలేను; ఇంటికిపోతాను" అన్నదామె.

"అయితే వెళ్లు. కాని మా చేసిన ఉపకారానికి బదులు నువ్వు ఏమన్నా కోరుకో. ఇస్తాం" అన్నారు వాళ్లు.

"మీరిచ్చిన ఉంగరం నాకేమీ లాభం కనిపించలేదు. నను లోకంలోకల్లా గొప్ప అందగత్తెను చెయ్యండి, అప్పుడు గోవిందు నన్నే పెళ్లిచేసుకుంటాడు" ఆమె.

అప్పుడు ఒక దేవకన్య ఆమెకొక రత్నమాల ఇచ్చింది. "ఈ మాల పెట్టుకుంటే నువ్వు గొప్ప అందంతో మెరిసిపోతావు" అని చెప్పింది.

రాధారాణి ఆ మాలవేసుకుని ఇంటికి వచ్చేసింది.

మర్నాడు పొద్దున ఆమెను చూసిన వారంతా ఆశ్చర్యపడిపోయారు. "ఏమిటి? ఇది రాధారాణేనా? ఇంతకాలంనుంచీ చూస్తున్నాం. ఇంత అందగత్తె అని ఎప్పుడూ అనుకోలేదే. ఇంతకంటే అందం లోకంలో ఉంటుందా? అయ్యబాబోయ్. ఈమెను ...చేసుకోకపోతే ...లా ...లేదు," అని చూసినవాళ్లంతా ఇంటికి ఎగబడటం మొదలుపెట్టా రాధారాణి ఇల్లంతా తిర్థప్రజంకిక్కిరిసిపోయింది. వాళ్లందరికీ సమాధానం చెప్పలేక రాధారాణికీ, తండ్రికీ చచ్చినచావయింది. వచ్చిన జనం "నేను పెళ్లాడతానంటే నేను పెళ్లాడతా" నని ఒకళ్లనొకళ్లు కొట్టుకున్నారుకూడను. అలా ఓ...లాటకిదిగి పన్నులు తిన్నవాళ్లలో గోవిందుడుకూడా ఉన్నాడు.

మొత్తంమీద రాధారాణి


చదరంగం

ఆఖరి యూడెత్తులన్నీ కిరవేగంతో వేశాడు బాలుడు. ఆట అనంతరం అభినందిస్తూ ఆ బాలుడు (Variation) ప్రణాళిక దిద్దిడవాల్చకితం రష్యన్ మాగజిన్‌లో చూచేనని చెప్పాడు.

సమస్య 12

కాంబినేషన్-3

నలుపు 7



తెలుపు 9

6 వ రా 1; స బ, 4, స బ. సబ; 8; 1, న ఏ, 6; 8 తె మ, తె బ, 2, తె రా; 8; తె బ, తె బ, తె బ, 8 స మ 1; తె ఏ 1 తె శ 2 తె ఏ 2;

నల్ల బలం ఎత్తు వెయ్యాలి; 5 వ ఎత్తులో ఆట కట్టాలి.

11 వ సమస్యకు పరిష్కారం

(కాంబినేషన్ 2)

1. ....మ × ఏ పా !!
2. రా × మ గు రా 7 పా
3. రా—ఏ 1 గు—శ 7 ఆటకట్టు.

వార్తలు

మదరాసు రాష్ట్రీయ ఛాంపియన్ షిప్

ఈ పోటీలో శ్రీ యమ్. ఆరన్, శ్రీ టి. ఆర్. జయరామన్ గారలు ప్రథమ ద్వితీయ స్థానాల్ని పొందారు. శ్రీ ఆరన్ మూడవసారిగా ఛాంపియన్‌షిప్ పొందారు.

ఒరిస్సా రాష్ట్రీయ ఛాంపియన్‌షిప్

ప్రథమ ఒరిస్సా ఛాంపియన్ పోటీలో శ్రీ యస్. రామారావు (విశాఖపట్టణం) గెలుపొందారు. శ్రీ నగేన్‌దాస్ ద్వితీయస్థానం సంపాదించారు.

భారతీయ ఛాంపియన్ శ్రీ రామదాస్‌గుప్తా అఖిల భారత చతురంగ సమాఖ్య తరఫున లూవ్‌కెంట్ (రష్యా) లో నవంబరు 15 నుండి ప్రారంభమయ్యే అంతర్జాతీయ పోటీలలో పాల్గొంటారు. ఇందు ఖర్చులలో సగభాగం రష్యా సమాఖ్య భరిస్తుంది.

డి ఎలాగైతేనేం అందరినీ సమా ధానపరిచి, సర్ది చెప్పి ఇళ్లకి పంపిం చేశాడు.

ఆనాడు అర్ధరాత్రి రాధారాణి ల్లీ బయట సరస్సు వద్దకు ళ్లింది. అక్కడ దేవకన్యలు, చ్చిన మూడుచరణాల పాటనే మళ్లీమళ్లీ పాడుతూ, నాట్యంచేస్తు న్నారు. రాధారాణినిచూసి సంతో షంతో చుట్టూమూగారు.

"వచ్చావా అమ్మాయ్. నీకో సం చూస్తున్నాం. మాపాట పూర్తి చెయ్యవూ?" అని దీనంగా ప్రార్థిం చారు.

అప్పుడు రాధారాణి వాళ్లతో కలిసి మళ్లీ నాట్యంచేసింది. నాట్యం చేస్తుంటే ఆమెకు నాలుగోచరణం డా, అనుకోకుండా తట్టింది:

"ఆడుదమా, మరిపాడుదమా"

పాట పూర్తిచేసింది.

టనే ఆ ప్రదేశమంతటా కోటి త పుష్పాలు వికసించాయి. ప్ప ప్రశాంతమైన కాంతి గా ఆవరించింది. దేవకన్యలు రాణిని కౌగిలించుకునికన్నీళ్లు చ్చారు.

"రాధారాణీ! నువ్వు ఇవ్వాళ మ్మల్ని రక్షించావు. నీ ఋణం కోలేము," అన్నారు వాళ్ళు.

"నేను మిమ్మల్ని రక్షించట రాల్నటి?" రాధారాణి ఆశ్చర్య అడిగింది.

అవును. నువ్వే రక్షించావు. ము దేవకన్యలమని చెప్పాంగదా. రి ఇంద్రుడికి మామీద కోపం శాపం ఇచ్చాడు. ఆ శాపం మేము స్వర్గలోకంలో పాడు పాటలోని మూడు పంక్తులు విపోయాం. ఆ మూడుపంక్తులూ ఒక మనుష్యస్త్రీ పూర్తిచేసి జ్ఞాపకం చేసేదాకా భూలోకంలో తిరుగుతూ ఉండల్సిందేనని ఇంద్రుడి శాపం. నువ్వు ఆ మూడు పంక్తులూ పూర్తి చేశావు. అందుకు కృతజ్ఞతగా నువ్వు ఏ వరం కోరుకుంటే అది ఇస్తాం," అన్నది దేవకన్యలరాణి.

"మీరు నాకు అందాన్నిచ్చే హారం ఇచ్చారుగాని, దానివల్ల కూడా నాకు ప్రయోజనం లేక పోయింది. నాకు ఇవేమీ వద్దు. గోవిందు ఎప్పుడూ నన్నే ప్రేమించే టట్లు, నన్నే పెళ్ళిచేసుకునేట్లు వరం ఇవ్వండి," అంది రాధారాణి.

అప్పుడు దేవకన్యలరాణి రాధా రాణి బుగ్గమీద ముద్దుపెట్టుకుంది. ఆమెకు కొన్ని ముత్యాలు ఇచ్చి, "ఇవి నీ దగ్గరున్నంతకాలం నీకే ఆపదా రాదు. నీ కోరిక లన్నీ తీరి సుఖంగా ఉంటావు," అంది.

అవి తీసుకుని రాధారాణి దేవ కన్యలకు నమస్కరించింది. దేవ కన్యలు పాట పాడుకుంటూ ఆ పాట తోపాటు అంతర్ధాన మయ్యారు. రాధారాణి ఇంటికి బయలు దేరింది.

ఇంటికి వెళ్లేనరికి సవతితల్లి గుమ్మంలో నుంచుని ఉంది.

"ఎక్కడికి వెళ్లావు ఇంతరాత్రి వేళ?" అని ఆమె కోపంగా గర్జిం చింది.

"నేను దేవకన్యలకి శాపవిమో చనంచేసి వచ్చాను. చూడు, నాకు ఎన్ని ముత్యాలు బహుమానం ఇచ్చారో!" అంది రాధారాణి.


"అయ్య బాబోయ్. ముత్యాలే. ఒకటి, రెండు, మూడు... లెక్క పెట్టటానికే చాలాసేపు పడుతుందే. మహారాజులదగ్గిర కూడా ఇన్ని ముత్యాలు ఉండవు," అని సవతి తల్లి సంతోషంతో ఉక్కిరిబిక్కి రైంది.

"నేనిప్పుడు గోవిందుని పెళ్ళి చేసుకోవచ్చా?" అని భయపడుతూ అడిగింది రాధారాణి.

"ఓ. తప్పకుండా పెళ్లిచేసుకో. ఇంత అదృష్టం తెచ్చినతర్వాత నీ మాట కాదంటానా? రేపే ముహూర్తం పెట్టిస్తాను," అంది సవతితల్లి.

ఆ మర్నాడు రాధారాణికీ, గోవిందునికీ మహావైభవంగా పెళ్ళి జరిగింది. ఆ పెళ్లి చూడటానికి చుట్టుపక్కల ఊళ్లనుంచి కూడా జనం బళ్లు కట్టించుకుని వచ్చారు. పెళ్లిలో ఏమేం వింతలు జరిగాయో, విందులో ఏం పిండివంటలు చేశారో తెలుసుకోవాలంటే, ఆ వూళ్లో నే కాదు, చుట్టుపక్కల ఏ వూళ్లో ఎవర్ని అడిగినా చెబుతారు. ★

ఆంధ్రపత్రిక గళ్లనుడికట్టు 5



ఆ ధా రా లు

అడ్డం

2. అడవి, ఆకాశం కూడా అవను.
3. వినిపించేదివి కూడా ఇందులో నే, దీని ద్వారా నే.
6. మాట
7. అనలం కానిది తునకలు
8. కనిపించవు కనుక నే ధర తక్కువ.
10. ఇందులో సంతోషం ఉన్నా, తాగితే ముఖంలో నది మాయమవుతుంది.
11. అటునుంచి ఇంటు
12. 1 నిలువుకు దీర్ఘం చేర్చండి, బహుమతి తప్పకుండా వస్తుంది.
14. తెలివిని కలగాపులగం చెయ్యాలి.
18. దీనికి పట్టాభిషేకం జరిగింది.
19. బాలిగాడు పులిని చంపితే దుమారం కలిగిందట.
20. పక్కి ఎక్కినా పైకి పడతారు.
21. ఉభయ భాషా ప్రవీణను వాయించవచ్చు.

ని లు వు

1. అంగుచేత అటయినా ఇటయినా ఒకటే.
2. అవను, అవను అంటూ ఉంటె రక్షించమంటున్నారనుకుంటారు.
4. ఇంకా నయము! దీనికివి చేరిస్తే నమ్రత వస్తుందా?
5. ధర
9. ఎటైతేనేం! కళ్ళు ఎర్రబడేట్లు చేస్తుంది.
10. ఆ కలియుగంలో నే ఉద్భాధ.
13. మీరిప్పుడేం చేస్తున్నారు? అదే.
15. త్రిలింగదేశం.
16. అతను తుపాకితో పెద్ద గాలీ వానా తెప్పిసాడు.
17. అదిగో! హస్తినాపురం గుడిపైనకట్టాగు

నేరమూ-శిక్షా

(47-వ పేజీ తరువాయి)

కాని ఇది తప్పించుకుంటోంది ప్రతి సారీ. ఆరోజల్లా వేటాడి, ఏమీ దొరక్క, అలసిపోయి తన ఇంటికి పెడుతున్నాడు వీరయ్య. వీరయ్య ఇంటికి వెళ్ళేదోవలోనే రామయ్య ఇల్లుకూడా వుంది. వీరయ్య తనింటికి వెళ్ళాలంటే రామయ్య ఇంటిమీద నుంచే వెళ్ళాలి. ఆరోజు కూడా అలాగే వెడుతూ ఎలుగుబంటినిచూసి తనచేతనున్న వల దానిమీదకి విసిరాడు. ఎలుగు వలలో చిక్కుకుపోయింది.

బయటపడివున్న తేనెతుట్టలు, ఎలుగుబంటిని తీసుకొని తనదారిన తనుపోయాడు వేటకాడు వీరయ్య.

వడ్రంగిఇంటికి వచ్చిన ఈనాలుగు ప్రాణుల్లోనూ ప్రాణాలు పోగొట్టుకున్నది చెదపురుగుల సైన్యం.

ఇవి వడ్రంగి ఇంటిని నాశనం చెయ్యటానికి పూనుకున్నాయి. అందుకని ఇవి మరణశిక్షకు పాత్రులయ్యాయి.

రెండవది ఎలుగుబంటి. వీరయ్య దీనిని తీసుకువెళ్ళి అమ్మేశాడు. వాళ్లు దానిని ఇంటింటికీ తిప్పి తమ భుక్తి సంపాదించుకుంటున్నారు. ఎలుగు కిక స్వేచ్ఛ లేదు. ఇది దానికి యావజ్జీవ కఠినశిక్ష.

మూడవది మేక. ఇక్కడికి వచ్చిన వాటిల్లో ప్రాణాలూ, స్వేచ్ఛా దక్కించుకున్న జంతువుఇదొక్కటే. దీనికి కారణం ఒక్కటే. అది వడ్రంగి ఇంటిని ముట్టుకోలేదు. అందుకనే దాని ప్రాణాలు దానికి దక్కాయి.

ఇక వీరయ్యసంగతి. అతడువచ్చి ఎలుగును వలవేసిపట్టాడు. లేకపోతే వడ్రంగిఇల్లు నాశనం అయ్యేది. అతను వడ్రంగికి ఉపకారముచేశాడు గనుక అతనికి ఒక బహుమానం వచ్చింది. అది ఎలుగును అమ్మగా వచ్చినపైకం. ★

గతవారం గొలుసుకట్టుకు జ వా బు లు

అ—ఆదేశం

ఆ—శకలం

ఇ—ప్రభావం

ఈ—పరుషములు

ఉ—కరము

ఊ—లంక

ఎ—దుకూలము

ఏ—తెలు

ఐ—పలుకు

ఒ—గుటకలు

ఓ—కలవ

ఔ—పాలెము

అం—తెన్స

ఈ పై మాటలలోని పెద్ద అక్షరాలు వరసగా కలిపి చదివితే "దేశ భాష తెలుగు లెస్స" అనే ఆముక్తమాల్యద లోని వాక్యం.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd. by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad



మధురానగరి వారితో మధురసన్నివేశం

చిత్రం : ఎస్ శంకర్.

Regd No. M. 4479 Andhra Patrika Illustrated Weekly.